ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 1

ఫిబ్రవరి, 2014

ఎడిటర్
**జి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ...... 2
గ్రామీణ ప్రాంతాలలో పట్టణ వసతుల కల్పన పథకం ప్రారంభం ...... 3
గ్రామీణాభివృద్ధిలో భారత్ నిర్మాణ్ వాలంటీర్ల పాత్రపై అధికారులకు శిక్షణా కార్యక్రమం ...... 3
అపార్డులో 65వ గణతంత్ర వేడుకలు ...... 4
ప్రకృతి వైపరీత్యాలులో నష్టాన్ని తగ్గించేందుకు పనిచేయాలి ...... 5
భారత్ నిర్మాణ్ కార్యకర్తలు బిఎన్‌విల సమావేశం ...... 5
ప్రకృతి వైపరీత్యాలపై అవగాహనతో నష్టాలను తగ్గించవచ్చు ...... 6
విస్తరణ కేంద్రాలను బలోపేతం చేయాలి ...... 6
విపత్తులను ఎదుర్కొనేందుకు సమాయత్తత అవసరం ...... 7
3వ విడత రచ్చబండ కార్యక్రమం ...... 8
కడప జిల్లా సర్పంచ్‌ల శిక్షణా కార్యక్రమం ...... 9
సుపరిపాలకు జవసత్వాలు కల్పించే లోక్‌పాల్ చట్టం – 2013 ...... 10
జెండర్ సమానత్వం – పంచాయితీరాజ్ ప్రభుత్వాలు ...... 12
గ్రామపంచాయతీలో పనులు నిర్వహించు పద్ధతి, పంచాయతీకి కావలసిన వస్తుసామాగ్రి కొనుగోలు చేయు విధానం ...... 14
థైరాయిడ్ సమస్యలు – హోమియో చికిత్స ...... 17
పండ్ల తోటలు – రైతులకు సూచనలు ...... 18
సరియైన ఆహారాన్ని భుజించండి ! ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి !! ...... 21
శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు ...... 23
సమాచార హక్కు అమలు ఓటు హక్కు వినియోగంకు ఊపునిచ్చింది ...... 24
వ్యవసాయ శాఖ రైతు స్థాయిలో వరి విత్తనోత్పత్తి ...... 25
ఆదిమానవులకు నకళ్ళుగా మారిన చెంచుల జీవితం ...... 28
వికేంద్రీకరణ ప్రణాళిక నిర్వహణపై అపార్డులో రెండు రోజుల వర్క్‌షాప్ ...... 31
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ...... 32
పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ సర్పంచులకు శిక్షణా కార్యక్రమం ...... 34
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఉద్దేశ్యం ...... 36
ఆ ఇద్దరు వజ్ర సంకల్పులు ...... 40
మొలకెత్తిన విత్తనాలతో ఆరోగ్యం ...... 41
ప్రగతి పథంలో పరవాడ మహిళ ...... 42
సర్వేంద్రియానం నయనం ప్రధానం ...... 45
జల సంరక్షణ ఉదయ స్ఫూర్తి ...... 46
వివిధ పంటలలో సూక్ష్మపోషకాల ప్రాముఖ్యత వాటి లోపాల గుర్తింపు, సవరణ మరియు నివారణ ...... 48
పీసా చట్టం ననుసరించి నిర్వహించు గ్రామసభ ...... 51
ఆదిలాబాద్ జిల్లా నందు విపత్తు నిర్వహణ చట్టం 2005 పై జిల్లా స్థాయి అధికారులకు నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమం ...... 56
మల్లె, కనకాంబరం పూలతోటల సాగు రైతులకు లాభదాయకం ...... 57
మధుమేహాన్ని నియంత్రించే పొడపత్రి ...... 59
పల్లెల్లో పుట్టి, పెరిగిన ప్రతిభా వంతుడు పింగళి లక్ష్మీకాంతం ...... 60
అభివృద్ధి పథంలో సహభాగ శిక్షణ ...... 62
గులాబి సాగులో రైతులకు సూచనలు ...... 63

# సామాజిక న్యాయం మనిషి ఎదుగుదలకు అవశ్యం

భారతదేశంలో తరుచు వినబడేది మనిషికి సామాజిక న్యాయం కల్పించడం. అందుకు గాను ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 21న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవంను జరుపుకొనేందుకు ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. ఇందుకు మన రాజ్యాంగం ప్రతీక. మనిషికి సాంఘిక న్యాయం చేకూరేందుకు కావలసిన హక్కులను ప్రాథమిక సూత్రాలనునిచ్చింది. అదే విధంగా గ్రామాలలో సమన్యాయం సాధించేందుకు గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థను రాజ్యాంగంలో 40వ ప్రకరణ నెలకొల్పింది. ఏనాటినుంచో గ్రామ స్వయం సమృద్ధికి ప్రణాళికలు తయారవుతున్నా, సమన్యాయం మాత్రము అంతంత మాత్రమే. దానితో మనిషికి కావలసిన సమన్యాయంను కల్పించేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో విధాలుగా పనిచేస్తున్నాయి. అందుకే 1947లోనే సాంఘిక సంక్షేమశాఖను ఏర్పరచి క్రింది తరగతుల వారికి సమన్యాయం కల్పించేందుకు క్రింది స్థాయి వారికి సమాన స్థానం కల్పించేందుకు రాజ్యాంగ పీఠికలోనే స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వంను పొందుపరచారు. రాజ్యం సామాన్యునికి రక్షణ కల్పించేందుకు సంక్షేమ రాజ్యంగా ప్రకటించుకోవడం జరిగింది.

అవేకాక మనిషికి సమన్యాయ కల్పించుటలో రాజ్యాంగ సమీక్ష హక్కును కల్పించడం ముదావాహం - సామాజిక న్యాయానికి భారతదేశం ప్రతీక, ప్రతిమనిషికి ఓటు హక్కు కల్పించడం మహోత్తరమైనది. ఆడ, మగ తేడా లేకుండా అందరికి ఓటు హక్కు కల్పించడం మన దేశానికే వన్నె తెచ్చింది. సమన్యాయ కల్పనలో మన ప్రభుత్వాలు ఎంతగా కృషి చేసినా, లోటు కనిపిస్తుంది. అందుకు మన సమాజంలో నిబిడీకృతంగా దాగి వున్న బుగ్మతలే కారణం. అంతేకాకుండా మన సమాజం అర్థ భూస్వామ్య అర్థ వాణిజ్య వ్యవస్థ నుండి పెట్టుబడి దారీ వ్యవస్థగా మారటానికి పరిగెడుతున్నందున సమన్యాయం సాధించుటం ఆలస్యం అవుతుంది. ఎన్నో సంవత్సరాలు నుండి వస్తున్న సామాజిక వ్యవస్థలను సరిదిద్దవలనంటే కొంత కాలం పడుతుంది. మనిషికి "ఇచ్ఛ" వుంటే ఆ బుగ్మతలను అధిగమించవచ్చును. అందుకు విద్యాధికులు కలిగిన సమాజ స్థాపన జరగాలి. విద్య ఒక్కటే సమన్యాయంను సాధించుతుంది. అజ్ఞానం నుండి తొలగి జ్ఞాన సమాజంను స్థాపించుకొనవచ్చును. అందుకే దేశంలోని నిరక్షరాస్యతను తొలగించి అక్షరాస్యతను పెంపొందించేందుకు పలు విధాలుగా కృషి జరుగుతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో కేవలం 22% మంది మాత్రమే నిరక్ష్యరాసులున్నారు. పూర్తి అక్షరాస్యతను కేరళరాష్ట్రం సాధించగలిగింది. ఆ వైపు అందరు చూస్తున్నారు. కనుక త్వరితగతిన ఈ బుగ్మతలను తొలగించుకొని సమన్యాయంను అందరికి అందులాగున కృషి జరుగుతుంది.

మన దేశంలో ఏ వ్యవస్థ బలహీనపడినా జుడిషియల్ రివ్యూ ద్వారా లేదా న్యాయ సమీక్షననుసరించి న్యాయస్థానాలు తమ విధులు నిర్వహించుతు దేశాన్ని కొంత వరకు సమన్యాయం వైపు నడిపిస్తున్నాయి. సమన్యాయాన్ని అందించుటలో కుటుంబం ప్రధానమైనది. కుటుంబ వ్యవస్థ బలంగా వున్నంతకాలం సామాజిక న్యాయానికి ఏడోకాలేదు ఆ వ్యవస్థ తనకు తగిన విధంగా ఆ న్యాయాన్ని పొందేందుకు ప్రయత్నిస్తుంది. ప్రపంచం దిశ, దశలు మారుతున్న స్థితిలో సాంకేతిక సమాజంను నెలకొల్పుకున్నాం. కనుక ఆ నూతన పంథాలలోనే సమన్యాయాన్ని కూడా సాధించుకునే రీతిలో భారత్ పయనిస్తుంది. అందుకు మన నేటి సమాజం ఆహ్వానించే స్థితిలో ఉంది. త్వరలో సామాజిక సమన్యాయం లక్ష్యం ప్రతిఫలిస్తుందనీ ఆశిద్దాం

( జి.డి. ప్రియదర్శిని )

# గ్రామీణ ప్రాంతాలలో పట్టణ వసతుల కల్పన పథకం ప్రారంభం



**గ్రామీణ ప్రాంతాలలో పట్టణ వసతుల కల్పన పథకం (పురా) ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం, కొండపల్లి పంచాయతీ ప్రాంతంలో ఆ రైతన్న పథకంను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జయరాం రమేష్ కొత్త ఢిల్లీలో 27-01-2014న జరగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రారంభించారు.**

ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి జయరామ్ రమేష్ మాట్లాడుతూ ఇదే పురా (Peru) కార్యక్రమంను వరంగల్ జిల్లాలో ని రెండు గ్రామ పంచాయతీలలో త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టును అమలు చేయునిమిత్తం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు గ్రామ పంచాయతీలు (ఇబ్రహీంపట్టణం, కొండపల్లి) Meil Pura Ltd. (Megha Engineering & Infrastructure Ltd.) మధ్య ఒక ఒప్పందం మీద సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డొక్కామాణిక్యవర ప్రసాద్‌రావు హాజరయినారు. గ్రామీణాభివృద్ధిలో ఈ పథకం ద్వార రాబోయే రోజుల్లో మరిన్ని వసతులు గ్రామాలకు అందగలవని కేంద్రమంత్రి చెప్పారు. ఎమ్‌జిఎన్‌ఆర్ ఇజిఎస్ తో పాటు పురా గ్రామీణప్రాంతాలలో పట్టణ వసతుల కల్పన పథకం ద్వారా అభివృద్ధి వ్యూహంలో మరిన్ని మార్పులు వస్తాయన్నారు. పురా పథకం 12వ ప్రణాళికలో ముఖ్యమైన ఇన్‌ప్రాస్ట్రక్చర్ ను అభివృద్ధి చేయుటకు ఉపయోగపడుతుందని చెప్పారు.

ఈ పురా పథక లక్ష్యం నీటీ సరఫరా, మురుగు నీటి పారుదల, చెత్తా చెదారంను వినియోగంలోకి తేవడం, గ్రామీణ వీధులు మురుగు కాలువలతోను, పర్యాటకుల ఆకర్షణ అభివృద్ధి, రోడ్లు నిర్మాణం, సూర్యరశ్మితో వీధి దీపాలు తదితర సౌకర్యాలు అన్ని ఈ గ్రామాలలో ఏర్పడగలవన్నారు. ఈ పురా పథకం గ్రామీణ ఉపాధి పెరగడం, పంచాయతీరాజ్ వ్యవస్థల పురోగమనానికి తోడ్పడుతుందన్నారు.

**- సి.ఎం.పి.**

# గ్రామీణాభివృద్ధిలో భారత్ నిర్మాణ్ వాలంటీర్ల పాత్రపై అధికారులకు శిక్షణా కార్యక్రమం




**రాష్ట్రంలో వివిధ జిల్లాలో అమలు జరుగుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయుచున్న జిల్లా శిక్షణాధికారులకు అపార్డ్‌లో 23-01-2014 న సిఎన్‌ఆర్ఎం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమంను నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాలను భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సహాయంతో జవాబుదారీ తనం పారదర్శకతతో అమలు చేయ వచ్చునో నిశితంగా వివరించినారు.**

ముగింపు సమావేశంలో అపార్డ్ డైరెక్టరు జి.డి. ప్రియదర్శిని, ఐ.ఏ.ఎస్. పాల్గొని గ్రామీణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమంలో ఏవిధమైన అవరోధాలు కలుగకుండ జాగ్రత్తలు తీసుకొనవలెనని సూచించారు.

**-సి.ఎం.పి.**



# ఆపార్డులో 65వ గణతంత్ర వేడుకలు

సమిష్టిదృక్పథం, మానవత్వపు విలువలతో పనిచేయాలి. నేటి పరిస్థితులకు అనుగుణంగా మనలను తీర్చిదిద్దుకొని సామాజిక, సమిష్టి దృక్పథంతో, మానవ విలువలను పాటిస్తూ ముందుకు పోవాలని అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్. అన్నారు. ఆమె 26.01.2014న 65వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజేందర్ నగర్ అపార్డ్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని జెండా వందనం అనంతరం ప్రసంగించారు.



దేశీయ విలువలను పెంపొందించుతూ శిక్షణ సామర్థ్యంను విస్తృత పరచుకొంటూ, తగిన విధంగా శిక్షణను, పాఠవంను మరింత పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. శిక్షణా రంగంలో సమిష్టికృషితో పని చేస్తు గ్రామీణరంగంలో శిక్షణను పెంచుకొంటు నూతన ధృక్పథంతో పని చేయవలెనని అపార్డు డైరెక్టరు జి.డి. ప్రియదర్శిని అన్నారు. ఈ కార్యక్రమంలో అపార్డ్ అధికారులు, స్టాఫ్, శిక్షణ పొందుతున్న శిక్షకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు పాటలతో కూడిన నృత్యాలను ప్రదర్శించారు.

-సి.ఎం.పి.

# ప్రకృతి వైపరీత్యాలులో నష్టాన్ని తగ్గించేందుకు పనిచేయాలి



వరదలు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి. నష్టాన్ని తగ్గించుకొనేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని రెండో విడత పకృతి విపత్తులమీద జరిగిన 20-1-2014, శిక్షణా కార్యక్రమంలో అధికారులకు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్., పిలుపునిచ్చారు. విపత్తులు ఏ రూపంలోనూ ఊహించని విధంగా పరిణామం చెందవచ్చును, ఆ సమయంలో సమయస్ఫూర్తితో అధికారులు స్పందించి నష్టాలను చాలా వరకు అధిగమించ వచ్చునని అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా. సి. నాగరాజు వివరించారు.

ఆయన విపత్తుల మీద చిత్రాలను చూపిస్తు ఏవిధంగా విపత్తులను గతంలో అధిగమించింది అని ప్రయోగాత్మంగా చూపించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులతో పాటు అపార్డ్ శిక్షకులు డాక్టర్ బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

-సి.ఎం.పి.

# భారత్ నిర్మాణ్ కార్యకర్తలు బివిఎన్‌విల సమావేశం





భారత్ నిర్మాణ్ కార్యకర్తలు (బిఎన్‌విలు) వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని లాభంను పొందులాగున సమన్వయంను చేకూర్చాలని జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్., డైరెక్టర్ అపార్డ్ అన్నారు. ఆమె బి.ఎన్.విల రెండురోజుల శిక్షణా, కార్యక్రమంలో 20-1-2014 నుండి 21-1-2014 న పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి 22 జిల్లాల నుండి బిఎన్‌విలు ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

-సి.ఎం.పి.



# ప్రకృతి వైపరీత్యాలపై అవగాహనతో నష్టాలను తగ్గించవచ్చు

**మన గ్రామీణులలో సహజమైన విపత్తుల పట్ల నిర్వహణ చైతన్యాన్ని, సామర్థ్యాన్ని ముందు కల్పించి నష్టాలను తగ్గించుకొనే పద్ధతులను మరింతగా సూచించవలసిన అవసరం ఉందని జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్. డైరెక్టర్, అపార్డు అన్నారు. ఆమె 23.01.2014న అపార్డ్ లోని ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్ లో పాల్గొని ప్రసంగించారు.**

ప్రకృతివైఫరీత్యాల సంభవించినపుడు ముందు జాగ్రత్త చర్యల ద్వారా నష్టాలను తగ్గించవచ్చునని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా.సి. నాగరాజు, సెంటర్ హెడ్ సి.డి.ఎం.ఇ. డా. బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**-సి.ఎం.పి.**

# విస్తరణ కేంద్రాలను బలోపేతం చేయాలి

**అపార్డ్ విస్తరణ కేంద్రాలు ఇచ్చిన లక్ష్యాలను, శిక్షణా కార్యక్రమాలను తగిన సమయంలో పూర్తి చేసి మంచి ఫలితాలను సాధించాలని అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐ.ఎ.ఎస్, ఆదేశించారు. ఆమె 24.01.2014 అపార్డ్ విస్తరణ కేంద్రాలు ప్రిన్సిపాల్‌తో వీడియో కాన్ఫెరెన్సును నిర్వహించారు.**



ఇ.టి.సి వ్యవహారాలను చూస్తున్న జాయింట్ డైరెక్టర్ వి. రంగా ఇ.టి.సి లలో జరుగుతున్న వివిధ శిక్షణా కార్యక్రమాలను గూర్చి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అపార్డ్‌లోని వివిధ కేంద్రాల హెడ్స్‌తో పాటు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్, భారత్ నిర్మాణ్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఇటిసి శిక్షణాధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను సూచనలను అందజేశారు.

**-సి.ఎం.పి.**





# విపత్తులను ఎదుర్కొనేందుకు సమాయత్తత అవసరం



**13వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు అపార్డ్ విపత్తుల నిర్వహణ విభాగం వారు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జనవరి 3-5 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎ.ఎం.ఆర్ - అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా.సి. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సి.ఎం.ఇ.డి కేంద్రం నిర్వహించే మొదటి బ్యాచ్‌లో జిల్లా విపత్తుల నిర్వహణాధికారులు, జిల్లా స్థాయి నిర్వాహకులు, తదితరులతో మొదలైందని. తరువాత మరికొన్ని బ్యాచ్‌లకు శిక్షణ నివ్వడం జరుగుతుందని చెప్పారు.**

విపత్తులను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉంటూ సరియైన సమయంలో స్పందించాల్సిన అవసరం ఉందనీ, తద్వారా నష్టాలను తగ్గించడం లేదా పూర్తిగా నివారించడం సాధ్యమవుతుందని డా॥ సి. నాగరాజు అన్నారు. ఉత్తరాఖండ్ లో జరిగిన విపత్తుల డాక్యుమెంటరీని ఉదాహరణగా చూపుతూ డా॥ సి. నాగరాజు అప్రమత్తలకు సంబంధించి పలు అంశాలను వివరించారు.



ఇంకా ఈ శిక్షణా కార్యక్రమంలో తుఫాను, వరదలు, నిర్వహణ గూర్చి, గ్లోబల్ వార్మింగ్, సూడాన్‌లో కరువుల ఎదుర్కొనే పద్ధతులు, అంటు వ్యాధుల నివారణ చర్యలు, విపత్తులలో ప్రభుత్వ పాత్ర అనే అంశాల మీద వివిధ నిపుణులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సహాయ కమీషనర్ శ్రీ వినోద్‌కుమార్ ఎగ్బోటే తదితరులు పాల్గొన్నారు.

**- సి.ఎం.పి**

# 3వ విడత రచ్చబండ కార్యక్రమం




## లక్ష్యం

**ప్రభుత్వ యంత్రాంగాన్ని అట్టడగు స్థాయిలోని లబ్ధిదారుల వద్దకు తీసుకువెళ్ళటం, ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలో, అక్కడికక్కడే పరిష్కరించటం మరియు అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి పత్రాలను పంపిణీ చేయటం లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో చేపట్టిన కార్యక్రమం "రచ్చబండ" కార్యక్రమం**

మొదటి విడత రచ్చబండ కార్యక్రమం 2011 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 12 వరకు నిర్వహించడమైనది. 2వ విడత రచ్చబండ కార్యక్రమం.

3వ విడత రచ్చబండ కార్యక్రమం 2013 నవంబర్ 11 నుంచి 26 వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11.94 లక్షల రేషన్ కార్డుల పంపిణీ, 8,67 లక్షల మందికి పెన్షన్ సర్టిఫికెట్ల్ పంపిణీ 13.65 లక్షల మందిని గుర్తించిన లబ్ధిదారులకు గృహనిర్మాణ మంజూరు ఉత్తర్వుల పంపిణీ, ఇందిరమ్మ కలలు కార్యక్రమానికి సంబంధించిన పథకాలకు ప్రారంభించి 4.98 లక్షల ఎస్.సి.లకు ఇళ్లకు, 5.15 లక్షల ఎస్.టి.ల ఇళ్లకు విద్యుత్ బకాయిలు చెల్లింపు, వడ్డీలేని ఋణాల క్రింద రూ.344.68 కోట్లు, 8.94 లక్షల గ్రామీణ, పట్టణ మహిళా సంఘాలకు పంపిణీ మొదలైన అంశాలను చేపడుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు పశ్చిమ గోదావరి జిల్లాలో పెనుగొండ మండలంలో పర్యటించి ఎంతో విజయవంతంగా రచ్చబండ కార్యక్రమంలో మన రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా నిడమర్రు మండలంలో కేంద్ర జౌళి శాఖ మాత్యులు శ్రీ కావూరి సాంబశివరావు, రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు శ్రీ వట్టి వసంత్ కుమార్ పాల్గొన్నారు. బంగారు తల్లి, పెన్షన్, వడ్డీలేని ఋణాలు పంపిణీ చేయడం జరిగింది.

- ప్రజల్లోని వివిధ వర్గాలు, ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు, బలహీన వర్గాల వారిని ముఖాముఖి కలిపి వారి సమస్యలను తెల్సుకోవడం. ముఖ్యలక్ష్యంగా జరిపిన రాష్ట్ర వ్యాప్త 'రచ్చబండ' కార్యక్రమం ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముగిసింది.

**- కె. కోటేశ్వరరావు, డి.టి.ఎం.**



# కడప జిల్లా సర్పంచ్‌ల శిక్షణా కార్యక్రమం

**కడప జిల్లా గ్రామ పంచాయితీ సర్పంచ్‌ల శిక్షణా శిబిరం ఎ.ఎం.ఆర్ అపార్డ్, రాజేంద్రనగర్, హైదరాబాద్ వారి పర్యవేక్షణలో కడప జిల్లా పరిషత్తు సమావేశం నిర్వహించబడినది దానికి 20 అంశాల సూత్రం ఛైర్‌మెన్ డా॥ యన్. తులసీరెడ్డి సర్పంచ్‌ల శిక్షణా శిబిరంను ప్రారంభించారు, మరియు జిల్లా కలెక్టర్ శ్రీ కోన శశిధర్ జోతిప్రజ్వలన గావించారు.**

ఈ కార్యక్రమంలో 20 అంశాల సూత్రం ఛైర్మెన్ శ్రీ ఎన్.తులసీరెడ్డి సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతు గ్రామ పంచాయితీ వ్యవస్థ అతిప్రాచీనమైనదన్నారు. 5000 సంవత్సరాలుగా చరిత్రగల ఈ వ్యవస్థలో కూడు, గుడ్డ, వైద్యము, విద్య మానవునికి కనీస అవసరాలను తీర్చడం ప్రధాన లక్ష్యం అన్నారు. పంచాయితీ వ్యవస్థకు ఇవ్వవలసిన ప్రాధాన్యతపై రాజ్యాంగం రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించినారు. మంచి పేరు తెచ్చుకోవాలంటే ఏమి చేయాలో ఒక్కసారి ఆలోచించాలి. ఒక నోటు పుస్తకం తీసుకొని గ్రామానికి సంబంధించిన సామాజిక సమస్యలు కుటుంబ సమస్యలు రాసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. శశిధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సర్పంచులు కీలకం అన్నారు. పంచాయితీలలో వారు కుటుంబానికి పెద్దలాంటి వారు అన్నారు. గ్రామాల్లో ఎన్నికలు జరిగిన సందర్భాల్లో గ్రూపులు ఉన్నప్పటికీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక అవన్నీ మర్చిపోవాలని అన్నారు. ఒక తండ్రి తన పిల్లలను ఏ విధంగా భేదబావం లేకుండా చూస్తారో అదే విధముగా గ్రామ పెద్దగా అందరిని సమానముగా చూడాలన్నారు. మంచి చేయాలంటే సర్పంచ్‌ల ద్వారానే జరగాలన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఏమైనా చేయాలనే సంకల్పంతో సర్పంచ్‌లు వ్యవహరించాలన్నారు. గ్రామస్వరాజ్యం కోసం మహాత్ముని కలలు నెరవేర్చాలన్నారు.

ఎం.ఎల్.సి. శ్రీ బి. చెంగల్ రాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా పనిచేసినవారు ఎక్కడైనా గెలవ వచ్చునని అన్నారు. సర్పంచ్‌లు నిత్యం ప్రజలతో ఏకమై వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు.

తదుపరి సాక్షర భారత్ కార్యక్రమంలో సర్పంచ్‌ల పాత్రపై ఎస్.ఆర్.సి., హైదరాబాద్ వారు ప్రత్యేకంగా రూపొందించిన సర్పంచ్‌ల కరదీపికను 20 అంశాల సూత్రాల ఛైర్మమెన్ శ్రీ ఎన్. తులసీ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ వారు ఆవిష్కరించినారు. తదుపరి సర్పంచ్‌ల కరదీపికలను సర్పంచ్‌లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సాక్షర్ భారత్ ఉపసంచాలకులు శ్రీ కల్యాణ సత్యనారయణ హాజరైన్నారు. మరియు జిల్లా గ్రంధాలయ ఛైర్మమెన్ శ్రీ రామ్‌కోటి రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణధికారి మాల్యాద్రి, డిప్యూటి సి.ఇ.ఓ. బాల సరస్వతి, యం.పి.డి.ఓ.లు ఇతర అధికారులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**- ఐ. రామ్‌గోపాల్ రెడ్డి**

# సుపరిపాలకు జవసత్వాలు కల్పించే లోక్‌పాల్ చట్టం - 2013




భారత దేశంలో సుపరిపాలన జవాబు దారీతనం పెంపొందించేందుకుగాను లోక్‌పాల్ బిల్లును 47 సంవత్సరాల అనంతరం పార్లమెంటు ఆమోదించింది. మొరార్జీదేశాయ్ అధ్యక్షతన 1966లో నియమింపబడిన పాలనా సంస్కరణల సంఘం లోక్‌పాల్, లోకాయుక్త అనే పౌరక్లేశ నివారణా సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఇది స్వీడన్‌లో ఉండే ఆంబుడ్స్‌మాన్ తరహా వ్యవస్థ. అయితే ఈ వ్యవస్థలు అంబుడ్స్‌మాన్ లాగా న్యాయవ్యవస్థపై నియంత్రణ కల్గి ఉండవు. న్యూజిలాండ్‌లోని 'పార్ల మెంటరీ కమీషనర్' వలె వ్యవహరించాలని 'పాలనా సంస్కరణల సంఘం' సూచించింది. మొదటిసారిగా లోక్‌పాల్ బిల్లు 1968 లో 4వ లోక్‌సభలో ప్రవేశ పెట్టడం జరిగింది.

ఈ క్రింది పట్టికలో వివిధ సంవత్సరాలలో లోక్‌పాల్ చట్టం చేయడానికి ప్రయత్నాలు చేసిన ప్రభుత్వాల జాబితా.

| బిల్లు ప్రవేశపెట్టిన సంవత్సరము | ప్రధాన మంత్రి | అధికార పార్టీ | బిల్లు చట్టం కాకపోవడానికి కారణం |
|---|---|---|---|
| 1. మే 1968 | ఇందిరాగాంధీ | కాంగ్రెస్ | లోక్‌సభ రద్దయింది |
| 2. ఏప్రిల్ 1971 | ఇందిరాగాంధీ | కాంగ్రెస్ | లోక్‌సభ రద్దయింది |
| 3. జూలై 1977 | మొరార్జీదేశాయ్ | జనతా | లోక్‌సభ రద్దయింది |
| 4. ఆగష్టు 1985 | రాజీవ్‌గాంధీ | కాంగ్రెస్ | లోక్‌సభ రద్దయింది |
| 5. డిసెంబర్ 1989 | వి.పి.సింగ్ | నేషనల్ ఫ్రంట్ | ప్రభుత్వం బిల్లును విరమించుకుంది |
| 6. సెప్టెంబర్ 1996 | దేవగౌడ్ | యునైటడ్ ఫ్రంట్ | లోక్‌సభ రద్దయింది |
| 7. ఆగష్టు 1998 | ఎ.బి.వాజ్‌పాయి | బి.జె.పి. నాయకత్వం (సంకీర్ణం) ఎన్.డి.ఏ. | లోక్‌సభ రద్దయింది |
| 8. ఆగష్టు 2001 | ఎ.బి. వాజ్‌పాయి | నేషనల్ / డెమోక్రిట్ అలయెన్సు | ఆమోదం పొందలేదు |
| 9. 2005 | మన్‌మోహన్‌సింగ్ | యు.పి.ఎ. I | పార్లమెంట్ ఆమోదం పొందలేదు |
| 10. 2008 | మన్‌మోహన్‌సింగ్ | యు.పి.ఎ. I | పార్లమెంట్ ఆమోదం పొందలేదు |
| 11. 2011 | మన్‌మోహన్‌సింగ్ | యు.పి.ఎ. II | రాజ్యసభలో సమయం లేక ఆమోదం పొందలేదు |
| 12. డిసెంబర్ 2013 | మన్‌మోహన్‌సింగ్ | యు.పి.ఎ. II | పార్లమెంట్ ఆమోదం పొందింది. |

## 2013 లోక్‌పాల్ చట్టంలోని అంశాలు

- లోక్‌పాల్... జాతీయ స్థాయిలో ఉండే స్వతంత్ర్యదర్యాప్తు సంస్థ. ఇందులో ఛైర్మన్, గరిష్టంగా 8 మంది సభ్యులు ఉంటారు.
- అందులో సగం మంది న్యాయసభ్యులై ఉంటారు.
- సగం మంది ఎస్.సి./ఎస్.టి./ఓ.బి.సి. వర్గాలు, మైనారిటీలు, మహిళలు ఉంటారు.
- లోక్‌పాల్‌కు సొంత దర్యాప్తు విభాగంతో పాటు, సొంతంగా విచారణ (ప్రాసిక్యూషన్) విభాగం కూడా ఉంటుంది.
- లోక్‌పాల్ నిర్వాహణకు అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తుంది.

**సభ్యుల ఎంపిక :**

- లోక్‌పాల్ ఛైర్‌పర్సన్, సభ్యుల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరుగుతుంది.
- ఈ కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, లోక్‌సభలో ప్రతిపక్ష నేతలతో పాటు. భారత ప్రధాన న్యాయమూర్తి, లేదా ప్రధాన న్యాయమూర్తి నామినేట్ చేసిన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ఉంటారు.
- ఈ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా రాష్ట్రపతి నియమించే ప్రముఖ న్యాయనిపుణుడు.... మొత్తం ఐదురుగు సభ్యులుగా ఉంటారు.
- ఈ కమిటీ... తనకు సహాయంగా ఐదుగురు నిపుణులతో ఒక సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసుకుంటుంది.
- లోక్‌పాల్ సభ్యులు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉండరాదు.
- లోక్‌పాల్ పదవీ కాల పరిమితి ఐదేళ్ళు, లేదా, (ఏది ముందైతే అంతవరకు) వారికి 75 ఏళ్ళ వయసు నిండే వరకు పదవిలో కొనసాగుతారు.

**లోక్‌పాల్ సభ్యులపై ఆరోపణలు వస్తే :**

- ఎవరైనా లోక్‌పాల్ సభ్యుడు / సభ్యురాలిపై కనీసం 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు చేసి పిటీషన్ సమర్పించినట్లయితే... రాష్ట్రపతి సూచన మేరకు సుప్రీం కోర్టు సదరు సభ్యుడు/సభ్యురాలిపై విచారణ చేపట్టవచ్చు.
- లోక్‌పాల్ సభ్యుడిని / సభ్యురాలిని సుప్రీంకోర్టు సిఫారసు లేదా మధ్యంతర ఉత్తర్వు మేరకు రాష్ట్రపతి సస్పెండ్ చేయవచ్చు.
- ఎవరైనా లోక్‌పాల్ సభ్యుడు / సభ్యురాలిపై సుప్రీంకోర్టు విచారణ అనంతరం... సదరు సభ్యుడు / సభ్యురాలిని రాష్ట్రపతి తొలగించవచ్చు.

**లోక్‌పాల్ పరిధిలో ప్రధాని, ఎంపీలు :**

- దేశ ప్రధానమంత్రి కూడా లోక్‌పాల్ పరిధిలో ఉంటారు.
- అంతర్జాతీయ సంబంధాలు, దేశ భద్రత, అణుశక్తి, అంతరిక్ష రంగాలకు సంబంధించిన అవనీతి ఆరోపణలు మినహా... ఇతరత్రా విషయాలలో అవనీతి ఆరోపణలకు సంబంధించి ప్రధానిపై దర్యాప్తు చేపట్టే అధికారం లోక్‌పాల్‌కు ఉంటుంది.
- అయితే... ప్రధానిపై దర్యాప్తు చేపట్టేందుకు లోక్‌పాల్ ఫుల్‌బెంచ్ (సభ్యులందరూ) కాని, సభ్యుల్లో మూడింట రెండో వంతు మంది కాని ఆమోదం తెలపాలి.
- ప్రధానమంత్రిపై విచారణను రహస్యంగా (ఇన్.కెమెరా) నిర్వహిస్తారు.
- లోక్‌పాల్ అభీష్టం మేరకు... ఈ సమావేశం విచారణ వివరాలను ప్రచురించటం కాని, ఎవరికీ తెలియజేయటం కాని జరగదు.
- కేంద్ర ప్రభుత్వ మంత్రులు, ప్రస్తుత మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారు.
- అయితే... పార్లమెంట్‌లో చెప్పిన అంశాలపై కాని, అక్కడ ఓటింగ్ జరిగిన అంశాలపై కాని లోక్‌పాల్ విచారణ ఉండదు.
- అవనీతి నిరోధక చట్టం - 1988 కింద భాష్యం చెప్పిన (గ్రూప్-ఏ, బి.సి.డీ, తరగతుల్లోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ నిధులతో నడిచే లేదా, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న సంస్థల ఉద్యోగులు అందరూ కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారు.
- ప్రభుత్వం నిధులు అందించే సొసైటీలు ట్రస్టులు సంఘాలు లోక్‌పాల్ పరిధిలోకి వస్తాయి.
- విదేశీ విరాళాల నియంత్రణ చట్టం క్రింద విదేశాల నుంచి ఏటా రూ.10 లక్షలకు మించి నిధులు అందుకునే అన్ని సంస్థలు దీని పరిధిలో ఉంటాయి.
- ప్రార్థనా స్థలాల నిర్మాణాలకు, మత పరమైన కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థలు లోక్‌పాల్ పరిధిలోకి రావు.

**లోక్‌పాల్ దర్యాప్తు ఎలా చేస్తుంది ?**

- ఎవరైనా ప్రభుత్వాధికారిపై ఏదైనా అవినీతి ఆరోపణపై ముందుకు వెళ్ళాలని లోక్‌పాల్ నిర్ణయిస్తే... అందులో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా అనేది నిర్ధారించుకునేందుకు తన దర్యాప్తు విభాగం ద్వారా కాని, సిబిఐ సహా మరే ఇతర దర్యాప్తు సంస్థ ద్వారా అయినా కాని ప్రాథమిక దర్యాప్తునకు ఆదేశించవచ్చు.
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగి వాదనను విన్న తర్వాతే లోక్‌పాల్ దర్యాప్తునకు ఆదేశిస్తుంది.
- లోక్‌పాల్‌కు... సిబిఐతో సహా ఏ దర్యాప్తు సంస్థకైనా తాను రిఫర్ చేసే కేసుల దర్యాప్తుపై స్వయంగా పర్యవేక్షణ, దిశానిర్దేశం చేసే అధికారం ఉంటుంది.
- లోక్‌పాల్ రిఫర్ చేసిన కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ అధికారిని ఎవరినైనా సరే... లోక్‌పాల్ ఆమోదం లేకుండా బదిలీ చేయడానికి వీలులేదు.
- లోక్‌పాల్ రెఫర్ చేసిన కేసులను సిబిఐ దర్యాప్తు చేస్తున్నట్లయితే... అందుకు అవసరమయ్యే నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.
- కేసులో ప్రాథమిక విచారణకు, దర్యాప్తుకు, కోర్టు విచారణకు స్పష్టమైన కాలపరిమితులు ఉంటాయి.
- ప్రాథమిక విచారణను 60 రోజుల్లో పూర్తి చేయాలి.
- విచారణను రెండు సంవత్సరాల్లో ముగించాలి.
- ఇందుకోసం ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేస్తారు.
- విచారణ పెండింగ్‌లో ఉన్నా కూడా... అవనీతి మార్గాల్లో సంపాదించిన ఆస్తుల అటాచ్‌మెంట్, జప్తుకు కూడా అవకాశముంటుంది.
- ఈ చట్టం కింద దోషులుగా నిర్ధారితులైన వారికి గరిష్టంగా పదేళ్ళు జైలు శిక్ష విధించవచ్చు.
- తప్పుడు పిర్యాదులు చేసినవారివి ఏడాది వరకు జైలుశిక్ష, లక్షరుపాయలు జరిమాన విధించే అవకాశముంటుంది.

**- డా. డి.యన్. రామాంజులరెడ్డి**, సి.డి.పి.ఏ. అపార్డు

# జెండర్ సమానత్వం – పంచాయితీరాజ్ ప్రభుత్వాలు

**ఏ దేశమైనా, సమాజమైనా లేదా గ్రామమైనా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే స్త్రీ పురుషులిద్దరి భాగస్వామ్యం చాలా అవసరం. పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాలను బట్టి సమాజంలో స్త్రీకి గౌరవం ఇచ్చినప్పటికీ ఆమె పాత్రను కొన్ని అంశాల వరకే పరిమితం చేయబడినది. మగవారికే అన్ని అంశాలలోనూ అత్యధిక ప్రాధాన్యత కల్పించటం జరిగింది. ఈ కారణం చేత స్త్రీ పురుషులిద్దరి మధ్య అనేక అంశాలలో వ్యత్యాసం మొదలై రాను రాను ఆ వ్యత్యాసాన్ని భర్తీ చేసుకోవాడానికి మరలా ప్రయత్నాలు మొదలు పెట్టవలసి వచ్చింది.**

ప్రాకృతికంగా స్త్రీ పురుష ధర్మాలు వేరు వేరు అయితే సంస్కృతి, సంప్రదాయాలు, సమాజం కూడా స్త్రీ పురుషులకు వేరు వేరు పనులను నిర్దేశించింది. స్త్రీల యొక్క స్థాయి చాలా దిగువ స్థాయికి చేరిపోయింది. ప్రస్తుతం మన సమాజం పాత, క్రొత్తల కలయిక మధ్య వుండే సంధి యుగంలో వుందని చెప్పవచ్చు. ఒక ప్రక్కపురాతన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టు బాట్లు, మరో ప్రక్క అభివృద్ధి చెందిన మానవ హక్కులతో ఎటువైపు వెళ్ళలో తేల్చుకోలేక పాతవాసనలను, ఆధిపత్యాన్ని వదులకోలేక కొట్టుమిట్టాడుతోంది.

సాంస్కృతికంగా, సాంఘీకంగా, సమాజపరంగా స్త్రీ పురుషుల మధ్య ఏర్పడిన వ్యత్యాసాన్నే జెండర్ అని అంటున్నారు. మామూలుగా అయితే స్త్రీ పురుషులిద్దరి మధ్యా మనకు తెలిసిన బేధం ప్రకృతి పరంగా ఏర్పడిన లింగ బేధం మాత్రమే. మరి ఈ జెండర్ అనే బేధం ఏమిటి? జెండర్, సెక్స్ ఒకటి కాదా? అనే ప్రశ్నలు మన మననంలో చోటు చేసుకుంటాయి. కాబట్టి జెండర్‌కు, సెక్స్‌కు గల వ్యత్యాసం తెలుసుకోవడం చాలా అవసరం.

| జెండర్ | సెక్స్ |
|---|---|
| • సమాజంచే నిర్ణయించబడినది | ప్రకృతి సహజంగా నిర్ణయించబడినది |
| • ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటుంది | అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా ఉంటుంది |
| • తాత్కాలికమైనది | శాశ్వతమైనది |
| • మార్చుకొనవచ్చును | మార్చుటకు వీలుకానిది |

### ఇంటా బయట స్త్రీ

పూర్వకాలంలో అయితే స్త్రీలు కేవలం ఇంటి పనుల వరకు (ఇల్లు తీర్చిదిద్దుకోవటం, పిల్లల్ని కనటం, పెంచటం, పెద్దవారికి సేవ చేయటం, ఇంటి పనులు చేసుకోవటం వంటివి) మాత్రమే పరిమితం చేయబడినది. ఆమెకు నిర్ణయాధికారం కూడా అంతంత మాత్రమే. పనులు విజయవంతం కావడం లేదు. అందుకే ఆ కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయాలి. ఉదాహరణకు గ్రామాలలోని పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాటు గ్రామ పెద్దల సహకారం కూడా తీసుకోవాలి. అలాంటప్పుడే ఆ పాఠశాల అభివృద్ధి జరిగి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతోంది. అలాగే అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు గ్రామ సభను వేదికగా చేసుకొని ప్రజలందరి అభిప్రాయం మేరకు పనులు చేపడితే గ్రామాభివృద్ధితో పాటు ఆ నాయకుడి ఎడల ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది.

### నిర్ణయాధికారం

నాయకుడు కాదలచిన వారు పనులు చేపట్టడంలో నిర్ణయాధికార సామర్థ్యం కలిగి ఉండాలి. దానికి తెలివి తేటలతో పాటు, గుండె ధైర్యం కూడా ఉండాలి. ప్రతి సమస్యని సహేతుకంగా పరిశీలించే శక్తిని కలిగియుండాలి. దానినే కార్యసాధక వ్యూహం అంటారు. తన అనుభవాలను క్రోడీకరించుకొని సమస్యల పరిష్కారానికి నిర్ణయాలను తీసుకోగలగాలి. తనకున్న ప్రతిభా సామర్థ్యాలతో సహేతుకమైన నిర్ణయాలను తీసుకోగలగాలి. తాను తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. ఏ విధమైన బాహ్య ఒత్తిళ్ళకు లొంగి నిర్ణయాలను మార్చుకోకూడదు. బాధ్యతలను విస్మరించకూడదు. గురుతరమైన బాధ్యతలను స్వీకరించటమే కాక ఎదుటివారి భావాలను ఆదరించగలిగి ఉండాలి. వారి అభిప్రాయాలను వినాలి. మహిళలు ముఖ్యంగా నిర్ణయాధికారాన్ని కలిగి ఉండాలి. తన కుటుంబ సభ్యులు చూసుకుంటారన్న నిర్లిప్త భావనను విడిచి పెట్టి ప్రజలకు మేలు కలుగజేసే పనులు చేపట్టడంలో నిర్ణయం తీసుకోగలగాలి. సాటి మహిళల యొక్క సమస్యలను తనవిగా భావించి పరిష్కారానికి కృషి చేయాలి.

### కార్యక్రమాల గుర్తింపు, విశ్లేషణ

మొదట సత్వరమే పరిష్కరించాల్సిన సమస్యలు, నెమ్మదిగా

పరిష్కరించాల్సిన సమస్యలు విడదీయాలి. తక్షణ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలి. వాటిలో ముందుగా మీరు వ్యక్తిగా చేయగలిగేవి. కొంచెం సహాయంతో చేయగలిగేవి ముందు చేయాలి. ప్రజల సాయంతో చేయగలిగే పనులను చర్చకు పెట్టాలి. అందరూ కలిసి జాగ్రత్తగా ఓ నిర్ణయానికి రావాలి. అందుబాటులో ఉన్ననిధులమేరకు ప్రణాళిక రూపొందించి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. మనం ఆశించిన లక్ష్యాన్ని ఎంత మేరకు చేరుకోగలిగామో అన్న విషయాన్ని సమీక్షించుకోవాలి. అపజయాలకు కృంగిపోకుండా, ఆందుకు గల కారణాలను విశ్లేషించి, విజయాలను సాధించాలి.

**ఉదా:** ఆ రోజుకు ఏం వండాలి అనే అంశం. ఒకవేళ పెద్ద కుటుంబమైనట్లైయితే ఆ విషయం కూడా ఏ అత్తగారో నిర్ణయించడం జరుగుతుంది. కానీ ప్రస్తుత నవీన మహిళ ఇంటి పనులతో పాటు, ఉద్యోగం చేసి ఆర్థికంగా కూడా కుటుంబానికి సహాయపడుతుంది. అయితే ఇక్కడ మనం గమినించవలసిన అంశం ఏమిటంటే ఆర్థికంగా ఆమె కుటుంబానికి సహాయపడుతున్నప్పటికీ ఆమె చేసే పనిరీత్యా అదనపుభారం ఆమెపై పడుతోంది. అయినప్పటికీ ఇంటి పనులను, ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఆయితే యిక్కడ ఆమెకు కుటుంబం సహాయం చాలా అవసరం. కుటుంబంలోని వారు తమ పనులను తాము చేసుకుంటూ ఇంటి పనులలో ఆమెకు సమాయం చేసినట్లయితే ఆమె శారీరక శ్రమను కొంత వరకు తగ్గించిన వారమవుతాం.

ఉద్యోగినులైన స్త్రీల పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా పంచాయితీ రాజ్ సంస్థలకు ఎంపికైన ప్రజాప్రతినిధుల పరిస్థితి మరోరకంగా ఉంది. రాజకీయ కుటుంబ నేపధ్యం ఉన్న కారణంగానో, రిజర్వేషన్లలో ఫలానా సామాజిక వర్గానికి కేటాయించబడిన సీటు కారణంగానో కొందరు మహిళలు రాజకీయాలలోకి అడుగుపెడుతుంటే, కొందరు స్వతహాగానే ఆసక్తితో ముందుకు వస్తున్నారు. ఆసక్తి ఉన్నవారిని ప్రక్కన పెడితే, తప్పనిసరి పరిస్థితులలో ప్రజాప్రతినిధులుగా ఎంపికైన మహిళలు తమతమ కుటుంబ సభ్యుల చేతిలోనో లేక గ్రామ పెద్దల చేతుల్లోనో కీలుబొమ్మలుగా మారి, పరిపాలనను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితులలోకి నెట్టి వేయబడుతున్నారు.

పంచాయితీరాజ్ సంస్థలను స్థానిక స్వపరిపాలన సంస్థలుగా తీర్చిదిద్దడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం "గ్రామ సమస్యలు, స్త్రీల ప్రత్యేక సమస్యలతో సహా అన్నీ గ్రామంలోనే పరిష్కరింపజేయటం" వారి పరిధిలో లేనివి మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించేందుకు నిర్ణయించి 73వ రాజ్యాంగ సవరణను అమలు చేయటం జరిగింది.

స్థానిక సంస్థలుగా పంచాయితీరాజ్ సంస్థలకే మంచినీరు, పారిశుద్ధ్యం ఆరోగ్య పరిరక్షణ మొదలైన అంశాలలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించే అధికారం గలదు. అంతేకాకుండా ప్రజలతో వారికి ఉండే సాన్నిహిత్యం కారణంగా పై అంశాలే కాకుండా గ్రామంలోని ప్రత్యేక సమస్యలను కూడా గుర్తించి పరిష్కరించే అవకాశం కూడా ఉంటుంది.

మహిళలకు కేటాయించబడిన రిజర్వేషన్ల కారణంగా మహిళలు కూడా పరిపాలనలో భాగస్వాములు కావడమే కాకుండా మహిళల సమస్యల పట్ల కూడా ప్రత్యేకంగా కృషి చేయవచ్చు. దేశమంతటా మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కేటాయించబడినప్పటికీ దేశంలోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే స్త్రీలు సాధికారతతో ముందుకు సాగుతూ సమానత్వ సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. అంటువంటి రాష్ట్రాలలో కేరళ రాష్ట్రం ఒకటి.

## కేరళలోనే ఎందుకు సాధ్యమైంది?<br>మన రాష్ట్రంలో ఎందుకు కాదు?

- 50% రిజర్వేషన్లు
- మహిళల సమస్యలను చర్చించటానికి ప్రత్యేక వర్కింగ్ గ్రూప్
- గ్రామసభలో మహిళల భాగస్వామ్యం
- గ్రామంలోని ప్రతీ కమిటీలో సగం స్థానాలు మహిళలకే
- వార్షిక, దీర్ఘకాలిక ప్రణాళికలలో మహిళల గురించి ప్రత్యేక చాప్టరు
- జనరల్ ప్లాన్‌లో మహిళలకు ప్రత్యేక కేటాయింపులు
- మహిళా సంస్థల ఏర్పాటు
- గ్రామపంచాయితీ స్థాయిలో మహిళల స్థితి గతులపై అధ్యయనం
- మహిళల పట్ల వివక్షత, హింస, దౌర్జన్యం వంటి అంశాలను చర్చించటానికి గ్రామస్థాయిలో ఒక విజిలెన్స్ కమిటీ.
- ప్రతిస్థాయిలోనూ పై అంశాలపై సమీక్ష, పర్యవేక్షణ.

## రాజ్యాంగం స్త్రీలకు కల్పించిన అవకాశాలు

- రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా స్త్రీ పురుషులకు సమాచార హక్కు అవకాశాలు
- స్త్రీ పురుషులిరువురికీ సమన్యాయం
- లింగ వివక్ష నిషేధం
- స్త్రీలను గౌరవించడం ప్రతి పౌరుడి ప్రాథమిక విధి
- సమాన పనికి సమాన వేతనం
- 50% మహిళా రిజర్వేషన్లు
- స్త్రీల పరిరక్షణకై ప్రత్యేక చట్టాలు చేయాలి.

■

# గ్రామపంచాయతీలో పనులు నిర్వహించు పద్ధతి, పంచాయతీకి కావలసిన వస్తుసామాగ్రి కొనుగోలు చేయు విధానం

**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 నందలి సెక్షను 45 ప్రకారం గ్రామపంచాయతీ తప్పని సరిగా చేయవలసిన పనులను గురించి తెలుసుకున్నాం. గ్రామపంచాయతీ ఆమోదించిన బడ్జెటు కేటాయింపుల మేరకు గ్రామంలో పనులు అనగా రోడ్ల నిర్మాణం, బావుల త్రవ్వకం, కల్వర్టుల నిర్మాణం, భవనాల నిర్మాణం, నిర్వహణ మొదలగు పనులు చేయవలసి ఉంటుంది. కావున గ్రామ పంచాయతీలో పనులు నిర్వహించు పద్ధతి ఏమిటో (జి.ఓ.యం.ఎస్ నెం.44, పి.ఆర్ & ఆర్.డి (రూల్-4), తేదీ: 10.12.2002) తెలిసికొనవలసిన అవసరం ఉంది.**

**పనులు గుర్తింపు :** ముందుగా గ్రామంలో అవసరం మేరకు చేయవలసిన పనులను గుర్తించాలి. అందుకు గాను గ్రామ ప్రజలను సంప్రదించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. కనుక సర్పంచ్ గ్రామ సభ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలు కోరిన పనుల జాబితాను తయారు చేసి గ్రామసభలో ఆమోదం పొందాలి. కానీ గ్రామసభ అమోదించిన పనులన్నీ చేయడం గ్రామపంచాయితీ ఆర్థిక స్థోమత సరిపోక పోవచ్చు. ఇందుకు గాను గ్రామపంచాయితీలో నిధుల లభ్యతను బట్ట (1) గ్రామపంచాయతీ సాధారణ నిధులు, (2) వివిధ రకములైన ప్రభుత్వ గ్రాంట్ల నుండి కేటాయింపులు మొదలగు విషయములను పరిగణలోనికి తీసికొని, చేయవలసిన పనులలో ప్రాధాన్యతా క్రమంను నిర్ధారించుకొని గ్రామపంచాయితీ తన తీర్మానం ద్వారా ఆమోదించాలి. కాని గ్రామపంచాయితీ సాధారణ నిధుల నుండి పనులు నిర్వహించుటకు "టెండరు" పద్ధతిని, ప్రభుత్వ గ్రాంట్ల నుండి పనులు నిర్వహించుటకు 'డిపార్టుమెంటల్'గా నిర్వహించవలసి ఉంటుంది. చేయువలసిన పనులు ఏ నిధుల నుండి నిర్వహించవలయునో స్పష్టంగా గ్రామపంచాయతీ తీర్మానం నందు తెలియజేయాలి.

గ్రామపంచాయతీ తీర్మానం తదుపరి సదరు తీర్మానపు నకలును జత చేయుచూ సంబంధిత విస్తరణాధికారి, (పి.ఆర్. & ఆర్.డి.) ద్వారా తీర్మానంలో చూపబడిన పని / పనులకు అంచానాలు తయారు చేయవలసినదిగా కోరుచూ పంచాయితీ కార్యదర్శి లేఖ వ్రాయాలి. సదరు లేఖను అనుసరించి ఇంజనీరింగు డిపార్టుమెంటు వారు అంచనాలను తయారుచేసి గ్రామపంచాయతీకి అందిన తదుపరి, గ్రామపంచాయతీలో నిధులు లభ్యత గురించి "పరిపాలనా ఆమోదం" ఇచ్చుచూ ఒక తీర్మానం ద్వారా తెలియపరచుచూ సదరు పనికి "సాంకేతిక ఆమోదం" కొరకు ఇంజనీరింగు శాఖ వారికి సదరు ప్రతిపాదనను పంపవలసి ఉంటుంది.

పరిపాలనా ఆమోదం తదుపరి సాంకేతిక ఆమోదం ఇచ్చు అధికారం ఈ క్రింద తెలిపిన విధంగా ఇవ్వబడియున్నది. (G.O.Ms.No.58, PR&RD, (Estt-III,) Deptt, dated 6-7-1999).

| క్రమ సం. | పని అంచనా విలువ | పరిపాలనా ఆమోదం యిచ్చు అధికారి |
|---|---|---|
| 1. | రూ. 1,00,000/- | మైనరు గ్రామపంచాయతీ |
| 2. | రూ. 2,00,000/- | మేజరు గ్రామపంచాయతీ |
| 3. | రూ. 3,00,000/- | డివిజినల్ పంచాయతీ అధికారి |
| 4. | రూ. 3,00,000/- మించిన పనులకు | జిల్లా కలెక్టరు |

పై విధానంగా పరిపాలనా ఆమోదం పిదప అంచనాలను సాంకేతిక ఆమోదము కొరకు ఇంజనీరింగ్ శాఖకు పంపవలసి ఉన్నది. సాంకేతిక ఆమోదం ఇచ్చు అధికారం ఈ క్రింద తెలిపిన విధంగా ఇవ్వబడి ఉన్నది.

(G.O.Ms.No.91, PR&RD, (Estt-III,) Dept, dated 4-3-1999).

| క్రమ సం. | సాంకేతిక ఆమోదం ఇచ్చు ఇంజనీరింగ్ అధికారి హోదా | పనుల అంచనా మొత్తం |
|---|---|---|
| 1. | సహాయక ఇంజనీరు/సహాయక కార్యపాలక ఇంజనీరు | రూ. 25,000/- వరకు |
| 2. | ఉప కార్యనిర్వాహక ఇంజనీరు | రూ. 2,00,000/- వరకు |
| 3. | కార్యనిర్వాహక ఇంజనీరు | రూ. 10,00,000/- వరకు |
| 4. | పర్యవేక్షక ఇంజనీరు | రూ. 50,00,000/- వరకు |
| 5. | ఇంజనీరు ఇన్ చీఫ్ / చీఫ్ ఇంజనీరు | రూ. 50,00,000/- మించిన |

రూ. 2 లక్షల వరకు విలువ గల పనులకు టెండరు షెడ్యూల్స్, టెండరు నోటీసులను ఆమోదించుటకు, టెండరు అంచనా రేట్లను ఆమోదించుటకు ఉప కార్యపాలక ఇంజనీరు గారి ఆమోదం పొందవలసి ఉంటుంది.

(G.O.Ms.No.94, PR&RD, (Estt-III,) Deptt, dated 8-3-1999)

పనులు గ్రామపంచాయతీ నిధులతో చేపట్టుటకు నిర్ణయించినచో రూ. 50,000/- మించిన అంచనాలు గల పనులను ముఖ్యంగా టెండర్ ద్వారా పనులను కేటాయించవలసి యుండును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన గ్రాంట్లతో (యస్.యఫ్.సి., టి.యఫ్.సి) చేసే పనులను ప్రభుత్వంచే విడుదల చేయబడిన సూచనల మేరకు నిర్వహించాల్సి ఉన్నది.

టెండరు ద్వారా పనులను కేటాయించే విధానం జి.వో.యం.ఎస్. నెం. 441, పి.ఆర్.&ఆర్.డి. (రూల్స్) శాఖ, తేది. 10-12-2002 నందు సూచించబడి ఉన్నది.

పంచాయతీ నిధులతో రూ. 50,000/- మించిన అంచనా విలువ గల పనులను టెండరు నోటీసు ప్రకటించుట ద్వారా ఆ శక్తి గల టెండరు దారుల నుండి టెండర్లు స్వీకరించవలెను. టెండరు షెడ్యూల్సులో సూచించబడిన రేట్లకు, టెండరు నోటీసును ఉప కార్యపాలక ఇంజనీరు గారిచే ఆమోదించబడవలెను. టెండరు నోటీసును ఆ ప్రాంతమందు ఎక్కువ సర్క్యులేషన్ కలిగిన మూడు ముఖ్యమైన దిన పత్రికలందు ప్రచురించుట ద్వారా టెండరు నోటీసును జారీ చేయవలయును.

టెండరు నోటీసులో పని పేరు, అంచనా విలువ, పని పూర్తి చేయుటకు కావలసిన సమయం, చెల్లించవలసిన టెండరు ధరావత్తు, పూర్తి చేసిన టెండరు షెడ్యూలును దాఖలు చేయుటకు ఇవ్వబడిన సమయం, టెంటరు తెరుచు సమయం మొ॥నవి తెలియపరచవలసి ఉన్నది.

టెండరు షెడ్యూలు తెరచిన తదుపరి, టెండరు దారులు తమ టెండర్లలో దాఖలు చేసిన రేట్ల వివరములను తెలియపరచు "కంపారిటేటివ్" స్టేట్‌మెంటు తయారు చేసి గ్రామపంచాయతీ ముందు

ఉంచవలయును. గ్రామపంచాయతీ తక్కువ రేటు "కోట్" చేసిన టెండరును ఆమోదించవలసి ఉన్నది. అట్లు ఆమోదింపబడిన టెండరు దారుడు గ్రామపంచాయితీ కార్యదర్శి వారి ద్వారా గ్రామపంచయితీ పేరున స్టాంపు పేపరు పై "అగ్రిమెంటు" కుదుర్చుకొను ద్వారా సదరు పనిని చేయుటకు అర్హత పొందగలరు. తదుపరి కార్యనిర్వహణ అధికారి తన ఉత్తర్వుల ద్వారా "వర్కు ఆర్డరు" జారీ చేయవలసి ఉన్నది. సంబంధిత మండల ఇంజనీరింగు అధికారికి టెండరు దారుడు తన పర్యవేక్షణలో, సకాలంలో పనిని నిర్వహించే లాగా కోరుచూ "వర్కు ఆర్డరు" ప్రతిని పంపవలయును.

పని జరుగునప్పుడు, మొదటి విడత బిల్లు చెల్లంచుటకు గాను ఇంజనీరింగు అధికారి వారి మెజరుమెంటు "యం.బుక్" పుస్తకంలో చేయబడిన పని యొక్క కొలతలను వ్రాసి, చేయబడిన పనిని పై అధికారులతో "చెక్ మెజరుమెంటు" చేయించి, టెండరు దారుడు తాను గ్రామపంచాయితీతో చేసుకొన్న "అగ్రిమెంటు" ననుసరించి చెల్లించవలసిన మొత్తమును యం.బుక్ లో రికార్డు చేసి బిల్లుతో పాటు "సి, ఫారం" పూర్తి చేసి చెల్లింపులకై గ్రామపంచాయితీకి పంపవలయును.

అట్లు చెల్లించవలసియున్న మొత్తం నుండి ఈ క్రింద చూపబడిన మొత్తములను మినహాయించ వలసి ఉన్నది.

**బిల్లు మొత్తములో మినహాయించవలసినవి :**

- సీవరేజి రుసుం
- ఆదాయపు పన్ను
- పి.యస్.చార్జీలు
- వ్యాట్ పన్ను
- 2.5% కన్నా చెల్లించబడియున్న ధరావత్తు సొమ్ము
- టూల్స్ అండ్ ప్లాంట్స్
- డిపార్టుమెంటు ద్వారా సరఫరా చేయబడియున్న వస్తువుల విలువ.

రెండవ బిల్లులో పై వాటితో పాటు మొదటి విడతగా చెల్లించబడియున్న మొత్తం కూడా మినహాయించవలసి యుండును. ఆఖరి బిల్లు చెల్లించుటకు ముందు జిల్లా ప్రజా పరిషత్ "అకౌంట్సు ఆఫీసర్" గారి పరిశీలన తరువాతనే చెల్లింపులు చేయవలసి ఉండును.

**గ్రామపంచాయితీకి కావలసిన వస్తు సామాగ్రిని కొనుగోలు చేయునప్పడు ఖచ్ఛితంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొనుగోలు చేయవలెను.**

## గ్రాపంచాయతీ చెల్లింపుల విషయంగా తీసుకొనవలసిన జాగ్రత్తలు

గ్రామ పంచాయితీ 1) చేపట్టిన పనులకు 2) కొనుగోలుకు 3) కంటింజెన్సీ ఖర్చులకు 4) పార్ట్ టైమ్ ఉద్యోగస్తుల జీతాలు మొదలైన చెల్లింపులు జరుపవలసి ఉంటుంది. చెల్లింపుల విషయంగా క్రింది జాత్రత్తలు పాటించాలి.

**1. బిల్లులను సరిచూడడం.**

- కార్యదర్శి బిల్లులో తెలిపిన పని వివరం, పంచాయతీ తీర్మానం, పరిపాలనా మంజూరు, సాంకేతిక మంజూరు, పని అప్పగించబడిన వివరాలు, నిధుల వివరాలు పరిశీలించాలి.

- కొలతలు మెజర్‌మెంట్ పుస్తకంలో (యం.బుక్) రికార్డు చేయబడినదీ లేనిదీ పరిశీలించాలి.
- బిల్లులో వ్రాయబడిన కొలతల వివరాలు, ఎస్టిమేట్ నందు చూపబడిన కొలతల వివరాలు, యం.బుక్‌లోని ఆబ్‌స్ట్రాక్ట్ నందలి కొలతల వివరాల ప్రకారం ఉన్నదీ లేనిదీ పరిశీలించాలి.
- యం.బుక్ ప్రకారం బిల్లు మొత్తం నుండి రికవరీ చేయవలసిన మొత్తములను తగ్గించినది లేనిదీ గమనించాలి.
- బిల్లులో వ్రాసిన మొత్తం (తగ్గింపులు మినహాయించి) చెక్కులో వ్రాసిన మొత్తం ఒకటిగా ఉన్న విషయాన్ని ధృవీకరించుకోవాలి.

**2. గ్రామపంచాయితీ పరిధిలో పారిశుధ్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, స్టేషనరీ కొరకు కొనుగోలు చేసిన వస్తువుల నిమిత్తం చెల్లింపులు చేసేటప్పుడు ఈ క్రింది విషయాలు గమినించాలి.**

- బిల్లులో తెలిపిన విధంగా కొనుగోలు చేసిన వస్తువుల వివరాలు, పంచాయతీ తీర్మానం, సరుకులు పంచాయతీకి అందిన వివరాలు సరిచూడాలి.
- సరుకుల కొనుగోలు చట్టప్రకారం ఉన్నదా లేదా చూడాలి.
- కొనుగోలు చేసిన సరుకులు బిల్లుల ప్రకారం స్టాకు రిజిష్టరులో నమోదు చేసిన వివరాలు సరిగా ఉన్నదీ లేనిదీ సరి చూడాలి.
- సరఫరా చేసిన సరుకు నాణ్యతను పరిశీలించాలి.
- వ్యాట్ టాక్స్ మినహాయించినదీ లేనిదీ గమనించాలి.

**3. గ్రామపంచాయతీ పరిపాలన నిర్వహణలో భాగంగా అనుకోకుండా చేసే అవసరమైన ఖర్చులను చెల్లించేప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.**

- సదరు ఖర్చు చేయవలసిన అవసరం ఉందా? చేసిన ఖర్చుకు సరైన బిల్లులు ఉన్నాయా? అనే విషయాన్ని గమినంచాలి.
- ఇట్టి ఖర్చుకు పంచాయతీ ఆమోదం ఉందా? లేక ధృవీకరణ ఉన్నదా? అనే విషయాన్ని గమనించాలి. లేనిచో ఖర్చు అనివార్యమైనప్పుడు ముందుగా ఖర్చు చేసి, తదుపరి గ్రామ పంచాయతీ సమావేశంలో సదరు ఖర్చుకు ఆమోదం పొందాలి.
- సదరు ఖర్చులు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఉన్నదీ లేనిదీ పరిశీలించాలి. ఒకవేళ ఆ విధంగా లేనట్లైతే పై అధికారుల అనుమతి తీసుకోవాలి.
- గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ సేవలు అందించుటకు గాను అవసరమైన సిబ్బందిని పై అధికారుల అనుమతితో నియమించుకొనుటకు గ్రామ పంచాయతీకి అధికారం కలదు. ఈ అధికారాలను పురస్కరించుకొని గ్రామపంచాయతీలలో పారిశుధ్ధ్య నిర్వహణ, వీధిలైట్ల నిర్వహణ, మంచినీటి సరఫరా నిమిత్తం వ్యక్తులను కాంట్రాక్టు పద్ధతి పై లేదా పార్ట్‌టైమ్ పద్ధతిపై నియమించుకోవచ్చును. అట్టి వారికి చెల్లించవలసిన జీత భత్యాలు చెల్లించేటప్పుడు ఈ క్రింది నియమాలను పాటించాలి.
- సదరు వ్యక్తుల సేవలను పంచాయతీ వినియోగించుకుంటున్నందుకు అనుమతి ఉన్నదా? ప్రభుత్వ నియమాలు అనుమతిస్తున్నాయా? నియమాల ప్రకారం ఏ ఏ పనికి ఎవరెవరికి ఎంతెంత చెల్లించాలి, చెల్లించడానికి నిధులు ఉన్నాయా? అనే విషయాలు అన్నీ పరిశీలించాలి.

**చెక్కుపై సంతకం చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు :**

- ఏ తరహా చెల్లింప అయినప్పటికీ సర్పంచ్ చెక్కులపైన సంతకం చేసేటప్పుడు పంచాయతీ కార్యదర్శిచే చెల్లింపు కొరకు తయారుచేసిన బిల్లు మొత్తం, చెక్కులో వ్రాసిన మొత్తం సమానంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించాలి.
- చెక్కు జారీ చేయుటకు ముందుగా బ్యాంకులో / ట్రెజరీలో తగినంత నగదు నిల్వ ఉన్నదీ లేనిదీ నిర్ధారణ చేసుకొన్న తరువాతే చెక్కు పై సంతకం చేయాలి.
- చెక్కుపై వ్రాసిన అంశాలలో దిద్దుళ్ళు, కొట్టివేతలు వచ్చినట్లయితే చెక్కుపై సంతకం చేసేటప్పుడు ఆ దిద్దుళ్ళను ధృవీకరిస్తూ ప్రక్కన సంతకం చేయాలి.
- చెక్కు మొత్తాన్ని అంకెలలో వ్రాసినప్పుడు అంకెలకు ముందు ఖాళీ లేకుండా చూసుకోవాలి.
- చెక్కుపై వ్రాయబడిన అంశాలన్నీ కార్యదర్శి చెక్కు బుక్‌లోని కౌంటర్ ఫాయిల్ పై వ్రాసినారో లేదో గమనించాలి.
- ఒకవేళ చెక్కు రద్దు చేయాల్సి వస్తే ఆ చెక్కుపై అడ్డంగా గీతలు కొట్టి ఎర్ర సిరాతో రద్దు చేయబడినది అని కార్యదర్శిచే రాయించాలి.
- ఖాళీ చెక్కుల పై అంటే వివరాలు నింపని చెక్కులపై సంతకాలు చేయకూడదు.
- చెక్కు, పాసు పుస్తకాలను జాగ్రత్తగా పంచాయతీ కార్యదర్శి ఆధీనంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో భద్రపరచాలి.
- గ్రామ పంచాయితీ నిధి నుండి చేయు అన్ని ఖర్చులకు చెల్లింపులు చెక్కుల ద్వారానే జరపాలి.
- జీ.ఓ.నెం.30, తేది: 20.01.1995 ప్రకారం గ్రామ పంచాయితీ నిధి నుండి జారీ చేయు చెక్కులపై సంతకం చేసే అధికారం సర్పంచ్‌కు మాత్రమే ఉంది.

■

# థైరాయిడ్ సమస్యలు - హోమియో చికిత్స



**మానవ శరీరానికి థైరాయిడ్ గ్రంథి హార్మోన్ ఎక్కువయినా వ్యాధే, తక్కువైనా వ్యాధే, అలాగే థైరాయిడ్ గ్రంథి వాపు వల్ల కూడా సమస్యలు వస్తాయి. పెద్దవారిలో థైరాయిడ్ హార్మోన్ తక్కువైనప్పుడు ఏ పనీ చేయాలనిపించదు. మలబద్ధకం, చల్లదనాన్ని తట్టుకోలేకపోవడం, కండరాలు గట్టిగా వుండడం, మెలి తిప్పనట్టు నొప్పులు వుంటాయి. మహిళలకు నెలసరి సమయంలో ఎక్కువ డిశ్చార్జి అవడం, ఆకలి తగ్గడం, బరువు పెరగడం, బరువు తగ్గడం, వెంట్రుకలు పొడిగా అవడం లాంటి లక్షణాలు వుంటాయి. గొంతు బొంగురు పోతుంది.**

గర్భావస్థలో, చిన్నతనంలో థైరాయిడ్ హార్మోన్స్ తక్కువగా ఉండడాన్ని క్రిటినిజమ్ అంటారు. చిన్న పిల్లల్లో కూడా హైపోథైరాయిడిజమ్ వుండవచ్చని అంచనా, కామెర్లు, మలబద్ధకం, నిద్ర ఎక్కువగా వుండడం, పాలు తాగకపోవడం లాంటి లక్షణాలు కలుగుతాయి. ఎదిగే పిల్లల్లో థైరాయిడ్ తక్కువైనప్పుడు ఎత్తు తక్కువ వుండడం, యుక్త వయసు తాలూకు లక్షణాలు ఆలస్యమవడం, మానసిక ఎదుగుదల సరిగా వుండకపోవడం లాంటి లక్షణాలుంటాయి. అందుకే సకాలంలో వైద్యం తీసుకోవడం తప్పనిసరి, హోమియో వైద్యం ద్వారా చిన్న పిల్లల్లో థైరాయిడ్ సమస్యను తగ్గించవచ్చు.

థైరాయిడ్ గ్రంథి పెద్దదిగా అవ్వడాన్ని గాయిటర్ అంటారు. గాయిటర్‌లో అనేక రకాలుంటాయి. సింపుల్ గాయిటర్, థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ ప్రమాణం ఎక్కువై, థైరాయిడ్ గ్రంథిపై ప్రేరేపణ ఎక్కువైనందున సింపుల్ గాయిటర్ వస్తుంది. రక్తంలో థైరాయిడ్ హార్మోన్ ప్రమాణం పెరుగుతుంది. ఏ కారణం చేతనైనా చిరకాలం థైరాయిడ్ హార్మోన్ పరిమాణం తక్కువగా వున్నట్లయితే సింపుల్ గాయిటర్ కలుగుతుంది.

ఈ గాయిటర్ కలగడానికి ముఖ్యమైన కారణం అయోడిన్ లోపం. మనిషికి రోజూ100-125 మైక్రో గ్రాముల అయోడిన్ అవసరమవుతుంది. ఒక ప్రదేశంలో అనేక మందిలో గాయిటర్ వుంటే దానిని ఎండెమిక్ గాయిటర్ అంటారు. నీళ్లలోగానీ, ఆహారంలో గానీ అయోడిన్ పరిమాణం చాలా తక్కువగా వున్నచోట్ల గాయిటర్ అవకాశాలు ఎక్కువ. సున్నపురాయి వుండే ప్రదేశాల్లో నివసించే వారిలో కూడా గాయిటర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. ఎందుకంటే కాల్షియం గాయిటర్‌ని కలిగిస్తుంది. అయోడిన్ మామూలుగా వున్నప్పటికీ ప్రేవుల్లో దాని శోషణ సరిగా జరగనప్పుడు కూడా గాయిటర్ కలుగుతుంది. అంతేకాకుండా క్యాబేజీ లాంటి కూరలు, కొన్ని రకాల మందులు యాంటీ థైరాయిడ్ మందులు గాయిటర్‌ని కలిగిస్తాయి.

సాధారణంగా గాయిటర్ మగవారిలో కంటే ఆడవారిలో ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యాధి వల్ల శ్వాసనాళంపై అడ్డంకి కలుగుతుంది. థైరాయిడ్ లోపంలో లంగ్ ఫంక్షన్ టెస్టులు, కిడ్నీ ఫంక్షన్ టెస్టులు కూడా చేయించాలి. మామూలు థైరాయిడ్ కణాల్లోనూ నాడ్యులర్ గాయిటర్ వుండవచ్చు. నాడ్యులర్ గాయిటర్ వున్న అనేక మందిలో హైపర్ థైరాయిడిజమ్ వుండే అవకాశం వుంది. సుమారు ముప్పై నుంచి నలభై శాతం మంది వరకు ఈ విధంగా వుంటుంది. చాలా అరుదుగా క్యాన్సర్ కూడా రావచ్చు.

హైపోథైరాయిడిజం ఎక్కువైతే దాన్ని మిక్సోడిమో అంటారు. ఈ మిక్సోడిమోవున్నవారి ముఖంలో ప్రస్ఫుటమైన మార్పులు కనబడతాయి. ఏ భావాలు లేని ముఖం, కళ్ల చుట్టూ వాపులు లాంటి లక్షణాలు వుంటాయి. దీనికి చికిత్స తీసుకోకుండా ఎక్కువ కాలం వుండి శరీర ఉష్ణోగ్రత తగ్గడం, కొన్ని సందర్భాలలో కోమాలోకి వెళ్లడం కూడా జరుగుతుంది. ముఖ్యంగా చలికి ఎక్స్‌పోజ్ అవ్వడం, ఇన్‌ఫెక్షన్లు, కేంద్రీయ నాడీ వ్యవస్థపై పని చేసే మందులు కోమాకి దారి తీయవచ్చు.

అందువల్ల పై లక్షణాలు వుండే వుంటే వెంటనే థైరాయిడ్ టెస్టు చేయించుకుని వెంటనే చికిత్స తీసుకోవాలి. థైరాయిడ్‌కు హోమియోలో మంచి మందులు వున్నాయి.

**థైరాయిడ్ గ్రంథి పెద్దదిగా అవ్వడాన్ని గాయిటర్ అంటారు. గాయిటర్‌లో అనేక రకాలుంటాయి. సింపుల్ గయిటర్, థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ ప్రమాణం ఎక్కువై, థైరాయిడ్ గ్రంథి..... ప్రేరేపణ ఎక్కువైనందున సింపుల్ గాయిటర్ వస్తుంది.**

అల్లోపతి మందుల వల్ల థైరాయిడ్‌కు తాత్కాలికంగా ఉపశమనం లభించవచ్చు. కానీ శాశ్వత పరిష్కారం వుండదు. రోగి లక్షణాలను బట్టి తగిన మోతాదులో హోమియో మందు వాడితే థైరాయిడ్ వల్ల వచ్చే సమస్యల నుండి బయట పడవచ్చు.

థైరాయిడ్ సమస్యలకే కాకుండా హోమియోలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స లభిస్తుంది. వైరస్‌కు సంబంధించిన వ్యాధులైన హెపిటైటిస్-బి, హెర్పిస్, ఎయిడ్స్, మూత్రకోశ వ్యధులు, జీర్ణాశయానికి సంబంధించిన రుగ్మతలకు, గనేరియో, సిఫిలిస్, సోరియాసిస్, సైనసైటిస్, అలర్జి, అల్సర్ లాంటి వ్యాధులకు మంచి చికిత్స లభిస్తుంది.

పై ఏ రుగ్మతలతో బాధపడేవారైనా ... అలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం మంచిది. సకాలంలో మందులు వాడి దీర్ఘకాలిక వ్యాధులు, బాధల నుండి బయట పడండి. సంపూర్ణ ఆరోగ్యం పొందండి.

**ఆరోగ్యమే మహాభాగ్యం.** ■



# పండ్ల తోటలు – రైతులకు సూచనలు

## అరటి

**అరటి సాగుకు నీటివసతి కలిగి మురుగునీరు పోయే సారవంతమైన ఓండ్రు నేలలు బాగా అనుకూలం. ఇసుక, కంకర్ నేలల్లో అరటి వేయరాదు. 1-1.2 మీటర్ల లోతు కలిగి, 6.5 - 7.5 వరకు ఉదజని సూచిక గల నేలలు బాగా అనుకూలం సగటున 25-35 సెంటిగ్రేడ్ ఉష్ణగ్రత ఉండాలి.**

**రకాలు :**

కర్పూర, చక్కెర కేలి, తెల్ల చక్కెరకేళి, పెద్ద పచ్చ అరటి, గ్రాండ్ నెయిన్, పొట్టి పచ్చ అరటి, అమృతపాణి, మార్టమాన్, కొవ్వూరు బొంత (కూరరకం) రకాలున్నాయి. యంగాం బికె.యం 5 కొత్త రకం. ఇది అన్ని తెగుళ్ళను తట్టుకుంటుంది.

**నాటడం :**

ప్రస్తుతం అరటిలో టిష్యూకల్చర్ మొక్కలు ముఖ్యంగా గ్రాండ్ నెయిన్ రకం సాగు ఎక్కువగా ప్రాచుర్యంతో ఉంది టిష్యూకల్చర్ మొక్కలు ఆరోగ్యంగా, ఒకే మాదిరిగా పెరిగి గెలలన్నీ ఒకే సైజులో వచ్చి దిగుబడి పెరుగుతుంది. ఏడాది పొడవునా అరటి నాటుకోవచ్చు. అయితే ఏప్రిల్ - ఆగస్టు మధ్య నాటడం మేలు. జంట వరుసల పద్ధతిలో అధిక సాంద్రతలో నాటాలి. రకాన్ని బట్టి జంట వరుసల్లోని రెండు చాళ్ళ మధ్య సాళ్ళలో మొక్కల మధ్య 1-1.2 మీ రెండు జంట వరుసల మధ్య 1.8-2 మీ ఎడం ఉండాలి.

నాటేటప్పుడు మొక్కకి 5 కేజి పశువుల ఎరువు 200-250 గ్రా సింగల్ సూపర్ పాస్ఫేట్ లేదా 100 గ్రా డి.ఎ.పి.లను గుంత నుంచి త్రవ్విన మట్టికి కలిపి గుంతలు నింపాలి. చీడ పీడలు లేనిచోటల నుంచి 3 మాసాల వయసు సూది పిలకలను సేకరించాలి.

విత్తన శుద్ధి: పిలక దుంపలపై చర్మాన్ని పలుచగా చెక్కి లీటరు నీటికి 2.5 మీ.లీ మోనో క్రోటోఫాస్+ 5 గ్రా కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపిన మందు ద్రావణంలో 15 నిమిషాలు మంచి, నీడలో ఆరనిచ్చి, 5-7.5 సెం.మీ లోతుగా గుంతలో నాటి, నీరు పెట్లాలి.

**ఎరువుల వాడకం :**

భాస్వరం ఎరువును పై పాటుగా వేయరాదు. కాంప్లెక్సు ఎరువులు వాడ నవరసం లేదు. సారవంతమైన సాధారణ భూముల్లో ఒక్కో మొక్క 200 గ్రా నత్రజని+ 200 గ్రా పొటాష్ నిచ్చే ఎరువులను 4 దపాలుగా, ఎర్రగరప, తేలిక నేలల్లో 300 గ్రా నత్రజని+ 300 గ్రా పొటాష్ నిచ్చే ఎరువులను 6 దపాలుగా చేసి వేయాలి.

డ్రిప్ పద్ధతిలో ఎరువులు : సిఫారసు చేసిన మోతాదులో 60 శాతం (సారవంతమైన నేలల్లో), 75 శాతం తేలిక నేలల్లో (ఎర్ర గరప) ఎరువులు సరిపోతాయి. డ్రిప్ ద్వారా వారానికి ఒకసారి ఎరువులు వేయాలి. పిలక నాటేటప్పుడు 300 గ్రా సింగల్ సూపర్ పాస్పేట్ వేయాలి. తర్వాత బరువైన నేలల్లో 3-6 వ వారం వరకు 4+3 గా; 7-14 వ వారం వరకు, 4.7+4 గ్రా, 15-24 వ వారం వరకు, 5+4.5 గ్రా, 31-35వ వారం వరకు, 4.7+4 గ్రా చొ॥న యూరియా + మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ఎరువుల చొ॥న ప్రతి మొక్కకు లెక్కించి 3 రోజుల కొకసారి అందించాలి. తేలిక నేలల్లో అయితే ఇదే వయస్సు మొక్కలకు వరుసగా 4.3+3.6 గ్రా, 8.3+6.9 గ్రా, 8.8+7.1 గ్రా; 9+7.5 గ్రా చొ॥న యూరియా + మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ఎరువులు అందించాలి.

అరటిలో సూక్ష్మ దాతు లోపాల సవరణకు ఎకరకు 2 కి. సూక్షమ పోషకాల మిశ్రమం (ఐరన్, మెగ్నిషియం, కాల్సియం, జింకు, బొరాన్)ను అరటి నాటిన రెండో నెల నుంచి ఐదో నెల వరకు ప్రతి నెల డ్రిప్ ద్వారా ఇవ్వాలి లేదా ఆకులపై పిచికారి చేయాలి.

ఎకరాకు అన్ని పోషకదాతులు గల ఒక లీటరు మిశ్రమాన్ని డ్రిప్ ద్వారా 3వ, 5వ నెలలో ఇస్తే మంచి ఫలితాలు ఆశించ వచ్చు. డ్రిప్ మద్ధతిలో నీటి వినియోగం 40-50 శాతం తగ్గుతుంది.

**పోషక దాతులోపాలు :**

అడుగు ఆకులు అంచుల వెంట పసుపు రంగుకు మారి ఎండి పోవడం, గెల పూర్తిగా బయటకు రాక పోవడం గమనిస్తే పొటాష్ దాతులో పంగా గమనించి (5 గ్రా/లీ) సల్పేట్ ఆఫ్ పొటాష్ ద్రావణం పిచికారి చేయాలి. లేతాకుల ఈ నెల వెంట తెలుపు చారలుండి ఎక్కువ కాలం లేక లేత రంగులో ఉంటే ఇనుపదాతులోపంగా భావించి లీటరు నీటికి 5 గ్రా అన్నభేది నిమ్మ ఉప్పనం 1 గ్రా కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. లేతాకులు తెలుపు, పసుపు రంగులో ఉండి ఎండి పోతుంటే జింకు ధాతులోపంగా గుర్తించి జింకు సల్ఫేట్ (2 గ్రా/లీ) ను 10 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.

**సస్యరక్షణ :**

**1. దుంప పుచ్చు :** నివారణకు మొక్కకు 25 గ్రా కార్బోఫ్యూంచ్ గుళికలు వాడాలి. నులి పురుగుల నివరణకు పెంచి నేలలో కిలియదున్నాలి. ఒక్కొక మొక్కకు 25.40 గ్రా కార్బొఫ్యూరాన్ గుళికలు దుంపలకు దగ్గరగా మట్టిలో వేసి నీరు పెట్టాలి. గెల వేశాక ఈ గుళికలు వాడరాదు సిగటోక ఆకు మచ్చ నివారణకు వర్షాకాల ప్రారంభంలో మాంకో జెబ్ లేదా కోరోథలోనిల్ (2.5 (గ్రా)/లీ) తర్వాత తెగులు వ్యాప్తిలో ఉన్నప్పుడు పొపికోన జోల్ లేదా ట్రైడిమార్ఫ (1 మీ.లీ/లీ) ద్రావణాన్ని ఆకులు తడిచేలా చల్లాలి.

రియాదుంప కుళ్ళు : తెల్ల చక్కెర కేళి, పెద్ద పచ్చ, పొటి పచ్చి అరటి రకాల్లో ఎకువగా వస్తుంది. నేలకు దగ్గరగా కాండం పై పగుళ్ళు ఏర్పడి, దుంపకుళ్ళి దుర్వాసన వస్తుంది. ఆకులు ఎండి మొక్క చనిపోతుంది. వైరస్ తెగుళ్ళు నివారణకు ఆరోగ్య వంతమైన విత్తన పిలకలు ఎంచుకొవాలి. పిలకలను శుద్ధి చేసి నాటాలి.

**జాగ్రతలో :**

- తోటలో ఎదుగుతున్న పిలకల్ని ఎప్పటికప్పుడు కోసివేయాలి. కాని దుంపలలో సహా త్రవ్వి తీసివేయరాదు.
- 6-8 నెలల వయసులో మొక్కల మొదళ్ళ వద్ద మట్టిని ఎగదోయాలి. కాని పెద్ద దిమ్మలు వేయరాదు.
- తోటలు త్రవ్వి తీసెటప్పుడు అరటి బొందలు, దుంపల్ని ముక్కలుగా చేసి నేలలో కలియదున్నాలి. భూసారం పెరుగుతుంది.
- పూర్తిగా విచ్చుకున్న గెలలపై 10-15 రోజుల వ్యవదిలో పొటాషియం సల్ఫేట్ (5 గ్రా/లీ) పిచికారి చేస్తే పండు పరిమాణము, నాణ్యత పెరుగుతుంది.
- కార్పి అరటి తోటలకు ఎరువుల (నత్రజని, పొటాష్)ను 20-25 శాతం తగ్గించి, 100-110 రోజుల్లో గా వేయడం పూర్తి చేయాలి.

## బొప్పాయి పండించుట

బొప్పాయి సాగుకు నేల 6.5-7 పి.హెచ్ ఉండాలి. నీరు నిలువని ఎర్ర, నల్ల గరప నేలలు అనుకూలం. తుపాన్లకు గురయ్యే ప్రాంతాలు మినహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోను సాగు చేయవచ్చును. దీని నుంచి తయారు చేసే పపైన్ ఎంజైమ్‌కు మంచి ఎగుమతి అవకాశాలున్నాయి. పచ్చా బొప్పాయి కాయలలో టూటి ఫ్రూటి తయారు చేస్తారు.

**రకాలు :** కో-1 నుంచి కో-7 రకాలున్నాయి. కో-2,5 రకాలు పపైన్ తయారికి అనుకూలం. సాలీనా ఒక మొక్క నుంచి 700-800 గ్రా ఎండు పపైన్ వస్తుంది. కో-4, కో-6 పొట్టిరకాలు. కో-1 కాయలు పెద్దవి, కో-3, 7-రకాలు తియ్యగా ఉంటాయి. పూసా రకాలలో డేలిషియన్, మెజిస్టి జాయింట్, డ్వార్ఫ్, నన్హ ముఖ్యమైనవి. డెలీషయన్, మెజిస్టిరకాలు ద్విజాతి (ఆడ, మగ) పుష్పాలు కలిగి ఉంటాయి. వీటిలో 100 గ్రా విత్తనంతో పెంచిన నారు ఎకరాకు సరిపోతుంది. డెలీషియస్ రకం అధిక దిగుబడి నిస్తుంది. పొట్టి రకాలు ఎక్కువ సాంద్రతతో నాటుకోవడానికి అనువైనవి. సన్‌రైజ్ సోల్, సూర్య, తైదాన్ రెడ్‌లేదీ (786) రకం పండ్లు ఆకర్షణియంగా, పెద్దవిగా, తీపిగా ఉండి ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. వీటిలో ఎకరాకు 20 గ్రా విత్తనం కావాలి.

**నాటడం :**

- మొదట నారు మడిలో గాని, పాలథీన్ సంచుల్లో పెంచి 45-60

రోజులు వయస్సులో 15-20 సెం.మీ. ఎత్తున్న మొక్కలను 1.8×1.8 మీ ఎడంగా పొలంలో నాటుకోవచ్చును.

- విత్తన శుద్ధి చేస్తే కుళ్ళు తెగులు ఆశించదు. ఒక్కో గతంలో 5 కి పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రా చొ॥న అజోస్పైరిల్లం, పాస్ఫో బాక్టిరియాలు వేసి కలిపి నింపాలి.
- పొట్టి రకాలను అధిక సాంద్రతతో 2560 మొక్కలు ఎకరాకు నాటాలి.
- సంవత్సరానికి 10 కిలోలు పశువుల ఎరువు, ప్రతి రెండు నెలలకొక సారి, 90 గ్రా యూరియా, 260 గ్రా సూపర్ ఫాస్ఫేట్, 140 గ్రా మ్యూరెట్ ఆఫ్ పొటాష్‌లను సంవత్సరానికి 6 దపాలుగా వేయాలి.
- మొక్కల్లో ప్రతి 20 ఆడ మొక్కలకు ఒక మొగ మొక్క ఉండేటట్లు చూడాలి.
- డ్రిప్ ద్వారా ఎరువులు అందిస్తే 13.56 గ్రా యూరియా+ 10.5 గ్రా మ్యూరెట్ ఆఫ్ పొటాష్‌లను వారం వ్యవధిలో 48 వారాలు ఇవ్వాలి.
- ఎకరాకు 35-40 ట దిగుబడి వస్తువంది. బొప్పాయిలో బొరాన్ లోపం వల్ల కాయల పెరుగుదల సమంగా ఉండక, ఉండలుగా ఉంటుంది. దీని నివరణకు పూత దశలో 0.3 శాతం బొరాక్స్ పిచికారి చేయాలి.

**సస్యరక్షణ :**

- కాండం మొదలు కుళ్ళుకు 1% బోర్డో మిశ్రమం లేదా అలియేట్ 2 గ్రా/లీ ద్రావణాన్ని కాండం పై పాదుల్లో చల్లాలి. పాదుల్లో నీరు నిలువకుండా చూడాలి.
- బూడిద తెగులుకు నీటిలో కరిగే గంధకం (3 గ్రా/లీ) లేదా కెరాథెన్ (1 మీ.లీ/లీ) లేదా హెక్సాకొన జోల్ (2 మీ.లీ/లీ) పిచికారి చేయాలి. ఆకుముడులో, రింగ్‌స్పాట్, మొజాయిక్ వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే రసం పీల్చే పురుగుల నివారణకు డైమిథోయేట్ / మిథైల్ డిమిటాన్/ పిప్రోనిల్ (2 మి.లీ/లీ) పిచికారి చేయాలి.
- పండు ఈగ నివారణకు లీటరు నీటికి ఒక మి.లీ. మిథైల్ యూజినాల్, 2 గ్రా, కార్బొప్యైరాన్ కలిపిన ఎరను అక్కడక్కడా పెట్టాలి.

### ఉసిరి

ఈ పంట ఆమ్ల, క్లార భూముల్లోను పెంచవచ్చును. బలవంత్ (ఎన్ఏ-10), (ఎన్ఏ-7), అమ్రిత (ఎన్-6), కాంచన్ (ఎన్ఏ-4), కృష్ణ (ఎన్ఏ-5), చిక్కియా, బిఎస్ఆర్-1, లక్ష్మి-52 రకాలతో పాటు ఎన్ఏ-8,9, ఆనంద్-1,2, ఫ్రాన్సిస్, బనారసి- రకాలను సాగుకు ఎంచుకోవచ్చు. వర్షా ధారణంగా 8×8, నీటి వసతి కింద 6×6 మీ ఎడంగా, జులై-సెప్టెంబరులో నాటాలి. నాటెటప్పుడు గుంతలో 15 కి. పశువుల ఎరువు, కిలో సూపర్ ఫాస్పెట్, 30 గ్రా ట్రై కోడెర్మా పొద కలపాలి. ఒకే రకం కాకుండా 2-3 రకాల మొక్కలు నాటడం మంచిది. నవంబరు - డిసెంబరులో కత్తి రింపులు చేయాలి. 8 ఎళ్ళ వరకు అంతర్ పంటలుగా ఔషధ, సుగంధ మొక్కలు, వేరుసెనగ, పెసర, అలసంద వేసుకోవచ్చు. ఎరువుల్ని 2 దపాలుగా జులైలో కొత్త చిగుర్లు వచ్చెటప్పుడు వేయాలి.

పశువుల ఎరువుతో పాటు ఏడాది చెట్టుకు 10+50+100 గ్రా చొప్పున నత్రజని+భాస్వరం+పోటాష్ నిచ్చె ఎరువులు వాడాలి. తర్వాత ప్రతి సంవత్సరం ఇంతే మోతాదులో ఈ ఎరువుల్ని పెంచుకుంటూ వేయాలి.

పదేళ్ల చెట్టుకి కిలో నత్రజని+అరకిలో భాస్వరం, + కిలో పోటాష్ నిచ్చె ఎరువులు వాడాలి. పండ్లు గచ్చకాయ దశలో ఉన్నప్పుడు యూరియా (10 గ్రా/లీ) లేదా పొటాషియం నైట్రెట్ (10 గ్రా/లీ) పిచికారి చేస్తే పండ్ల పరిమాణం పెరుగుతుంది. చెట్లు నాటాక మూడో సంవత్సరం నుంచి పంట తీసుకొవచ్చు. 5-6 సంవత్సరముల చెట్టు నుంచి 40-50 రిలెలు, పదేళ్ళ చెట్టు నుంచి 100-150 కిలోల దిగుబడి వస్తుంది. కాయలపై నల్ల మచ్చల నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రా/లీ) లేదా ఒక శాతం బోర్డో మిశ్రమం. చల్లాలి. కాయకుళ్లు నివారణకు బోరాక్స్ (10 గ్రా/లీ) లేదా ఉప్పు (20 గ్రా/లీ) ద్రావణములో ముంచి తీసి కాయల్ని నిల్వ చెయాలి. ■

## ఆరు బయటకెళ్ళకురా అయ్యా!

అర్జంటు పని ఉంది అయ్యా!
నే నారుబయటకెళ్తాను అయ్యా!

అర్జెంటు పని అయితే కొడుకా!
ఆరుబయటకాదురా కొడుకా!
నువ్వు మరుగుదొడ్డే వాడరా కొడుకా!

స్నేహితులతో వెళ్తాను అయ్యా!
సరదాగా కబుర్లాడుకుంటాను అయ్యా!

నువ్వు సరదాగా స్నేహితులతో కొడుకా!
గుడికెళ్ళు, బడికెళ్లు, ఆటపాటలకెళ్ళు కొడుకా!
నువ్వు మరుగుదొడ్డే వాడరా కొడుకా!

చెరువు గట్టుకెళ్తాను అయ్యా!
నే పోలాలెంట పోతాను అయ్యా!

నేలమ్మను, నింగమ్మను, గంగమ్మను కొడుకా!
చెడపకురా చెడేవు కొడుకా!
నువ్వు మరుగుదొడ్డే వాడరా కొడుకా!

అరు బయటకెళ్లనులే అయ్యా!
నే మరుగుదొడ్డే వాడతాను అయ్యా!

- మాధురి పిన్నింటి

**మనం భుజించే ఆహారాన్ని బట్టి కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. దీనికి కారణం భుజించిన ఆహారంలో తగినన్ని పోషకాలు లేకపోవడమే. శరీరం అలసినపుడు, నీరసంగా ఉన్నప్పుడు, నిస్సత్తువ అనిపించినపుడు బలవర్ధకమైన ఆహారం భుజిస్తే వెంటనే శక్తిని పొందే అవకాశం ఉంటుంది.**

పళ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబరు తదితర పోషకాలు అందిస్తాయి. మొక్కల నుండి లభించే వివిధ పదార్థాలలో ఫైటో కెమికల్స్ కూడా ఉంటాయి. శరీరంలోని వివిధ హార్మోన్లు, వ్యాధి నిరోధక వ్యవస్థల మధ్య సమతౌల్యాన్ని ఈ ఫైటో కెమికల్స్ పరిరక్షిస్తాయి.

పచ్చిమిర్చి, సిట్రస్ జాతి పళ్లు, వెల్లుల్లి, ద్రాక్ష, ఎల్లుల్లిపాయలు, బొప్పాయి, స్ట్రాబెర్రీ, టొమాటో, చిలగడ దుంపలు, సోయా ఉత్పత్తులు ఆలివ్ ఆయిల్, నేరేడు, క్యాబేజీ, క్యాలిఫ్లవర్, కొత్తమీర, మిరియాలు, మొదలైన వాటిలో ఈ ఫైటో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల పదార్థాలు క్రమం తప్పకుండా తీసుకునే వారిలో వృద్ధాప్యపు ఛాయలు తొందరగా రావు.

### గింజ పప్పులు

గింజ పప్పులు తరచుగా తినడం ఎంతో మంచిది. వీటిలో ఆక్సిడెంట్స్, విటమిన్లు, ఖనిజాలు బాగా ఉంటాయి. పిస్తా, అక్రోటు (వాల్‌నట్) వేరుశెనగ పప్పుల్లోని అసుతృప్త కొవ్వులు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. గింజ పప్పును మితంగానే తినాలి తప్ప మితిమీరి తినకూడదు. వారానికి వీటి వాడకం 30 గ్రాములకు మించకూడదు.

బాదం పప్పు రాత్రి పూట నీటిలో గాని, పాలలోగాని నానబెట్టి ఉదయం పరగడుపున తినాలి. అప్పుడు దానిని శరీరం బాగా గ్రహించ గల్గుతుంది. ఇందులో విటమిన్ -ఇ హెచ్చుగా ఉంటుంది. అందువల్ల మెదడు పనితీరు బేషుగ్గా ఉండడమేగాక, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. జీడిపప్పును వేయించి తినాలి. అప్పుడు సులువుగా జీర్ణం అవుతుంది. వీటిలో జింక్ ఉంటుంది. అందువల్ల వెంట్రుకలను ఆరోగ్యంగా ఉంచగల్గుతుంది. వేరు శెనగ పప్పులో ఒలియెక్ కొవ్వు ఉంటుంది. ఇది గుండెకు రక్షణగా ఉండి ఎటువంటి రోగం రాకుండా కాపాడుతుంది.

# సరియైన ఆహారాన్ని భుజించండి ! ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి !!

మీరు భుజించే ఆహారంలో వీటికి బాగా ప్రాముఖ్యత ఇవ్వాలి. మీ వ్యాధి నిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యంగా ఉంటారు.

### సంతులిత ఆహారం

ఆహారంలో తగిన పాళ్లలో మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు, లవణాలు ఉంటే 'సంతులిత ఆహారం' అవుతుంది.ఇటువంటి ఆహారం భుజించాలి.

పసుపు రంగులో ఉండే పళ్లు, పచ్చని తాజా ఆకుకూరల్లో ఉండే బీటాకెరోటిన్, పుల్లనిపళ్లల్లో ఉండే 'సి' విటమిను, శాఖా తైలాల్లో ఉండే 'ఇ' విటమిను, పాలలోని జింకు, పుట్ట గొడుగుల్లోని కాపర్, గింజ ధాన్యాలు, ఎండిన పళ్లల్లో ఉండే 'క్రోమియం' లాంటి పోషక



### యాంటీ ఆక్సిడెంట్

జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా వున్నాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని విశృంఖల కణాలను తుదముట్టించడానికి బాగా ఉపకరిస్తాయి.

మనశరీరంలో జరిగే జీవక్రియల మూలంగా కొన్ని విశృంఖల కణాలు కూడా పుట్టుకు వస్తాయి. ఇవి ఎప్పటికప్పుడు శరీరం నుండి బయటకు వెళ్లకపోయినా, వీటి మోతాదు మితిమీరినా ఆక్సిడేటివ్ స్ట్రేస్‌కు దారి తీస్తుంది. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, వాపు, క్యాన్సర్, వృద్ధాప్యం వంటివాటికి కారణమవుతుంది.

యాంటీ ఆక్సిడెంట్స్ ఈ విశృంఖల కణాలను నాశనం చేసి ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గేలా చేస్తాయి. అంటే ఇవి మనం రకరకాల జబ్బుల బారిన పడకుండా కాపాడుతాయి. అందువల్ల యాక్సిడెంట్స్ సమృద్ధిగా లభించే జీలకర్ర వంటి వాటిని క్రమం తప్పకుండా తినడం ఎంతో మంచిది.

ఎండ ఆహారం కాకపోవచ్చు. కాని మన శరీరాన్ని ఎండ తాకితే శరీరం 'డి' విటమిన్‌ను ఉత్పత్తి చేసుకోగల్గుతుంది. మన శరీరంలో విటమిన్ 'డి' సరియైన మోతాదులో లేకపోతే ఆహారంలోని కాల్షియంను శరీరం సరిగా గ్రహించలేదు. అందువల్ల తప్పనిసరిగా అనుదినం కొంత సమయం శరీరానికి ఎండ తగిలేటట్లు చూసుకోవాలి.

# 2014 జనవరి / ఫిబ్రవరిలో ప్రత్యేక గ్రామ సభ సమావేశం

- 2014, జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రజల ఆర్థిక అభివృద్ధికి సంబంధించి వివిధ కార్యక్రమాలపై ప్రత్యేక గ్రామసభ సమావేశాలను నిర్వహించాలని అన్ని గ్రామ పంచాయితీలను కోరడమైనది.
- ఈ సమావేశాలలో వ్యవసాయం, ఉద్యానవనాలు, డైరీ, మత్స్యశాఖ, నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్, మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్, వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు ఫండ్, వాటర్ షెడ్, సాయిల్ కన్జర్వేషన్, నీటిపారుదల, విద్యుదీకరణ, చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఫుడ్ ప్రాసెసింగ్, చిన్న మరియు సూక్ష్మ తరహా పరిశ్రమలు, వగైరా యొక్క కార్యక్రమాల అధికారిక ఇన్‌ఛార్జ్ హాజరు కావాలి.
- అన్ని గ్రామసభ సమావేశాలలో పాల్గొనటానికి వీలుగా పై కార్యక్రమాల సమావేశాల తేదీల కోసం జిల్లా మరియు బ్లాక్ స్థాయి అధికారులు నిర్వహిస్తారు. ఈ సమావేశాలలో అన్ని శాఖల అధికారిక ఇన్‌ఛార్జీలు హాజరు కావాలి. ఎందువలనంటే ఇది వారి పనుల అభివృద్ధిని పెంపొందించటానికి మరియు మరింత ప్రతిభావంతంగా కార్యక్రమాల తయారీ ప్రతిబింబించటం ద్వారా వారిలో పారదర్శకతను కూడా పెంపొందించవచ్చు.
- బ్లాక్ / జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు పాల్గొనటం గురించి, ప్రత్యేకంగా సహకారం లేని ఏదైనా సందర్భాల గురించి గ్రామ పంచాయితీలు రిపోర్టు చేయాలని కోరారు.

### సోయా గింజలు

☆ సోయా గింజలను కందిపప్పుకు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. కందిపప్పు కన్నా బాగా చౌకగా లభిస్తుంది. సోయా పోషకాల సమాహారం. అందుకే దీనిని తినడం వల్ల అది శరీరానికి కొన్ని జబ్బులు రాకుండా కాపాడగల్గుతుంది.

☆ సోయాను మాంసకృత్తులు ఆహారంగా పరిగణించవచ్చు.

☆ సులువుగా జీర్ణమవుతుంది అన్ని వయసులవారు దీనిని ఆహారంగా తీసుకోవచ్చు.

☆ సోయా తినడం వల్ల శరీరానికి అవసరమైన అమినో ఆమ్లాలు, లైసీన్‌లు సమకూరుతాయి. దీనిలో కొలెస్ట్రాల్, లాక్టోస్ ఉండవు. దీనిలో పీచు అధికంగా ఉంటుంది.

☆ సోయా భుజించడం వలన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయి అదుపులో ఉంటుంది. ఆడవారికి మెనోపాజ్ లక్షణాలు తగ్గుతాయి.

☆ క్యాన్సర్, గుండె జబ్బులు, ఆస్టియో పోరోసిస్ వంటి సమస్యలు తలెత్త కుండా సోయా కాపాడగల్గుతుంది. తక్కువ కెలరీలలో లభించే సోయాను భుజించడం వలన శరీరానికి అధిక బరువు ఉండదు.

☆ శరీరానికి హాని కల్గించే ఫ్రీరాడికల్స్‌ను సోయాలోని యాంటీ అక్సిడెంట్స్ నియంత్రిస్తాయి. ఫలితంగా వయసు సంబంధిత జబ్బులు గాని, వార్ధక్యపు ఛాయలు గాని దరిచేరవు.

☆ హైపోథైరాయిడిజం గలవారు దీనిని వాడకూడదు.

### వృద్ధుల విషయంలో....

వయసు పెరుగుతుంటే శరీరంలోని జీవ ప్రక్రియల చురుకుదనంలో మార్పులు సంభవిస్తాయి. తీసుకునే ఆహారం క్రమంగా పరిమాణ పరంగా తగ్గుతుంది. తగిన పోషకాలు గల ఆహారం తీసుకుంటే వయసు పెరుగుతున్నా ఆరోగ్యం బాగానే ఉంటుంది.

శరీరంలోని జీర్ణకోశంలోని స్రావాలు తగ్గుతాయి. అందువల్ల భుజించిన పోషక పదార్థాలను జీర్ణం చేసుకునే శక్తి తగ్గుతుంది. అంతేకాదు వయసుపెరుగుతుంటే శరీరానికి ఎదురయ్యే రోగాలను ఎదుర్కోగల శక్తి శరీరానికి తగ్గుతుంది.

స్త్రీల విషయంలో 40-45 ఏళ్ల తరువాత ఈ స్ట్రోజన్ ఉత్పత్తి నిలిచిపోతుంది. దానితో రుతుస్రావం ఆగిపోతుంది. ఆస్టియో పోరాసిస్‌తో ఎముకలు అరిగి బలహీనం అవ్వడంతో అవి విరిగే ప్రమాదం ఉంటుంది.

పని చేసేశక్తి తగ్గడం వల్ల బరువు పెరుగుతుంది. ఆకలి తగ్గుతుంది. కళ్ళు కనబడక, పళ్ళు సరిగా లేక, మందుల ప్రభావం వల్ల నాలుక రుచి తగ్గి సరిగా మింగుడు పడక తినాలనే కోరిక తగ్గుతుంది.

ఇటువంటి వారు గోధుమలు, పప్పుదినుసులు, ఆకుకూరలు, పాలు, పెరుగు, పళ్ళు తీసుకుంటే పోషకాల సమస్య ఉండదు. కాల్షియం, విటమిను సి, డి లు ఇవ్వడం వలన ఎముకలు బలంగా ఉంటాయి.


ఐరన్, ఫోలిక్ ఆమ్లాలు రక్తంలో హిమోగ్లోబిన్‌ను పెంచి రక్త హీనత రాకుండా నివారిస్తాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సెలీనియం, విటమిన్లు ఎ,సి,ఇ, లు శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను ఎదుర్కొని అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతాయి. నిమ్మజాతి పళ్లు తినడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సూక్ష్మపోషకాలు దేహంలో జీవక్రియను మందగించకుండా చేస్తాయి.

**పీచు పదార్థాలు** : బియ్యం, గోధుమల పై నుండే పొట్టులో పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.

**ద్రవపదార్థాలు** : మూడులీటర్ల వరకు నీటిని, పళ్ల రసాల వంటి వాటిని సేవించాలి అనుదినం. దీని వల్ల శరీరంలో నీటి పరిమాణం సజావుగా ఉంటుంది. మూత్రం బాగా వస్తుంది.

ప్రతి వ్యక్తికి వారివారి అయిష్టా ఇష్టాలు, రుచులు దృష్టిలో ఉంచుకుని మంచి ఆహారం ఇవ్వాలి. ఒక విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఆహారం తీసుకునే విషయంలో కొంచెం ప్రణాళికా బద్ధంగా ఉంటే ఆరోగ్యంగా జీవించడం సులువు అవుతుంది.

*- సి.వి.సర్వేశ్వర శర్మ, విశ్రాంత లెక్చరర్*



# శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి జవహార్ లాల్ నెహ్రూ చేసిన సేవలు

**భారత దేశం గ్రామాలలో నివసిస్తుంది. కాని మన సంప్రదాయక జీవన విధానంను ఆధునిక సాంకేతిక శాస్త్ర అభివృద్ధికి మార్చి వేసింది. ప్రతి మనిషి జీవితంను సెల్‌పోన్, టెలివిజన్, కంప్యూటర్ పూర్తిగా మార్చింది. ఆ శాస్త్ర రంగం అందించిన వస్తువులు విద్యుత్ సరఫరాచే జోడించడం వలన మనిషి జీవితం వాటికి ముడిపడింది. ఆ స్థితి భారత దేశానికి అందించిన వారు మన ప్రధమ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ అంటే అతిశయోక్తి కాదేమో !**

పండిట్ నెహ్రూ ప్రధానిగా దేశాభివృద్ధి మూలాలకు బీజం నాటారు. అవి నేడు మనకు ఫలితాలను అందించుతున్నాయి. 1949 లోనే నెహ్రూ పంజాబ్‌లోని సట్లేజ్ నదిపై భాక్ర్యానంగల్ డామ్ నిర్మాణాన్ని ప్రారంభించినాడు "ఈ పెద్ద భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులే మన ఆధునిక దేవాలయాలు. ఆ దేవాయాలను ప్రజల అవసరాలకు అంకితం చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు". అదే ఉద్యేశ్యతో 1950 కౌన్సిర్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రణాళికా బద్ధమైన నిధులను కేటాయించడం జరిగింది. అదే నేడు విస్తరించి దేశవ్యాప్తంగా శాస్త్రీయ, పారీశ్రామిక రంగంలో పరిశోధనలు జరిపి దేశానికి కావలసిన యువ శాస్త్ర వేత్తలను తయారు చేస్తుంది. ఆనాటి నెహ్రౌ దూర దృష్టి భారతదేశంను ఒక ఉన్నత శాస్త్ర రంగాలలో మానవాభివృద్ధిలో ముందుచింది.

ఆ ఉత్తైజంతోనే దేశ వ్యాప్తంగా ఆధునిక ప్రయోగశాలలను స్థాపించడం జరిగింది. ఆకోవకు చెందినవే మన సికింద్రాబాద్‌లో జాతీయ పోష్టికాహార సంస్థ (ఎన్ఐఎన్) ఇండియన్ ఇన్‌స్టుట్ ఆఫ్ కెమికల్ టెక్నిలజీ. ఇటువంటి సంస్థలను స్థాపించి దేశంలో పారీశ్రామిక రంగఅభివృద్ధికి కావలసిన పరిజ్ఞానాన్ని అందించడం ప్రధాన నెహ్రూ కాలంలోనే జరిగింది.

నెహ్రూ యొక్క శాస్త్రీయ భావనలు మనదేశ మనుగడకు పునాదులు వేశాయి. ఆయన పశ్చిమ దేశాల పరిజ్ఞానం, లౌకిక తత్వం, ధైరదృష్టి మన దేశానికి దిశ, దశను నిర్ధేశించాయని చెప్ప వచ్చును. 1953లోనే భారీ నీటి పారుదల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి ప్రణాళికలోనే నాగార్జున సాగర్ కాలువ ప్రాజెక్టును రూ.350 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దానితో మన దేశంలో జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధికి నెహ్రూ విజన్ ఎంతగా తోడ్పడిందో ఆయన కాలంలో నెలకొల్పిన పారీశ్రామిక విధానాన్ని పరిశీలించితే మనకు వెల్లడౌతుంది.

పండిట్ నెహ్రూ లౌకిక తత్వం మనదేశానికి శ్రీరామరక్ష అయిందని చెప్పవచ్చును. నేడు ఉత్తర ప్రదేశ్‌లో నున్న బాబ్రీ మసీదుకు తాళాలు వేయించి ఏ విధమైన గొడవలు చెలరేగకుండ మత విదేషాలు రాకుండా చేయగలిగారు. కాని దానిని 1986లో తెరవడం వివాద స్పదంగామారి. మన చరిత్రగ మనాన్నే మార్చి వేసింది.

నెహ్రూ 1949 లో భారత దేశంలో కరువు పరిస్థితిలు నెల కొనినపుడు జవహార్ లాల్ నెహ్రూ అమెరికా సంయుక్త రాష్ట్రానికి వెళ్ళి "ఆహార సహాయం"ను (Food Aid) అర్ధించారు. కాని అమెరికా మనదేశానికి సహాయానికి నిరాకరించింది. దానితో సోవియట్ రష్యా మనకు ఆహార ధాన్యాలు సరఫరా చేసేందుకు అంగీకరించింది. ఆ నిస్సాహయస్థితి నుండి భారత్‌ను బయట పడేసెందుకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్‌ను (ఐసిఎఆర్) స్థాపించి ఆహారధాన్యాల ఉత్పత్తి కొరతను అధిగమించెందుకు ప్రణాళికలను ఆమోదింప చేశారు.

పండిట్ నెహ్రూ యొక్క ప్రణాళిక బద్ధమైన వ్యూహం మన దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపించడానికి కారణం మన పంచవర్ష ప్రణాళికలే ముఖ్య కారణం. మన ఆర్ధిక వ్యవస్థకు జవ సత్వాలు కలుగవలెనంటే ప్రణాళిక బద్ధమైన వ్యూహంతో అభివృద్ధిని సాధించాలని నెహ్రూ మన దేశంలో మిశ్రమ ఆర్ధిక వ్యవస్థకు అంకురార్పణ చేశారు. అంటే ప్రభుత్వ పరంగా టార్గెట్స్‌ను నిర్ణయించుకొని ప్రభుత్వ రంగ వ్యవస్థల ద్వారా అభివృద్ధికి దోహదపడుతూనే ప్రవేటు రంగంలో పరిశ్రమాలను ప్రోత్సహించడం జరిగింది.

అందుకు అవసరమైన పారీశ్రామిక విధానంను నెహ్రూ రూపొందించి అమలు చేయడం జరిగింది. నెహ్రౌ ప్రధానిగా దాదాపు 16 సంవత్సరాలు ఈ దేశానికి డైరెక్షన్ ఇస్తూ మన సంప్రదాయ, కట్టుబాట్ల సమాజిక వ్యవస్థను నిరుత్సాహ పరచకుండానే ఆధునికతను శాస్త్రీయ ధృక్పధంను ప్రోత్సహించడం చేశారు.

పండిట్ నెహ్రూ యొక్క విశాల ధృక్పధం మన దేశ వెనుక బాటు తనంను రూపు మాపుటకు ఎన్నో విధాలుగా తొడ్పడింది. నేటి సంస్థలన్ని కూడ నెహ్రూ కాలంలోనే స్థాపించబడి దినదిన ప్రవర్ధమానం చెందాయి.

నెహ్రూ తన దూరదృష్టి ద్వారా పంటల వ్యూహం, గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల పాలనకు ఎనలేని సేవలను అందించారు. మన గ్రామాలు స్వయం సమృద్ధికి నిలయాలు వాటిని ప్రేరేపించి అభివృద్ధి పరచేందుకు కమ్యూనిటీ డవలప్‌మెంట్ కార్యక్రమంను 1951 లోను ప్రారంభిచారు. అదే నేటి పంచాయతీ వ్యవస్థకు మూలం. శాస్త్రీయ ధృక్పధంను అభివృద్ధి పరచేందుకు నెహ్రౌ విదేశీ శాస్త్రవేత్తలను ఆహ్వానించి ప్రోత్సహించారు.

అందులో ఆహార స్వయం సమృద్ధికి కృషి చేసిన నార్మన్ బోర్లాగ్ (జర్మన్) ఒకరు. ఆర్ధిక జనాభా తీరును పరిశీలించిన గాల్ బ్రెయిత్ (ఇంగ్లాండ్)లున్నారు. అణువిద్యుత్ రంగంను ప్రోత్సహించేందుకు 1959 లోనే భారత్ అణు ఇంధన సంస్థను స్థాపించి భాభా, సేత్నా, సారాభాయి తదితర శాస్త్ర వేత్తలను ప్రోత్సహించారు.

ఆయన యొక్క దూరదృష్టి మన దేశం ప్రపంచ పటంలో సమున్నత స్థానంను పొందేందుకు ఎంతగానో తోడ్పడింది. అందుకే ఆయన బాలురును రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్యారంగాన్ని ఎంతగానో ప్రోత్సహించారు. నెహ్రౌకు జేజేలు పలుకనివారుండరేమో అంటే అంతిశయోక్తి కాదేమో !

**- డాక్టర్ కె. ఆసయ్య ఐఎఎస్**

**భారతదేశం ఎన్నికలు ప్రపంచ ప్రజాసామ్యం వ్యవస్థలో మంచి గుర్తింపును తెచ్చింది. అమెరికా, స్విట్జర్లాండ్ తరువాత క్రమబద్ధంగా ఎన్నికలు నిర్వహించి భారత దేశం ఎన్నో ప్రజస్వామ్య దేశాలకు తలమానికగా ఉంది. సామాన్యుని తో ఏతేడా లేకుండా అందరికి ఓటు కల్పించిన దేశం భారత దేశమే. ప్రత్యేక్ష ప్రజాస్వామిక దేశమైన స్విట్జర్లాండ్ లో మహిళలకు నేటికి ఓటు హక్కు ఇవ్వలేదు. కాని**



# సమాచార హక్కు అమలు ఓటు హక్కు వినియోగంకు ఊపునిచ్చింది

**మనదేశంలో పేద - ధనిక, విద్యాధికుడు - నిరక్షరాస్యుడు, లింగబేధం అనే తేడా లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించబడింది. అంటే మన ఓటర్లు ప్రజాస్వామ్యబద్ధంగా దేశంలో జరిగే ప్రతి ఎన్నికలలో పాల్గొనే అవకాశంను కలిగి ఉన్నారు.**

ఇందుకు నిదర్శనం మనం గత 65 సంవత్సరాలుగా క్రింది గ్రామ పంచాయితీ సర్పంచుల నుండి దేశ పార్లమెంటు ఎన్నికలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకొంటు ప్రపంచ దేశాలలో ముందున్నా మనేది నిర్వివివాదాంశం మన దేశంలో ఓటర్ల సంఖ్య ప్రపంచ దేశాలలో ఓటర్ల సంఖ్యలో ప్రధమ స్థానం కలిగి ఉంది. అంటే 24-01-2014కి 81 కోట్ల మంది ఓటర్లున్నారు.

మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిర్వహణలలో పేరేన్నికగన్నది. ఓటర్లును నమోదు చేయడం, ఓటింగ్‌కు మిషన్స్ ఉపయోగించడం, ఓటర్లకు ఓటు కార్డులను, జారీ చేయడం దేశం లోనే ముందుంది. జనవరి 25న ఓటరు దినంను నిర్వహించుకొన్నాం. ఈ సందర్భంగా మన రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 15.01.2013 నాటికి 5,61,43,670 నమోదయారు. ఆనాటి నుండి నేటి వారకు 24.01.2014 నాటికి వీరి సంఖ్య 6,24,06,061 అయ్యారు. అంటే కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 33,64,554 మంది ఓటర్లును నమోదయ్యానట్లు ఎన్నికల కమీషన్ తన ప్రకటనలో వివరించింది. అదే విధంగా రాష్ట్ర ఎన్నికలు కమీషన్ తన ప్రకటనలలో, చేపట్టిన చర్యలతో కొత్తగా ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకొన్నారు. ఇందుకు తోడ్పడిన అంశాలలో సమాచార హక్కు వలన ఎన్నో విషయాలు సాధారణ పౌరులు తెలుసుకొనడం జరిగింది. తమకు సమాచారం అందజేయవలసిన దిగా సమాచార కమీషన్‌కు వెళ్ళడం వలన వారు తమ హక్కులను ఏవిధంగా వినియోగించుకోవాలనే అంశాలను తెలుసుకొన్నారని ఎందరోతెలిపారు. రేషన్ కార్డు రావాలన్నా, ఆధార్‌కార్డు కావాలన్నా వీరు సమాచార కమీషన్ కూడా తమ ఆర్‌టిఐ ద్వారా వెళుతున్నారు. ఈ నేపథ్యంలో సాదారణ పౌరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, మరి ముఖ్యంగా గ్రామీణులు తమ ఓటు హక్కును ఒకసారి వేసే 5 సం॥రాలు వేచి ఉండాలని తమకు సహాయపడే అభ్యర్థులను ఎన్నుకొనవలెనని, త్రాగుడుకు ఓటు హక్కును అమ్ముకోరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అవగాహనవలన ఎంతో మంది లాభ పడుతూ తమ హక్కులను ఉపయోగించుకొనేందుకు ముందుకు వస్తున్నారు. ఇదే నడవడికతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోంటారని ఆశించుదాం

- సి.ఎం.పి

పెరుగుతున్న జనాభా ఒకవైపు, తరుగుతున్న సహజ వనరులు మరోవైపు, ఇలాంటి పరిస్థితుల్లో ఆహార భద్రతను కల్పించాలంటే ప్రస్తుతం ఉన్న సగటు ఉత్పాదకతను అధికం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మన దేశంలో వరి ప్రధాన ఆహార పంట, ప్రస్తుత పరిస్థితులు అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలు రైతులకు అందుబాటులో ఉన్నాయి. దీనికి



# వ్యవసాయ శాఖ రైతు స్థాయిలో వరి విత్తనోత్పత్తి

**తోడు వరి విత్తనోత్పత్తి, ఉత్పాదకతలను ప్రభావితం చేసే ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని దాని ద్వారా దిగుబడులను పెంచుకోవాలి.**

వరి దిగుబడిని ప్రభావితం చేసే వివిధ అంశాల్లో మొదటిది నాణ్యమైన విత్తనాన్ని ఉపయోగించడం, నాణ్యమైన విత్తనం అంటే కనీస నాణ్యతాప్రమాణాలను అనుసరించి, అధిక జన్యు స్వచ్ఛత, అధిక మొలక శాతం కలిగి, అతి తక్కువ జడ పదార్థం, తక్కువ సంఖ్యలో కలుపు, ఇతర పంటల విత్తనాలను కలిగి తెగుళ్ళ బారిన పడనటు వంటి విత్తనం.

### రైతు స్థాయిలో విత్తనోత్పతి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 44 లక్షల హెక్టార్ల వరి విస్తీర్ణానికి సరిపడు విత్తనాన్ని ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ గాని, వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన స్యాల గాని లేదా ప్రైవేటు విత్తన సంస్థలు గాని సరఫరా చేయలేవు. కావున రైతులు తమ పొలంలోనే విత్తనోత్పత్తి చేసుకోవలసిన అవసరం ఉంది.

వరి స్వపరాగ సంపర్క యొక్క ప్రస్తుతం రైతుల పొలాల్లో సాగులో ఉన్న వన్నీ రకాలే. కావున రైతులు ఒకసారి ధృవీకరించబడిన విత్తనం కొనుగోలు చేసి రైతులస్థాయిలోనే తక్కువ ఖర్చుతో నాణ్యమైన విత్తనాన్ని తయారు చేసుకొని తమ అవసరాలకు ఉపయోగించు కోవచ్చును.

సాధారణంగా ఒకే విత్తానాన్ని కొంత కాలం సాగు చేసిన తర్వాత వరి వంగడం దిగుబడి తగ్గుతుందనే అపోహ రైతుల్లో ఉంది. కాని దీనికి ముఖ్య కారణం విత్తనములో కల్తి జరిగి జన్యు స్వచ్ఛత తగ్గడం, జన్యు స్వచ్ఛత అనేది ఇతర రకాలలో కల్తి జరగడం వల్ల, పరోపరాగ సంపర్కం వల్ల, స్వల్ప జన్యు పరమైన మార్పులు, యాంత్రిక కల్తీ వల్ల ఆశించే తెగుళ్ళ ప్రభావం వల్ల జరుగుతుంది. కాబట్టి విత్తనాన్ని కల్తీలను నివారించి, జన్యు స్వచ్ఛతను కాపాడటం ద్వారా నాణ్యమైన విత్తనాన్ని పొందుటకు కొన్ని మెళకువలు పాటించాలి.

### నాణ్యమైన విత్తనం కొరకు పాటించాల్సిన మెళకువలు

- సార్వా, దాళ్వానీ వాతావరణ పరిస్థితులకు కాలపరిమితిని బట్టి అనువైన రకాలను సాగు చేయాలి. ఆ విధంగా చేస్తే రకాల్లో లక్షణాలు ప్రస్ఫుటంగా వ్యక్తికరింపబడతాయి.
- విత్తనోత్పత్తి సారవంతమైన, మంచి నీటి వసతి ఉన్న పొలాల్లోనే చేపట్టాలి. లేనిచో విత్తన నాణ్యత దెబ్బతినే అవకాశముంది.
- విత్తనోత్పత్తి అంతకు ముందు పంట కాలంలో అదేరకం వేసిన పొలంలో లేదా వేరే పంట వేసిన పొలంలో సాగు చేయడం వల్ల, స్వయం ఉత్పత్తి మొలకల వల్ల కల్తీ జరుగకుండా జాగ్రత పడవచ్చును.
- విత్తనోత్పత్తి చేసే పొలం చుట్టూ అదే పంటకి చెందిన వేరేరకం

ఉంటే కనీసం 3 మీటర్ల ఏర్పాటు దూరం/అంతర దూరం పాటించాలి.

- నారు మడిని పోసేటప్పుడు నేలను బాగా దున్ని, కలుపు లేకుండా చేసి, నారు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.
- నారు మడిలో పశువుల ఎరువు, పచ్చిరొట్టె పైర్లు పెంచి భూమిలో కలియదున్నాలి. దుక్కిలో సిఫారసు చేసిన నత్రజనిలో సగభాగం, మొత్తం బాస్వరం, పొటాష్‌లను వేసిన తర్వాత రెండో భాగం నత్రజనిని విత్తన 12-15 రోజుల మధ్యపై పాటుగా వేయాలి.
- నాట్లు వేసేటప్పుడు 25-30 రోజుల వయస్సుగల నారును, రకాల పరిమితిని బట్ట నాటాలి.
- కుదురుకు 2-3 మొక్కల చొపున పై పై నాటాలి. దీర్ఘ కాలిక రకాలైతే చ.మీకి 33 కుదుర్లు, స్వల్పకాలిక రకాలైతే కుదుర్లు ఉందేలా చూడాలి.
- ప్రతి 2 మీ, ఊడ్పుకి 20 సెం.మీ కాలి బాటలు వేయాలి. దీని వల్ల మొక్కలకు గాలి, వెలుతురు బాగా తగిలి, దోమ ఉదృతి తగ్గుతుంది.
- పైరునాటిన 40 రోజుల వరకు, పొలంలో కలుపు లేకుండా చూడాలి.
- కలుపు నివారణకు నాటిన 3-5 రోజుల వ్యవదిలో ప్రిటాలాక్లోర్ 500 మి.లీ లేదా ఆక్సడయార్జిల్ 35 గ్రా ఎకరానికి 20 కిలోల ఇసుకలో కలిపి పొలమంతా సమానంగా చల్లాలి. కలుపు మందు వేసేటప్పుడు పలుచగా నీరుండాలి. కలుపు మందు వేసిన తర్వాత 2-3 రోజుల వరకు నాటిన చేలో నిలగట్టాలి.
- భూసార పరీక్ష ననుసరించి, సిఫార్సు మేరకు ఎరువులు వేయాలి. భాస్వరంగాని, భాస్వరం కలిగిన కాంప్లెక్సు ఎరువులు గాని పై పాటుగా వేయరాదు.
- విత్తన పంటకు మామూలు వాణిజ్య పంటవలె నీటి యాజమాన్యం పాటించాలి. కీలక దశలైన అంకురం ఏర్పాడుట, పూతదశ, గింజ పాలు పోసుకు గింజ గట్టి పడి దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి. ఈ దశలో పైరు నీటి ఎద్దడికి గురైతే దిగుబడిలో పాటు విత్తన నాణ్యత లోపిస్తుంది.

## కేళీల ఏరివేత

విత్తనోత్పత్తిలో ప్రధాన అంశం పంటలో కాళీలను తీయుట. ఈ కేళీలు ఏరివేత ముఖ్యంగా 3 దశల్లో చేపట్టాలి.

- పైరు దుబ్బు చేసే సమయం.
- పూత దశ
- గింజపట్టినప్పుడు (వరి కోతకు ముందు)

**1. దుబ్బు చేసే సమయం :**

మనం సాగు చేసిన రకం భౌతిక లక్షణాలను బట్టి అంటే పైరు



ఎత్తు, ఆకురంగు, దుబ్బు చేసే గుణం మొదలగు లక్షణాలకు భిన్నంగా, పొట్టిగా లేదా పొడుగుగా, ఆకురంగులో మార్పు ఇతరత్రా భౌతికంగా వేరుగా ఉండే మొక్కలను పూర్తిగా వేర్లతో సహాతీసివేయాలి.

**2. పూత దశ :**

ఈ సమయంలో ముందుగా పూతకు వచ్చినవి లేదా అలస్యంగా పూతకు వచ్చేవి, పోటాకు అమరికలో వ్యత్యాసాలున్న మొక్కలు పూర్తిగా తీసివేయాలి.

**3. గింజ గట్టి పడే దశ :**

వెన్ను లక్షణాలు గింజరంగు, ఆకారం, పరిమాణం మొదలగు లక్షణాల్లో తేడా ఉన్న మొక్కలను సమూలంగా తీసివేయాలి.

### ధృవీకరణ వరి విత్తన నాణ్యతా ప్రమాణాలు (శాతల్లో)

- జన్యు స్వచ్ఛత - 98
- భౌతిక స్వచ్ఛత - 98
- జడ పదార్థం - 2
- మొలక శాతం - 80
- తేమ శాతం - 13
- ఇతర పంటలు లేదా రకాల విత్తనాలు - 20 గింజల్లో/కిలో
- పై పొట్టు లేని గింజలు - 2

### విత్తనం విలువలో తీసుకోవలసిన జాగ్రతలు

- వరి కోత కోసినప్పుడొ, నూర్పిడి సమయాల్లో యాంత్రిక కల్తీ అనగా యంత్రాల ద్వారా గాని మనషుల ద్వారా గాని, పనిముట్ల ద్వారా గాని ఇతర రకాల గింజలు కలువకుండా జాగ్రత వహించాలి. నూర్పిడి యంత్రాల ద్వారా విత్తన కల్తీ జరుగుతుంది. కావున ఏలాంటి పరిస్థితులలోను. విత్తానొత్పత్తి. చేలల్లో యంత్రాలను వాడరాదు.
- విత్తనాన్ని ఎండబెట్టటప్పుడు తేమ శాతం 13 శాతం చెరుకునే వరకు బాగా ఎండలో ఎండ బెట్టాలి. కల్లా యంత్రిక కల్తీ లేకుండా చూడాలి.
- విత్తన నిల్వకు బాగా శుభ్రం చేసిన గోనేసంచులను లేదా కొత్త సంచులను మాత్రమే ఉపయోగించాలి. అలాగే నిల్వ చేసేటప్పుడు అధిక తేమ శాతం, అధిక ఉష్ణోగ్రతకు గురికాని గాలి, వెలుతురు బాగా తగిలే ప్రదేశాల్లో నిల్వ చేయాలి.
- విత్తనాన్ని గాదేల్లో, పాతరల్లో గాని లేదా ఎరువుల సంచుల్లో గాని నిల్వ ఉంచరాదు. విత్తనాన్ని నిల్వ ఉంచిన చోట ఎరువులను గాని, పురుగు మందులను గాని ఉంచకూడదు.

విత్తనోత్పత్తి గ్రామస్థాయిలో లేదా ఒకరైతు సహకార సంస్థ స్థాయిలో చేసేటప్పుడు, ఒక ప్రాంత రైతులందరూ తమకు కావలసిన విత్తనాన్ని ముఖ్యంగా ఒకే రకానికి చెందినదై ఉండే విత్తనాన్ని ఉత్పత్తి చేయడం మంచిది.

ఈ విధంగా మెళకువలు పాటిస్తే పైన వివరించిన లక్షణాలు గల నాణ్యమైన విత్తనాన్ని రైతులు తమతమ పొలాల్లో తామే స్వయంగా తయారు చేసుకొని, విత్తనాలు ఖర్చు తగ్గించుకోవడమే కాక, కల్తీ విత్తనాల బారిన పడకుండా తమను తాము రక్షించుకొని, అధిక దిగుబడులను సాధించగలరనడంలో ఏటాంటి సందేహం లేదు.

**1. లేత నారు నాటడం :**

8-12 రోజుల వయస్సు గల రెండు ఆకుల నారును మాత్రమే నాటాలి. దీని వలన అధిక సంఖ్యలో పిలకలు వేస్తాయి.

**2. జాగ్రతగా నాటడం :**

నారుమడి నుండి మొక్కని జాగ్రతగా, వేరు, బురద, గింజలలో సహా తీసి పొలంలోపై పైన నొక్కి పెట్టాలి. లోతుగా నాటకూడదు. దీని వలన పీకేటప్పుడు సహజంగా ఉండే తీవ్రమైన వత్తిడికి గురి కాకుండా బ్రతికి, త్వరగా పెరిగి అధిక సంఖ్యలో పిలకలు చేస్తుంది.

**3. దూర దూరంగా నాటటం :**

మొక్కకు మొక్కకు, చాలుకు చాలుకు మధ్య 25 సె.మి., దూరం ఉండేటట్లు నాటాలి. భూసారం ఎక్కువగా ఉండే భూముల్లో ఇంకా ఎడంగా కూడా నాటుకోవచ్చు.

**4. కలుపు నివారణ :**

పొలంలో నీరు నిలువ కుండా చూస్తాం. కాబట్టి కలుపు సమస్య ఎక్కువ కలుపు నివారణకు వీడర్‌తో నాటిన 10 రోజులకు ఒక సారి, ఆ తర్వాత 10 రోజుల వ్యవధిలో 10 రోజుల మరో మూడు సార్లు నేలను కదిలిస్తే, కలుపు మొక్క నేలలో కలిసిపోతాయి.

**5. నీటి యాజమాన్యం :**

నీటి యాజమాన్యం చాలా జాగ్రతగా చేపట్టాలి. పొలం తడిగా ఉండాలి, గాని నీరు నిలువ కూడదు. నీరు ఎక్కువైతే బయటకు పోవటానికి వీలుగా ప్రతి 2 మీటర్లుకి ఒక కాలువ ఏర్పాటు చేయాలి. మధ్యమధ్యలో పొలం ఆరితే నీరు పెడుతుండాలి. దాంతో వేర్లు ఆరోగ్యంగా వృద్ధి చెందుతాయి.

**6. సేంద్రియ ఎరువులు :**

సేంద్రియ ఎరువులు బాగా వాడి భూసారాం పెంచాలి. ప్రస్తుత పరిస్థితులో రసాయనిక ఎరువులు కూడా పైరుకు తొలిదశలో వాడవచ్చు. కాని ముందు ముందు సేంద్రియ ఎరువులు వాడి, రసాయనికి ఎరువులు వాడకం తగ్గించాలి.

# ఆదిమానవులకు నకళ్ళుగా మారిన చెంచుల జీవితం



**నాగరిక ప్రపంచానికి సుదూరంగా జీవిస్తూ అభివృద్ధికి నోచుకోని చెంచుల జీవితం వ్యధాభరితం సాటి మనిషి ఆకాశంలో విహంగంలా, నీటిలో చేపలా చివరకు ఆకాశాన్ని ఆటస్థలంగా మార్చుకొని విలాసంగ జీవించే రోజుల్లో మేము మాత్రం ప్రాచీన మానవుని జీవితాన్నే ఆశ్వాదిస్తూ మాదే ప్రత్యేక ప్రపంచం అన్నట్లు చెంచులు జీవిస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమలోని కర్నూలు జిల్లా, కోస్తా ప్రాంతంలోని ప్రకాశం జిల్లా మరియు తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కువ మంది చెంచులు జీవిస్తున్నారు.**

అడవితల్లి బిడ్డలుగా కీకారణ్యాలలో సేదదీరుతూ ఆధునికతకు నోచుకోని అంటరానివారుగా 21 వ శతాబ్దంలో కూడా మేమింతే అన్నట్లుండటానికి కారకులు ఎవరు ? రాష్ట్రజనాభాలో కేవలం 1% జనాభా కూడా వుండని చెంచులను షెడ్యూల్డ్ ట్రైబ్‌గా గుర్తించారు. కానీ ఎస్‌టి లలో అత్యంత దయనీయస్థితిలో జీవిస్తున్నది చెంచులే అనేది నిష్టుర సత్యం దక్షిణాఫ్రికా ఖండంలోని కొన్ని తెగల జీవన స్థితిగతులతో వీరికి పోలికలున్నాయి. కానీ అక్కడి ప్రభుత్వాలు వారి సమస్యలను శాస్త్రీయ కోణంలో పరిశోధించి పరిష్కార మార్గాలను కనుగొన్నాయి. కానీ మనదేశంలో మరియు రాష్ట్రంలో వారి జీవితాలతో అనుకున్నంత మార్పు ఎందుకు జరగలేదు ? ముఖ్యంగా భారత ఈశాన్య రాష్ట్రాలలో కూడా షెడ్యూల్ తెగల వారు వున్నారు. వీరి ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలను అమలు పరచటం వల్ల ఆశించిన ఫలితాలు వచ్చాయి. ఇందుకు ప్రధాన కారణం ఈశాన్య రాష్ట్రాలలో మెజారిటీ ప్రజలు గిరిజన తెగకు చెందిన వారు కావటం మరియు పాలకులు కూడా గిరిజన తెగకు చెందిన వారే కావటం గమనార్హం.

ప్రాచీన కాలంలో చెంచులు నాగరికుల పంటపొలాలను దొంగలు మరియు అడవి జంతువుల బారి నుండి రక్షించే వనిలో నిమగ్నమయ్యేవారు. కాపలా వృత్తి ఇప్పటికీ కొసాగుతున్నది. కొన్ని కుటుంబాల వారు గ్రూపులుగా ఏర్పడి కొన్ని గ్రామాల పంటపొలాలకు కాపలాగా (మిరాశి) యుండేవారు. ఈ వృత్తి నేటికి కొనసాగుతున్నది.

సమాజంలో ఎన్నిరకాల రుగ్మతలున్నాయో అవిఅన్నియు చెంచు తెగలలో వున్నాయి, ఒక 'మోసం' దగా, తప్ప. నిజంగా వారు రెక్కల కష్టంపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తుంటారు. సంవత్సర కాలంలో సుమారు మూడింట రెండువంతుల (2/3) కాలం. అడవులలోనే ఉంటూ ఏ సమస్య వచ్చినా అడవి తల్లే రక్షిస్తుంది అనే భరోసాతో వుంటారు. ముఖ్యంగా వీరిలో బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, మద్యపానం పొగత్రాగటం, సర్వసాధారణం.

చెంచులు వాస్తవానికి ఈ ఆధునిక యుగంలో కూడా జంతుసమాన జీవితాన్ని అనుభవిస్తున్నారనటంలో ఆశ్చర్యం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే వీరు అడవులలో జీవిస్తూ అక్కడ దొరికిన ఆకులు, దుంపలు, కాయలు, పళ్ళు మరియు జంతు మాంసంపై మక్కువ చూపుతారు. నాగరిక సమాజంలోని ఆహార వస్తువులు అందుబాటులో వున్నప్పటికి వారు అటవీ వస్తువులనే ఇష్టపడటం గమనార్హం.

రాష్ట్ర జనాభాలో చెంచుల జనాభా కేవలం వందలకు తగ్గింది.

దీనికి ప్రధాన కారణం అంటురోగాలు, సరియైన శాస్త్రీయ వైద్యం మరియు పోషకాహారం మరీ ముఖ్యంగా ఆరోగ్యపరమైన చైతన్యం లేకపోవటం కారణాలుగా చెప్పవచ్చు. ఇక వీరిలో అక్షరాస్యులు కేవలం పదుల్లోనే వున్నారనటం విస్మయం కలిగించే వాస్తవం. ఇందుకు కారణం పాఠశాలలు అందుబాటులో లేకపోవటం. బాల్యంలోనే వారిని తమ వెంట అడవులలో తిప్పుతూ సంప్రదాయ జీవన విధానానికి అలవాటు పడేటట్లు చేసే క్రమంలో పిల్లలు విద్యకు నోచుకోవటం లేదు. ఉదాహరణకు కర్నూలు జిల్లా, బండి ఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామ పంచాయితీకి దగ్గర అడవిలో 'నారపరెడ్డి కుంట' అనే చెంచుల ఆవాసం వున్నది. ఇక్కడ 1975 లోనే అన్ని

## ఇందిర జల ప్రభ ... ఒక విజయ గాధ..

### సొంత భూమిలో ఆత్మస్థైర్యంతో బతుకుతున్నాం

"మా గుడిపల్లెలో ఎక్కువ మంది రైతుకూలీలే. భూములున్నా నీటి కొరత ఎక్కువ. అందుకే కందులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు లాంటివి పండిస్తాం.

మాకు మూడు ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ భూమి అంతా బీడే. కయ్యలు, చెట్లు, ముళ్ల కంపలు, రాళ్లు రప్పలతో ఉండేది పశువులుకు మేతకూడా పెరిగేది కాదు. ప్రభుత్వం చేయూతతో ఈ భూమిని బాగు చేసుకున్నాం. దీంట్లో 70 మామిడి చెట్లు పెంచుతన్నాం, అంతర పంటగా ఉల్లి,అల్లం పండిస్తున్నాను. వీటి మీద ఆదాయం బాగుంది. దీంతొ మరో ఎకరంలో సొంతంగా చెరకు పండిస్తున్నాను. మాకు ఒక బోరు వుంది కానీ దానివల్ల మా పొలాలు పూర్తిగా తడవడం లేదు. మరో బోరు కోసం ప్రభుత్వం సాయం చేయాలి.

కూలికి వెళ్లే పనిలేకుండా ధైర్యంగా సొంతభూమిలో పనిచేసుకుంటూ బతుకుతున్నాం. అవసరమైనపుడు ఇతర కూలీలకు కూడా పని కల్పిస్తున్నాం. గతంలో తిండిగింజలకు చాలా ఇబ్బంది పడేవాళ్లం. బీడు నేల అభివృద్ధి తరువాత మా మీద మాకు నమ్మకం పెరిగింది.మా పొలాల్లో పనులు చేసుకుంటూ బయట పనులకు కూడా పోతున్నాం.

మాకు నలుగురు పిల్లలుచిన్నవారు పెద్ద బాబును బాగా చదివిస్తున్నాం. పరిశుద్ధ గ్రూప్‌లో సభ్యులుగా ఉన్నాము.పిల్లల చదువుల కోసం కొంత పొదుపు చేసుకుంటున్నాం. గతంలో 5 వేలు రుణం తీసుకుని ఇంటిపనికి వాడుకున్నాము. ప్రభుత్వం అందించినసాయంవల్ల మా బతుకులుబాగుపడ్డాయి."

**కొనెంట ధన్‌రాజ్ (33),**
**గుడిపల్లె, జహీరాబాద్ మండలం, మెదక్ జిల్లా.**

వసతులతో ఒక ప్రాథమిక పాఠశాలను అనుబంధంగా వసతి గృహాన్ని స్థాపించారు. కానీ పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలకు పంపించకపోవటం వలన ఆ పాఠశాల కొద్దిరోజుల తరువాత మూసివేయటం జరిగినది. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి బిల్డింగ్స్ నిర్మించి ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతి పదికన నియమించినను కేవలం ఏడుగురు పిల్లలు 3వ తరగతి వరకు ఇద్దరు పిల్లలు ఐదవ తరగతి వరకు చదివారంటే వారిలో విద్యపట్ల చైతన్యం ఏ మేరకు వున్నదో అంచనా వెయ్యవచ్చు. గమనించవలసిన విషయం ఏమిటంటే ఐదువరకు చదివిన ఇద్దరికి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ద్వారా వాచ్‌మెన్ ఉద్యోగాలు వచ్చాయి. తరువాత వారు అక్కడి నుండి వెళ్ళి తమ పిల్లలను చదివించుకో గలిగారు.

ఇక ఆహారపు అలవాట్లు గురించి చెప్పాలంటే వీరిలో చాలామంది వేట ద్వారా దొరికే జంతువుల మాంసంనే రోజువారి ఆహారంలో స్వీకరిస్తున్నారు. ఎండు మాంసం, దుంపలు అడవిలో దొరికే పళ్ళు సర్వసాధారణం. వీరిలో ముఖ్యంగా ఆరోగ్య విషయంలో చైతన్యం లేకపోవటం వల్ల అంటువ్యాధుల బారినపడి సామూహిక మరణాలు కూడా అనివార్యమవుతుంటాయి. అప్పుడు తత్కాలిక అవసరాల దృష్ట్యా 'మెడికల్ క్యాంప్స్' ఏర్పాటు చేయటం కొంత వరకు సమస్య పరిష్కారమైన తరువాత వీటిని తీసివేయటం చూస్తూవుంటాం.

వీరిలో బాల్య వివాహాలు సర్వసాధారణం. కేవలం 10 నుండి 12 సంవత్సరాలు నిండిన వెంటనే వారికి వివాహం చేస్తుంటారు. అందుకే వారికి జన్మించిన పిల్లలు శారీరక ఎదుగుదల లేక మరియు రోగనిరోధక శక్తి లేక వారి జీవన కాలం కూడా కేవలం 51 సంవత్సరాలు మాత్రమే. ముఖ్యంగా చెంచు స్త్రీలలో మరణాలు ఎక్కువ అని సర్వేలు వివరిస్తున్నాయి. దీనికి తోడు నాటు సారా సేవనం కూడా వీరిలో రోగనిరోధక శక్తిని హరించి వేస్తుంది. పెద్దలతో పాటు చిన్న పిల్లలు సయితం మద్యం సేవించటం సర్వసాధారణం. పిల్లలకు మద్యం త్రాగించడం హానికరం అని ఎవరైనా సలహా ఇస్తే అది మా పిల్లలకు భవిష్యత్తులో శారీరక శక్తిని పెంచుతుందని అశాస్త్రీయ సమాధానాలు వస్తుంటాయి.

ఒక విధంగా చెప్పాలంటే నాటుసారాను జన్మదినమైనా, తద్దినమైనా, అత్యవసరమైన అమృతంగా విశ్వసిస్తారంటే అతిశయోక్తిలేదు. వీరు జీవనోపాధికొరకు అడవులలో తిరుగుతూ వేట, రైతుల పంటపొలాల చెంత కావలి వాండ్రుగా మరియు బిక్షగాళ్ళుగా సంచరిస్తూ వుంటారు. వీరిలో చాలా మంది సంచార జీవితం గడుపటం గమనార్హం ముఖ్యంగా వారికి బాగా సుపరిచితమైన మరియు హాని రహితమైన ప్రదేశంగా ధృవపరచుకున్న తరువాతనే వీరు తాత్కాలిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఆ ప్రదేశంలో వారి లక్ష్యం లేదా జీవన అవసరాలు తీరిన వెంటనే ఇంకొక ప్రాంతం ఎంపిక

చేసుకుంటారు. వీరిలో ప్రధానంగా 'మత' ప్రస్తావన కనిపించదు. అయితే పూజా విధానం, దైవభక్తి కూడా వుంటుంది. అయితే ఈ మధ్య కాలంలో నాగరిక ప్రజలతో ఏర్పడ్డ బంధాల వలన వారిలో కూడా దేవాలయాలు మరియు దేవుళ్ళ ప్రస్థావన కనిపించినట్లు సర్వేలు విశ్లేషిస్తున్నాయి.

### పథకాల అమలులో వైఫల్యం

చెంచుల దుర్భర జీవితాలను విశ్లేషించిన బ్రిటిష్ వారు సయితం వీరికి కొన్ని పరిమితమైన అటవీ హక్కులను చట్ట బద్ధం చేశారు. వారిని నాగరిక ప్రజలు ఏ విధంగానైనా దోపిడికి గురిచేస్తే ప్రభుత్వం చట్టపరంగా శిక్షించేది. తరువాత స్వతంత్ర్యదేశంలో రాజ్యాంగంలో వీరికంటు ఎస్.టి. సబ్ ప్లాన్స్‌ను ఏర్పాటు చేశారు. దీని ప్రకారం వారి అభివృద్ధికి (ఐ.టి.డి.ఎ.) ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలు మరియు 'ఇందిరమ్మ కలలు' అని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించటం గమనార్హం. వాస్తవంగా మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 'గరీభి హటావో' పథకం ద్వారా వీరికి పక్కా గృహాలు, త్రాగునీటి ట్యాంకులు, పంట పొలాలపై హక్కులు, వ్యవసాయం చేసుకొనుటకు అవసరమైన పరికరాలతో పాటు ఎద్దులు, రుణపరపతి సౌకర్యాలు కల్పించారు. అంతేకాకుండా వీరికి జీవనోపాధికి అడవులపై ఆధారపడకుండా వుండేందుకు పాడిగేదెలను అందించి పాడి పరిశ్రమను ప్రోత్సహించాలనే ప్రయత్నాలన్నీ ఆచరణలో సత్ఫలితాలివ్వలేదు. మరియు గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించి తద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ ప్రయత్నం కూడా విఫలమైనది. ఇందులకు ప్రధానంగా చెంచులలో ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలనే స్పృహ కూడా లేక పోవటం వలన వారిని నాగరిక ప్రజలు బాగా దోపిడీ చూస్తూ వారి చైతన్య రాహిత్యాన్ని ఆలంబనగా చేసికొని వారిని ఇప్పటికి అజ్ఞానులు, అవివేకులుగానే చూడటం గర్హనీయం.

### నివారణా మార్గాలు

చెంచులను అభివృద్ధి పథంలో పయనింప చేయాలంటే ప్రముఖ చైనా సామెత "చేపలను అందించటం కంటే వాటిని ఎలా వేటాడాలి" అనే ప్రక్రియపై ఎక్కువగా శ్రద్ధచూపాలి. మన ప్రభుత్వాలు పై వాస్తవాన్ని మరచి తాత్కాలిక సౌకర్యాలు, సంస్కరణలు, పథకాలు అమలు పరచటం వలన ఆశించిన ఫలితాలు అందని ద్రాక్ష చందంగా వున్నాయి. ముఖ్యంగా మూడు రంగాలకు చెందిన బాధ్యతాయుత వ్యక్తులు చెంచుల అభివృద్ధిలో ప్రధాన పాత్రను పోషించాలి. వారిలో ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు మరియు నాగరిక ప్రజలు వారి పట్ల సేవాభావంతో, సంస్కరణాభావంతో మెలగాలి. వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అంకిత భావంతో అమలు చెయ్యాలి. ముఖ్యంగా చెంచులకు సంబంధించిన అధికారులను ఎంపిక చేసేటప్పుడు వారిలోని మానవత్వ మరియు నిజాయితీ గుణాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. వారి పట్ల కర్రపెత్తనం, ఏహ్యాభావం ప్రదర్శించే వారిని దూరంగా వుంచాలి. మరియు సామాజిక సేవే లక్ష్యంగా పనిచేసే ప్రముఖ, స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకుంటే వారికి కీలక బాధ్యతలను అప్పజెప్పాలి ఇక నాగరిక ప్రజల దోపిడిని అరికట్టడానికి కఠినమైన నిబంధనలను అమలు చెయ్యాలి. అంతేకాకుండా చెంచులలో విద్య, శాస్త్రీయ విజ్ఞానం పట్ల చైతన్యవంతులను చెయ్యటానికి కళాజాతాలు, నాటకాల ప్రదర్శనలను ప్రోత్సహించాలి.



అంతే కాకుండా వారికి కేటాయించిన పథకాల అమలులో సాధించిన ప్రగతిని దశల వారిగా సమీక్ష చేస్తూ ప్రతి చిన్నలోపాన్ని సంస్కరించుకుంటూ వందకు వందశాతం కృతకృత్యులగుటకు మానవత్వంతో పనిచేసే యంత్రాంగం మరియు అవసరమైన నిధుల మంజూరు చేసే పాలకులు నడుం బిగించినపుడే చెంచుల జీవితాల్లో వెలుగులు సాధ్యం. అలాకాని యెడల తరాల మారినా వారి తలరాతలు మారవనే సగటు మనిషి నిట్టూర్పులు వినిపిస్తూనే వుంటాయి. అందుకు.

"మానవసేవే మాధవసేవ" అనే సూత్రమే పరిష్కారం

**డా॥ గుండ్రాతి వెంకటనారాయణ**





# వికేంద్రీకరణ ప్రణాళిక నిర్వహణపై అపార్డులో రెండు రోజుల వర్క్‌షాప్

**వికేంద్రీకరణ ప్రణాళికల మెరుగుదలలో భాగంగా గ్రామాలకు కావలసిన అభివృద్ధి ప్రణాళికను అవసరాలకు అనుగుణంగా తయారు చేసి దానిని అమలు చేయటానికి కృషి చేయాలని అపార్డు డైరెక్టరు జి.డి. ప్రియదర్శిని, ఐఎఎస్ అన్నారు. ఆమె వికేంద్రీకరణ అభివృద్ధి ప్రణాళికపై అపార్డ్ సిడిపిఎ నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌ను అపార్డులో ప్రారంభించారు.**

గ్రామావసరాలను గుర్తించి దాని ప్రకారం అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని, అంతకు ముందు గ్రామ సభను నిర్వహించి సభ్యులు వ్యక్తం చేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టాలని జి.డి.ప్రియదర్శిని సూచించారు. గ్రామ ప్రణాళిక తయారు మీదనే అభివృద్ధి నిలబడుతుందని, గ్రామాలలో పారిశుద్ధ్యం, విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. వనరుల సమీకరణ, పన్నుల వసూలు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని వర్క్షాప్‌లో వివిధ అంశాలను చర్చించి శిక్షణకు కావలసిన మాడ్యుల్స్‌ను రూపొందించాలని ఆమె చెప్పారు.

ఈ రెండు రోజుల వర్క్షాప్‌లో గ్రామాభివృద్ధికి కావలసిన ప్రణాళికలు, అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలను మాడ్యుల్స్‌గా రూపొందించి, శిక్షణకు తగిన మెటీరియల్స్‌ను రూపొందించడం జరుగుతుంది. ఈ రెండు రోజుల వర్క్షాపుకు ప్రణాళిక & పరిపాలన వికేంద్రీకరణ (సిపిడిఎ) కేంద్రం అధిపతి ప్రొఫెసర్ సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ రెండు రోజులు వర్క్షాప్ నందు అనుభవం గలిగిన ఎం.పిలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, స్టాటిస్టికల్ ఆఫీసర్లు నాలుగు జిల్లాలనుండి (అనంతపూర్, కృష్ణా, ఖమ్మం, శ్రీకాకుళం) పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి అట్టడుగు స్థాయి నుండి ప్రణాళికలను రూపొందించి అమలు చేయటంవలన దాని ఫలితాలు పారదర్శకంగా అందరికి చేరుతాయని అపార్డు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని చెప్పారు. ఆమె వికేంద్రీకరణ ప్రణాళిక నిర్వహణపై రెండు రోజుల వర్క్షాప్ లో సమర్పించిన పంచాయితీ ప్రణాళిక నమూనా కేస్ స్టడీస్‌లను గూర్చి ప్రతిస్పందిస్తూ, గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో ప్రణాళిక అమలు బాధ్యతాయుతంగా అమలు చేసి ఫలితాలను పొందాలని సూచించారు.

గ్రామ, మండల స్థాయి ప్రణాళికలను అమలు చేసేటపుడు అందరు తమ బాధ్యతలను నెరవేరుస్తూ తగిన విధంగా అభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామాల్లో వైద్య, విద్య రావాణా, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఫలవంతం కాగలదని జి.డి. ప్రియదర్శిని అన్నారు. గతంలో ఈమె గ్రామ ప్రణాళికపై నుండి గాక గ్రామ స్థాయి నుండే ఏర్పాటు చేసుకొని అమలు చేస్తూ అభివృద్ధిని సాధించవలసి ఉందనీ ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓలు, పంచాయితీ కార్యదర్శులు తయారుచేసిన శిక్షణా మాడ్యుల్స్‌ను పరిశీలించి తగు సూచనలు ఆమె చేశారు.

*- సిఎంపి*



ముఖ్యమైన టోల్‌ఫ్రీ నెంబర్లు గోడపై రాస్తున్న విజయనగరం జిల్లా చాడుపల్లి మండలం ముద్దూరు గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.




గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గూర్చి చర్చించుకుంటున్న రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసరి భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

డ్రైనేజిలో పూడిక తీస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెం మండలం జి. పంగిడి గూడెం గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.



# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల



వాటర్ ట్యాంక్ లోపలి భాగాన్ని శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లుతున్న నెల్లూరు జిల్లా కావలి మండలం గౌరవం గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.



ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ పబ్లిక్ హెల్త్ ప్రయారిటీస్ ఇన్ ద 21వ సెంచరీ అంతర్జాతీయ సదుస్సులో మాట్లాడుతున్న విశాఖపట్నం జిల్లా పొంగలి పాక గ్రామ బి.ఎన్.వి.



మరుగు దొడ్ల నిర్మాణం గురించి గ్రామస్తులతో కలసి అవగాహన సదస్సు ఏర్పాటు చేసుకున్న రత్నాపూర్‌కాండ్ల గ్రామ బి.ఎన్.విలు.



సర్పంచ్‌లకు రెండు రోజుల పాటు జరిగిన శిక్షణలో పాల్గొన్న
తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం డివిజన్ మహిళా సర్పంచులు.




రక్త దాన శిభిరం నిర్వహించిన నెల్లూరు జిల్లా విదమ్లూర్ మండలం
అలగాని పాడు గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.



శిక్షణలో పాల్గొన్న విశాఖపట్నం
జిల్లా సబ్బవరం మండలం దేవిపురం
గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

# అపూర్వ విజయాలు





నిరుపేదలకు, వికలాంగులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న
శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస గ్రామ బి.ఎన్.విలు.



రక్తదాన శిభిరం నిర్వహించిన
అదిలాబాద్ జిల్లా యపాల్ గూడ
గ్రామ బి.ఎన్.విలు.

సర్వ మతాలకు సకల కులాలకు స్థానిక ప్రజలందరికి సర్వోన్నతమైన దేవాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం, స్థానిక ప్రజల మౌళిక సమస్యల సర్వద పరిష్కారానికి అందుబాటులో ఉన్న ప్రజా కోర్టు గ్రామ పంచాయతీ. ఇంతటి ప్రధాన్యత గల గ్రామ పంచాయితీ ప్రజల సేవలో అత్యంత కీలకమైనది ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే వేదిక గ్రామ పంచాయతీ కావటం స్థానిక ప్రజలకు గొప్పవరం. స్థానిక ప్రభుత్వ సంస్థలుగా




# పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ సర్పంచులకు శిక్షణా కార్యక్రమం

గ్రామ పంచాయితీలను బలోపేతం చేయటం ప్రజా స్వామ్యాన్ని రక్షించటమే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం తో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వారి అధికారులు, బాధ్యతలు, విధులు వంటి పరిపాలనా అంశాలు నేర్పించటానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమి అపార్డు శ్రీకారం చుట్టింది.



సర్పంచుల శిక్షణ మంచి నాయకులుగా తీర్చి సుస్థిరమైన పరిపాలనకు దోహద పడిందని పశ్చిమగోదావరి జిల్లా సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ స్వరాజ్య స్థాపనకు సర్పంచులు పునరంకితం కావాలి.

మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సర్పంచులు పునరంకితం కావాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ సిద్ధార్థజైన్ ఆకాంక్షించారు. 2014 జనవరి 3వ తేదీన పశ్చిమగోదావరి జిల్లాలో నూతన సర్పంచులకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఏలూరు లో కలెక్టరు సిద్ధార్థజైన్ సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. పల్లె సీమలను ప్రగతిబాట పట్టించేందుకు సర్పంచ్‌లందరు చిత్త శుద్ధితో పనిచేయాలని, ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

గ్రామాల్లో దీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మౌళిక సదుపాయాలను సమకూర్చుకునేందుకు నిరంతరం శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాలైన గ్రామ పంచాయతీలకు ఎన్నికైన ప్రతి ఒక్క సర్పంచ్ తప్పకుండా గ్రామ పంచాయితీ పరిపాలనా అంశాలపై అవగాహన కలిగి యుండాలని ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణా తరగతులలో పాల్గొనాలని ఆదేశించారు. మార్టేరు లోని





వ్యవసాయ పరిశోధన కేంద్రం నందు సర్పంచుల శిక్షణా తరగతులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వర్రి నాగర్జున సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యంత సమీపంగా ఉండే ప్రభుత్వ కార్యాలయం ''గ్రామ పంచాయితీ'' అని నిత్యం స్థానిక ప్రజల మధ్య నివశించేది గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులే కనుక ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మొదటి గ్రామ పంచాయితియే చొరవ చూపాలని సూచించారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామంలో చేయాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవటం నేర్చుకోవాలన్నారు. గ్రామ సభల ను సక్రమంగా నిర్వహించి ప్రజాభిప్రాయాలు ద్వారా అందరి భాగస్వామ్యముతో పరిష్కారానికి శ్రీకారం చుట్టినప్పుడు సుస్థిరమైన అభివృద్ధిని సాధించవచ్చన్నారు. గ్రామాల్లో వీధి దీపాలు, పారిశుద్ధ్యం, పనులు నిర్వహణ, సామాన్య కొనుగోలులో నాణ్యాతా ప్రమాణాలు తప్పక పాటించాలని, నమ్ముకొని ఎన్నుకున్న ప్రజలందరకు మెరుగైన సేవలు అందించి ప్రజల హృదయాలలో చిరంజీవులుగా నిలిచిపోవాలని శ్రీ నాగర్జున సాగర్ సర్పంచులను కోరారు.

తాడేపల్లి గూడెం (వెంకట్రామన్న గూడెం) లోని డాక్టర్. వై.యస్. రాజశేఖర్ రెడ్డి హార్టికల్చర్ యూనివర్శిటి నందు జిల్లా పంచాయితీ అధికారి శ్రీ అల్లూరి నాగరాజు వర్మ గారు జ్యోతి ప్రజ్వలన చేసి సర్పంచుల శిక్షణతరగలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ పంచాయితీ కార్యాలయం విధినిర్వహణపై సర్పంచులందరు తమ బాధ్యతలను తెలుసుకొని మంచి పాలన అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తన చేయవలసినవి, చేయకూడనవి తెలుసుకుంటే భవిష్యత్ లో సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అందుకే అందరు సర్పంచులు తప్పకుండా శిక్షణ పొందాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సర్పంచులు పర్యవేక్షణ ఉండాలని నిజమైన లబ్ధిదారులకు చేరేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించుటకు శ్రద్ధ చూపి పారదర్శకతతో వ్యవహరించుట బాధ్యాతాయుతంగా పనిచేయాలని కోరారు.

గ్రామాల్లో 80 శాతం వ్యాధులు నీటి వలనే వస్తున్నాయని మంచి నీటిని సరఫరా చేసేందుకు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు పారిశుధ్యం, త్రాగునీరు, మురుగునీరు. వంటి ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్న మెరుగైన సేవలు అందించేందుకు సర్పంచులు మరింత నైపుణ్యంతో పనిచేయాలని శ్రీ నాగరాజు వర్మ సర్పంచులను కోరారు.

జిల్లా ట్రైనింగ్ మేనేజరు శ్రీ గుర్రాల ప్రసంగిరాజు మాట్లాడుతూ గ్రామాల్లో స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ఒక ప్రణాళికబద్ధంగా పని చేయాలని ఇందు కోసమే ప్రభుత్వం సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులందరు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడంతో పాటు మంచి నైపుణ్యాలను సంపాదించుకునేందుకు ఈ శిక్షణ దోహద పడుతుందని శ్రీ ప్రసంగిరాజు వివరించారు. గ్రామ పంచాయితీ పరిపాలన, ప్రభుత్వ శాఖలు, పనితీరు, ప్రభుత్వ పథకాలు నాయకత్వం, నైతిక విలువలు, పంచాయితీ సమావేశాలు గ్రామసభ నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

శిక్షణా కార్యక్రమంలో జిల్లా లోని ఏలూరు, కొవ్వురు, నరసాపురం జంగారెడ్డి గూడెం డివిజనల్ పంచాయితీ అధికారుల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

**జిల్లా ట్రైనింగ్ మేనేజరు,** పశ్చిమ గోదావరి

### గ్రామ పంచాయితీ పాత్ర

- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు పర్చటంలో గ్రామపంచాయితీ ప్రధాన పాత్ర పోషిస్తుంది.
- గ్రామ స్థాయిలో ఈ పథకం అమలు పర్చటం, పర్యవేక్షణ బాధ్యత గ్రామ పంచాయితీలది మాత్రమే అవుతుంది.
- గ్రామంలో నివసిస్తున్న కూలీ చేసుకొని జీవించే కుటుంబాలకు పేర్లు నమోదు చేసుకొన్న వారికి జాబ్ కార్డులు ఇవ్వటం.
- పనుల గుర్తింపు కొరకు, గ్రామ



# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఉద్దేశ్యం

పంచాయితీ సంబంధించి, అన్ని ఆవాస ప్రాంతముల, చాటింపు ద్వారా అందరి ప్రజలకు తెలియజేసి, వార్డు సభలు, గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయవలెను.

- గుర్తించిన పనులకు గ్రామ సభలో ఆమోదము (గ్రామ సభ తీర్మానం) తీసుకొన వలయును.
- దీనికి సంబంధించిన రికార్డులను, గ్రామ పంచాయితీ స్థాయిలో భద్రపర్చవలయును.
- సామాజిక తనికీ బృందం గ్రామాలకు వచ్చినపుడు సామాజిక తనికీ చేయుటకు సహకరించవలయును. సామాజిక తనికీ పూర్తి అయిన తరువాత గ్రామ సభ నిర్వహించుటలో కూడా గ్రామ పంచాయితీ పాత్ర కీలకమైనది.

### శ్రమశక్తి సంఘాలు - బాధ్యతలు, సమాఖ్యాల ఏర్పాటు

**ఎ. నిర్వహణ**

- గ్రామంలో జాబ్ కార్డు కల్గియుండి, పనిచేయుటకు సిద్ధంగా ఉన్నవారు ఏదైన, "శ్రమశక్తి సంఘంలో" సభ్యులుగా నమోదు చేసుకొనవలయును.
- శ్రమశక్తి సంఘం ఏర్పాటు చేసుకోవడం వలన పనిని ఒక గ్రూపు ద్వారా చేయవచ్చును. దీని వలన పని ప్రదేశంలో పనులను సక్రమంగా చేయుటకు, సుస్థిరమైన ఆస్తులను ఏర్పాటు చేసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడును.
- ఈ శ్రమశక్తి సంఘం ఏర్పాటు చేయుటకు కనిష్టంగా 10 మంది, గరిష్టంగా 30 మంది సభ్యులు ఉండవచ్చును.
- శ్రమశక్తి సంఘాలలో చదవటం, వ్రాయటం కూడా బాగా వచ్చిన సభ్యులు ఉండవలెను
- ఈ శ్రమశక్తి సంఘాలు ముఖ్యముగా మూడు రకముల.
  1. తాత్కాలిక శ్రమశక్తి సంఘం.
  2. శ్రమశక్తి సంఘం.
  3. వికలాంగుల శ్రమశక్తి సంఘం.
  4. ఈ శ్రమశక్తి సంఘాలు ఏర్పడిన తర్వాత వారి గ్రూపులకు ఒక పేరును వారే నిర్ణయించుకోవాలి. సంఘంలో సభ్యులను కూడా వారి ఇష్ట ప్రకారంగా చేర్చుకోవాలి.
- ఈ విధంగా ఏర్పడిన శ్రమశక్తి సంఘాలు గుర్తింపు సంఖ్యను - మండల కంప్యూటరు సెంటరు వద్ద నుండి పొందవలెను.

ఙ. సంఘాల విధులు - బాధ్యతలు

- పనికొరకు ధరఖాస్తు ఇచ్చినప్పుడు దానికి తగిన రసీదు పొందాలి.
- కాంట్రాక్టర్లు ఉపాధి హామీ పనులు చేపట్ట కుండా అడ్డు కోవలయును.
- కూలీలు చేసే పనులకు యంత్రాలు వాడ కుండా చూడవలయును.
- రూ. 149/- లు ఒక కూలీకి రోజుకి వచ్చేలా పని ఘనపరిమాణాన్ని పనిచేసే ప్రదేశంలో శ్రమ మిత్ర సహాయంతో మార్కింగ్ చేసుకోవాలి.
- మధ్యవర్తులు దళారులు, బినామీ పేర్లతో కూలీ డబ్బు తీసుకోకుండా అడ్డుకోవాలి.
- గ్రామీణ ఉపాధీ హామీ పథకం కూలీల కోరకు వచ్చిన పథకం అని, దానిని గుర్తించి పూర్తి స్థాయిలో సక్రమంగా ఉపయోగించు కోవలయును.
- చట్టంలో చెప్పబడిన హక్కులన్నీ అమలు అయ్యేటట్లు కృషి చేయవలయును.
- గ్రామాలలో జరిగే గ్రామ సభలలో పాల్గొనవలయును.
- గ్రామాలలో జరిగే సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్ని, అన్ని అంశాలు బయటకు వచ్చే విధముగా చేయవలయును.
- సంఘ సభ్యులలో పని చేసిన కూలీలందరికీ సకాలంలో వేతనాలు వచ్చే విధముగా చూసుకోవలయును.
- చేపడుతున్న పనుల నాణ్యతను, గ్రామానికి ఉపయోగ పడే విధంగాను ఉండేటట్లుగా చూసుకోవలసిన భాద్యతను సంఘాలపై ఉంటుంది.
- రైతుల భూములలో పనులు చేసేటప్పుడు ఆ రైతుకు ఉపయోగపడే టట్లుగా చూసుకొనవలయును.

### శ్రమమిత్ర ఏర్పాటు - శ్రమమిత్ర విధులు - బాధ్యతలు

- ఒక శ్రమశక్తి సంఘంలో సభ్యులందరు కలసి వారికి సహాయకారిగా ఉండటానికి ఎంచుకొన్న వ్యక్తియే శ్రమమిత్ర అంటారు.
- ఒక సమూహంలోని కూలీలను నిర్దేశింపబడిన పని ప్రదేశానికి తీసుకుని వెళ్ళాలి.
- పని ప్రారంభించినపుడు మరియు పని ముగింపు సమయంలో కూలీల హాజరుని తీసుకుని శ్రమమిత్ర సంతకం చేయాలి.
- పని ముగించే రోజు కూలీలకు మస్టర్ చదివి వినిపించి సంతకాలు చేయాలి.
- పని ప్రారంభించే ముందు కనీస వేతనం రాయటానికి సభ్యుల వారిగా చేయాల్సిన పని పరిమాణాన్ని మార్కవుట్ ఇవ్వాలి.
- నిర్దేశించిన కొలతల ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో పనిచేసే విధంగా చూడాలి.
- శ్రమమిత్ర తన గ్రూపుతో కలసి తప్పని సరిగా పని చేయండి, తను గ్రూపుపై పెత్తనము చెలాయించకూడదు.
- పని చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలి.
- ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స చేయించాల్సిన బాధ్యత, శ్రమమిత్రదే.
- వారాంతంలో టెక్నికల్ అసిస్టెంటు, ఫీల్డ్ అసిస్టెంట్‌కు కొలతలలో సహాయ కారిగా ఉండాలి.
- ఎఫ్.ఎ. అమోదించిన వేతన స్లిప్పులను గ్రూపులోని సభ్యులకు అందజేయాలి.
- శ్రమమిత్ర ఆధ్వర్యంలో గ్రూపులోకి కూలీలకు సకాలంలో వేతనం అందేలా చూడవలయును.
- శ్రమమిత్ర రిజిష్టర్, జాబ్ కార్డులో వివరాలు నమోదు చేయవలయును.
- వారాంతపు గ్రూపు సమావేశం ఏర్పాటు చేసి 100 రోజుల పని కల్పించే విధంగా సభ్యుల సమస్యలపై చర్చించాలి.
- పథకానికి సంబంధించిన ఎఫ్.ఎ. ఇచ్చే సమాచారాన్ని గ్రూపులోని సభ్యులకు తెలియపర్చాలి.
- దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో పని కేటాయించకపోతే నిరుద్యోగ భృతి పొందే-అవకాశమున్నది.
- శ్రమమిత్ర తన గ్రూపు సభ్యులకు, పై అధికారికి మధ్య సమన్వయకర్తగా ఉండాలి.

### శ్రమమిత్ర అదనపు లబ్ధి పొందు విధానం

- ప్రతి రోజు సంఘ సభ్యులను కనీస వేతనం వచ్చే విధముగా మార్కవుట్ ఇచ్చినందులకు మరియు పనికి వచ్చిన కూలీలకు హాజరు వేయటం వలన పనికి హాజరైన ఒక్కొక్క కూలీకి ఒక పని దినానికి రూ. 3/- లు చొప్పన అదనపు వేతనం చెల్లించబడును.
- ప్రథమ చికిత్స పెట్టె, టెంట్ ఏ రోజు పని ప్రదేశానికి శ్రమమిత్ర తీసుకు వెళ్తె ఆ రోజుకు ప్రథమ చికిత్స పెట్టెకు రూ. 3/- లు టెంట్‌కి 10 రూ॥లు చెల్లించబడుతుంది.

### ఉపాధి హామీ పథకంలో "అప్నా" సంస్థల పాత్ర

- అప్నా సంస్థలను ప్రభుత్వం వారు ఈ పథకాన్ని అమలు చేయుటకు ముఖ్యంగా ఏర్పాటు చేయటమైనది.
- అప్నా సంస్థల యొక్క ముఖ్య పాత్ర ఏమనగా ఈ పథకంలో వేతన దారులకు కల్పించిన హక్కులు పొందటానికి అవసరమయ్యే చైతన్య కార్యక్రమాలను నిర్వహించటం.
- 'శ్రమశక్తి' సంఘాల ఏర్పాటులో సహకారం, ఈ సంఘాల సామర్థ్యాల పెంపుదలకు అవసరమయ్యే అధ్యయనాలు చేయటం వారి యొక్క బాధ్యత.
- అదేవిధంగా పథకం అమలులో పారదర్శకత, జవాబు దారి తనం ఉండేలా చూడటం.
- మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా, క్షేత్రస్థాయిలో పథకం అమలులో వేతన దారులు, ఎదుర్కొంటున్న సమస్యలను,

సవాళ్లను తదితర అంశాలను జిల్లా కలెక్టరు/జిల్లా ప్రాజెక్టు డైరెక్టరు గారి దృష్టికి తీసుకురావలయును.

- పంచాయితీ స్థాయిలో జరిగే ప్రణాళిక తయారీ సమావేశాలలో వారి యొక్క పాత్ర కూడా ఉంటుంది.
- ఉపాధి హామీ పథకంలో క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలను, ఫిర్యాదులను టోల్‌ఫ్రీ నంబరులు / ఆర్.డి.కాల్ సెంటరు (వెబ్) లో ఫిర్యాదులను నమోదు చేయవలయును.
- పథకం యొక్క ఉద్దేశ్యం నెరవేరే దిశగా వేతన దారుల తరుపున ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వడం.



### పనికొరకు ధరఖాస్తు మరియు పనికెటాయింపు

- పని కొరకు ఫారం లేదా తెల్ల కాగితముపై ధరఖాస్తు వ్రాసి ధరఖస్తు ఫీల్డ్ అసిస్టెంట్‌కు అందజేయాలి.
- ధరఖాస్తు పని కోరు 4 నుండి 15 రోజులు పని కోరే విధముగా ధరఖాస్తు చేసుకోవాలి.
- ధరఖాస్తు తేదీలో కూడిన రసీదును తీసుకోవాలి.
- ధరఖాస్తు చేసుకున్న తేదీ నుండి 15 రోజుల లోపు పని కల్పించని యెడల నిరుద్యోగ భృతి పొందాలంటే రసీదు తప్పకుండా ఉండాలి.
- శ్రమశక్తి సంఘంలోని పని కోరే సభ్యుల నుండి ధరఖాస్తులో సంతకాలు తీసుకొని దరఖాస్తును ఎఫ్.ఎ./పంచాయితీ కార్యదర్శికి ఇవ్వాలి.
- పని దరఖాస్తులను శ్రమమిత్ర వద్ద అందుబాటులో ఉంచుకోవాలి.
- ఎఫ్.ఎ. ఫోన్ ద్వారా పని కేటాయింపు చేయించు కొని పని, ప్రారంభ లేఖలు తీసుకుని పని చేయాలి.
- ప్రతివారం వారాంతపు సమావేశాలు ఆ పని సరిగా ఏర్పాటు చేసుకోవాలి.
- పని చేసుకునే విధానం పై పూర్తి అవగాహన కల్గించాలి.

### శ్రమ శక్తి సంఘాలు - సమాఖ్యల ఏర్పాటు

**1. సమాఖ్య ఏర్పాటు - ఉద్ధేశం**

- శ్రమశక్తి సంఘాలలో పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ స్థాయిలో కూలీల సమస్యలను పరిష్కరించేందుకు ఒక చర్చావేదిక ఉండాలనే ఉద్దేశంతో సమాఖ్యలను ఏర్పాటు చేయటం జరిగింది.

**2. సమాఖ్య ఎందుకు**

**గ్రామ శ్రమశక్తి సంఘాల సమాఖ్య - ఆవశ్యకత**

- శ్రమశక్తి సంఘాలలో పరిష్కారం కాని సమస్యలపై చర్చించె చర్యలు చేపట్టేందుకు.
- జాబ్ కార్డు కలిగి ప్రతి కుటుంబంనకు ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు పని పొందగలిగేలా చూసుకోనేందుకు.
- గ్రామాలలో వలసలను గుర్తించేందుకు/ప్రణాళికలను తయారు చేసేందుకు.
- శ్రమశక్తి సంఘాలను బలోపేతం చేసేందుకు.
- చట్టాన్ని పరిరక్షించేందుకు / చట్టంలో కల్పించిన హక్కులను కూలీలు పొందేందుకు, పథకంలో అవనీతి పరులను, దళారీలను నివారించేందుకు.
- శ్రమశక్తి సంఘ సభ్యులయొక్క భూములను అభివృద్ధి పరచుకొని, తద్వారా, సుస్థిర ఆస్తులను ఏర్పరచుకొనేలాగా చేయటానికి.

**3. సమాఖ్యలో కలిసే సంఘాలు / శిక్షణ ఇవ్వవలసిన సంఘాలు**

- శ్రమశక్తి సంఘాలకు మాత్రమే శిక్షణ ఇవ్వవలయును.
- వికలాంగుల శ్రమశక్తి సంఘాలకు తరువాత శిక్షణ ఇచ్చి భవిష్యత్తులో సమాఖ్యలలో కలుపు కుంటారు.

**4. సమాఖ్యల నిర్మాణం**

- అన్ని చిన్న సంఘాల కలయికను గ్రామ సమాఖ్య అంటారు. అనగా గ్రామ స్థాయిలో సంఘటితం అయ్యే శ్రమశక్తి సంఘాలను గ్రామ శ్రమశక్తి సంఘాల సమాఖ్య అని పరిగణించటం జరుగుతుంది.
- ప్రతి చిన్న సంఘం నుండి ఇద్దరు సభ్యులను తమ సంఘం తరపున గ్రామ సమాఖ్యలో ప్రాతినిథ్యం వహించుటకు ఎన్ను కుంటున్నారు.
- సమాఖ్యలో అన్ని సమాజిక వర్గాల (ఎస్.సి/ఎస్.టి./బి.సి/ఒ.సి) లకు మరియూ మహిళలకు ప్రాధాన్యత ఉండేట్లు చూడాలి.
- ఉన్నత వర్గాల నుండి ఎవరినైనా తీసుకోవాలని అని అనుకుంటే, ఏ కుటుంబమైతే 100 రోజుల పని చేసి ఉంటారో వారికి మాత్రమే సమాఖ్యలో ప్రాతినిధ్యానికి అవకాశం ఉంటుంది.
- మహిళలకు 50% ప్రాతినిధ్యం ఉండేటట్ల అవకాశం కల్పించాలి.
- సమాఖ్యలో శ్రమమిత్రను ప్రతినిధిగా ఎంపిక చేసుకోరాదు. అలాగే శ్రమమిత్ర కుటుంబము నుండి కూడా ప్రతినిధులను ఎంపిక చేయరాదు.
- ప్రతి నిధుల ఎంపికలో ఎటువంటి విద్యార్హతలు ప్రామాణికంగా తీసుకొనరాదు.

- ప్రతినిధులను నిరుపేద కుటుంబం నుండి మాత్రమే ఎంపిక చేసుకొనరాదు.
- ఒకే కుటుంబముం నుండి, ఒకరి కంటే ఎక్కువుగా ప్రతినిధులను ఎంపిక చేసుకొనరాదు.

**5. గ్రామ శ్రమశక్తి సంఘ సమాఖ్యల పాత్ర మరియు బాధ్యతలు**

- కూలీలను చైతన్య పరచి పని కావలసిన సంఘాలతో ప్రతి వారం పని కొరకు ధరఖాస్తు చేయించి, ఆ ధరఖాస్తును ఫీల్డ్ అసిస్టెంట్‌కు అందజేసి రసీదు తీసుకునేటట్లుగా చూసుకోవాలి.
- గ్రామంలో జాబ్ కార్డు కలిగిన ప్రతికుటుంబానికీ 100 రోజుల పని కల్పించేందుకు, కావలసిన వనరులను గుర్తించాలి. (బడ్జెట్ ప్రకారం).
- గ్రామానికి మంజూరైన పనుల జాబితాను బ్యాంకుల వివరాలను దగ్గర ఉంచుకొని అన్ని సంఘాల కూలీలు పనులపై అవగాహన కల్పించాలి. ఎస్.సి/యస్.టి ల భూములను ఎక్కువగా ఉన్న బ్యాంకులను మొదటి ప్రాధాన్యతగా గుర్తించి, ఆ భూములలో పనులు చేపట్టేటట్లు చూసుకోవలయును.
- గ్రామ సభలలో పాల్గొని గ్రామ సభలను పటిష్ట పరచాలి.
- పని కొరకు దరఖాస్తు చేసుకొన్న శ్రమశక్తి సంఘాలకు 14 రోజులలోపు పని కెటాయింపు చేశారో లేదో చూసుకోవాలి. పని కెటాయింపు చేయనప్పుడు నిరుద్యోగభృతి వచ్చే టట్లు చూసుకోవలయును.
- శ్రమశక్తి సంఘాలు క్రమం తప్పకుండా పనులు పొందే విధంగా చూడాలి.
- శ్రమశక్తి సంఘ సభ్యులు కుటుంబాలన్నీ 100 రోజులు పని పొందేట్లు చూడాలి.
- కూలీలందరూ సకాలంలో వేతనం పొందుటకు టెక్నికల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కొలతలను సమయానికి తీసుకునే విధంగా చూడాలి.
- వేతన చెల్లింపులను చేసే సంస్థ సకాలంలో వేతనం చెల్లించే విధంగా చూడాలి.
- సామాజిక తనిఖీలో పాల్గొనాలి.
- నెలవారీ జరిగే సమావేశాలలో తప్పనిసరిగా ఉపాధి హమీ పథకం మీద చర్చ చేయాలి.
- పైన తెలిపిన అన్ని కార్యక్రమాలతో పాటు, కూలీలకు క్రొత్త జాబ్ కార్డులు నిరుద్యోగ బృతి పని వద్ద సౌకర్యాలు, పని ప్రదేశంలో దెబ్బలు, తగిలిన వారికి మెడికల్ బిల్లులు / నష్టపరిహారం వచ్చేటట్లు చేయాలి.
- గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులలో అవకతవకలు జరుగుకుండా చూసుకోవాలి.
- శ్రమశక్తి సంఘం సభ్యుల మధ్య వచ్చే ఉపాధి పనులకు సంబంధించిన తగవులను పరిష్కరించుట.
- ఫీల్ట్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ రెండు నెలలకు ఒకసారి ఎ.పి.ఓ మూడు నెలలకు ఒకసారి ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఆరు నెలల కొకసారి గ్రామ సమాఖ్య సమావేశానికి హాజరు కానట్లైతే పై అధికారికి, లిఖిత పూర్వకంగా తెలియజేయాలి.
- గ్రామంలో ఒకటి కంటే ఎక్కువ సమాఖ్యలు ఉంటే నెలవారి సమావేశాలు విడి విడిగా పెట్టు కోవాలి సమావేశానికి సిబ్బంది కూడా హాజరు కావలసి ఉంటుంది. కాబట్టి ఒకే రోజు ఒకే సమయంలో పెట్టుకుంటే హాజరయ్యేందుకు వీలుకాదు.
- గ్రామంలో ఒక పని మొదలు పెడితే ఆ పనిని పూర్తయ్యేటట్లు చూసే బాధ్యత సమాఖ్యలది.

**6. గ్రామ శ్రమశక్తి సంఘాల సమాఖ్య ఏర్పాటు**

**గ్రామంలో ఉన్న మొత్తం శ్రమశక్తి సంఘాల సంఖ్యను బట్టి, గ్రామ శ్రమశక్తి సంఘం సమాఖ్యలను ఈ క్రింది విధముగా ఏర్పాటు చేయాలి.**

| క్రి.సం. | గ్రామ స్థాయిలో ఉన్న మొత్తం శ్రమశక్తి సంఘాలు | ఏర్పాటు చేయవలసిన గ్రామ శ్రమశక్తి సంఘం సమాఖ్యల సంఖ్య |
|---|---|---|
| 1 | 20 అంతకన్న తక్కువ ఉన్నట్లైతే | 1 |
| 2 | 21 నుండి 40 మధ్య | 2 |
| 3 | 41 నుండి 61 మధ్య | 3 |
| 4 | 61 నుండి 80 మధ్య | 4 |
| 5 | 81 నుండి 100 మధ్య | 5 |
| 6 | 100 కన్నా ఎక్కువ ఉంటే | 6 లేదా 7 |

**7. గ్రామ శ్రమశక్తి సంఘాల సమాఖ్య ప్రతినిధుల ఎంపిక**

- ప్రతి శ్రమశక్తి సంఘం నుండి ఇద్దరు ప్రతినిధులను గ్రామ శ్రమశక్తి సంఘాల సమాఖ్యకు ప్రతినిధులుగా ప్రతిపాదించాలి. ఇద్దరిలో ఒకరు తప్పకుండా మహిళ అయి ఉండాలి వీరిని కార్యనిర్వహక కమిటి / కార్యనిర్వహక వర్గం అంటారు.
- ప్రతినిధులకు తప్పకుండా ఒక సారి అయినా 100 రోజులు పని చేసిన కుటుంబం నుండి ఎంపిక చేయాలి.
- కార్య నిర్వాహక వర్గం / కార్య నిర్వాహక కమిటి (ఇ.సి) నుండి పాలక వర్గం / ఒ.బి సభ్యులను అధ్యక్షులు / కార్యదర్శి, కోశాధికారిని ఎంపిక చేయవలయును.
- సమాఖ్య కమిటీలు నేలకు ఒకసారి సమావేశం తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలి.

**8. గ్రామ సమాఖ్యలో చేయవలసిన సబ్ - కమిటీలు / ఉపసంఘాలు) వివరాలు.**

- జాబ్ కార్డుల జారీ / వివరాలు సమీకరణ పర్యవేక్షణ కమిటీ
- వేతన చెల్లింపుల పర్యవేక్షణ కమిటీ.
- పని వద్ద సౌకర్యాల కల్పన పర్యవేక్షణ కమిటీ.
- పనుల కల్పన పర్యవేక్షణ మరియు పనుల గుర్తింపు కమిటీ.
- ఫిర్యాధుల సేకరణ - పరిష్కార పర్యవేక్షణ కమిటీలు పని చేస్తున్నాయి.

**- టి.ఎం.కె. గాంధీ, కన్సల్టెంట్, అపార్డు**

# ఆ ఇద్దరు వజ్ర సంకల్పులు



**1893 నాటి సంగతి పసిఫిక్ మహా సముద్రంపై ఒక నౌక జపాన్ నుండి అమెరికాకు వెళ్తున్నది నౌకలో కొన్ని వందల మంది ప్రయాణికులున్నారు. అందులో ఇద్దరు మాత్రమే ప్రముఖులు. వారిలో ఒకరు కాషాయ వస్త్రధారి. ఆయన ముఖం తేజోవంతం. ఆయన భారతీయ సంస్కృతికి ప్రతీక మరొక వ్యక్తి ధీర గంభీర ముద్రాంకితుడు. అంతే కాదు గొప్ప దేశ భక్తుడు. దూరాలోచన కలవాడు. భారత దేశాన్ని ఆర్థికంగా పెంపొందించాలని నిశ్చయించుకొన్నాడు. పారిశ్రామిక దేశంగా ఎదగాలని అందుకు మూలమైన ఉక్కుకర్మాగారాన్ని ప్రారంభించాలని సంకల్పించాడు. అది అతని వజ్ర సంకల్పం. సంకల్పం శుద్ధమైనపుడు అది తప్పక సఫలమౌతుంది.**

కాషాయ వస్త్రధారి ఎవరో కాదు. భారతీయ సంస్కృతిని, వేద విజ్ఞానాన్ని ప్రపంచ మంతటా వ్యాపింప చేయాలను కొన్న వీర విప్లవ యోగి, 'స్వామి వివేకానందుడు'. 'ఆకలితో బాధపడుతున్న వారికి ఆధ్యాత్మిక తత్వం బోధపడదు. నైతిక విలువలు పెంచాలి. అట్టి విలువలతోనే దేశాన్ని పారిశ్రామికంగా పెంపొందించాలని ఆయన ఆశయం.

అతనికి చేరువగా వున్నారు. నవషరోవాన్జీ జీవన్‌బాయి దంపతులున్నారు. ఆయన గుజరాత్‌లోని చిన్న పట్నంలో 1839లో జన్మించాడు. పార్శిపౌరోహిత్య కుటుంబంలో జన్మించిన వాడు. పరిశ్రమలు స్థాపించి దేశ సంపదను పెంచాలనుకొన్నాడు. ముంబై వెళ్ళి వ్యాపారం ప్రారంభించాడు. అతని పూర్తి పేరు జంషెడ్జీసేషర్ వాన్‌జి. 14వ ఏట ముంబైలోని ఎల్ఫిన్‌స్టన్ కాలేజిలో చదివి పట్ట భద్రుడైనాడు విద్యార్థి దశలోనే హీరాబాయితో పెళ్ళి జరిగింది. తండ్రికి సహాయకుడుగా పని చేస్తుండేవాడు.

29 ఏళ్ల ప్రాయంలో 21 వేల రూపాయల మూల ధనంతో, నష్టాల్లో వున్న నూనె మిల్లును కొన్నాడు. క్రమంగా ఒక కాటన్ మిల్‌ను కొన్నాడు. దానిని అలెగ్జాండ్రా మిల్లుగా పెంచాడు. రెండేళ్లలో బాగా లాభాలు వచ్చాయి. 1874 లో నాగపూర్ మరో కాటన్ మిల్ ప్రారంభించాడు. దాని పేరు ఎంప్రెస్‌మిల్.

ఆయన జీవితాశయాలు నాలుగు మొదటిది గొప్ప ఉక్కు ఉత్పత్తి కర్మాగారం. రెండవది అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనాకేంద్రం. మూడవది భారతదేశం గర్వించదగిన హోటల్ నాల్గవది గొప్ప విద్యుత్ ఉత్పాన కేంద్రం ఈ నాల్గింటిలో ఒక దానిని మాత్రం అతడు చూడగలిగాడు. అదే నేడు ముంబైలోని తాజ్ మహల్ హోటెల్ 3.8.1903 లో 42 మిలియన్ల రూపాయల కర్చుపెట్టి నిర్మించాడు మన దేశంలోనే అతి పెద్ద హోటెల్ఇది. తక్కిన మూడు ఆశయాలను అతని వారసులు పూర్తిచేశారు. వ్యాపార వేత్తగా చాల దేశాలల్లో పర్యటించాడు. సంపాదించిన ధనంతో ధార్మిక సంస్థను ప్రారంభించాడు. యువ విద్యార్థిలకు వేతనాలిచ్చి కొత్త పరిశ్రమలు స్థాపించుటకు ప్రోత్సహించాడు. విరివిగా దానధర్మాలు చేసేవాడు. 1892లో జెన్ టాటా ఎండోమెంట్ ప్రారంభించాడు.

అవకాశాలు ఎక్కువగా లేని కాలంలో అతడు శారీరక, మానసిక ఆధ్యాత్మిక ధైర్యంతో పరిశ్రమలను ప్రోత్సహించాడు. జవహర్ లాల్ నెహ్రూకు తన ఆశయాలను వివరించాడు.

తనతో పాటువున్న వివేకానందులతో మాట్లాడుతూ, స్వామిజీ నేను ప్రారంభించిన పరిశ్రమల నిర్వహణ బాధ్యత తాము తీసుకొండి అంటూ వినయంగా కోరాడు. వివేకానందులు చిరునవు నవ్వుతు, దేవుడు నన్ను ఒక మహత్ కార్యాన్ని పూనుకోమన్నాడు. భారత దేశ ప్రజలను నిద్ర మత్తు నుండి లేపాలని నన్ను ప్రేరేపించాడు "ఉత్తృష్టత జాగ్రత, ప్రాప్యనరాన్ని బోధత' దేశాన్ని ముందుకు నడిపించ మని భగవంతుడు ఆదేశించాడు. అది నా కర్తవ్యం. జెంషెడ్జీ షా మీరు మీ కర్తవ్యాన్ని నిబద్ధతతో సాగించండి భారతదేశాన్ని ఆర్థికంగా ముందంజ వేయునట్లు చేయండి. నా ఆశీస్సులుంటాయి' అన్నారు స్వామి వివేకానందులు.

మీరు పారిశ్రామిక విప్లవం సాధిస్తే నేను ధార్మిక విప్లవం సాధిస్తాను మన మార్గాలు వేరు కావచ్చు. కాని మన ఆశయం గమ్యాల ఒక్కటే భారతముఖం కళకళలాడాలి ప్రపంచంలో మన దేశం వర్ధిల్లాలి, అందుకునడుంబిగించండి.

# మొలకెత్తిన విత్తనాలతో ఆరోగ్యం

**మనం బయట తయారైన 'జంక్‌ఫుడ్' తినడం వలన పలు రకాల అనారోగ్య సమస్యలతో వ్యాధిగ్రస్తులవుతున్నాం. వాటితో పాటు విచక్షణారహితంగా పంటల సాగులో వాడిన క్రిమి సంహారక మందుల అవశేషాలు కూడా తల్లిపాలు, పశువుల పాలతో సహా మన ఆహార పదార్థాల ద్వారా మనకు తెలియకుండానే తీసుకొంటున్నాం. అందుచేత కల్తీ లేకుండా సులభంగా జీర్ణమయ్యే సంపూర్ణ పోషకాహారంగా ఉపయోగపడే ఆహారం మనం తీసుకోవడం ఉత్తమం.**

### ఆహారం మొలకల ప్రాముఖ్యత

గింజలను నీటిలో నానబెట్టి మొలకెత్తినప్పుడు దానిలో నిద్రాణమై ఉన్న ఎంజైములన్నింటినీ మేలుకొలిపి ఒక పూర్తి చెట్టుగా మారటానికి సమాయత్తమవుతుంది. ఈ క్రమంలో క్లిష్టమైన పిండి పదార్థాలు, మాంస కృత్తులు, కొవ్వులు సులభంగా జీర్ణమవుతాయి. కాబట్టి మొలకెత్తిన గింజలు మరింత త్వరగా జీర్ణమవుతున్నాయి.





మొలకలు జీవంతో ఉన్న ఎంజైములతో కూడుకున్న, సహజసిద్ధమైన పౌష్టికాహారం, మొలకల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. మొలకెత్తేటప్పుడు విటమిన్-ఎ రెండెరెట్లు, విటమిన్-బి, సిలు 5-10 రెట్లు అధికంగా లభ్యమవుతాయి. పిండి పదార్థాలు సరళీకృత చక్కెరలుగా, మాంసకృత్తులు సులభంగా జీర్ణమయ్యే అమైనో ఆమ్లాలుగా, కొవ్వులు ఆవశ్యక కొవ్వు ఆమ్లాలుగా మారతాయి. ఖనిజ లవణాలైన కాల్షియం, ఫాస్ఫరస్, ఇనుము, జింకు శరీరానికి సులభంగా అందుబాటులో ఉండేలా మారుతాయి. అందువల్ల పళ్ళు, ఎముకలు బలంగా తయారవుతాయి. రక్తహీనత దరి చేరదు.

### మొలకల ప్రత్యేక ప్రాధాన్యతలు

☆ మొలకలు సులభంగా జీర్ణమవుతాయి. ఆరోగ్యానికి హానికరమైన కొవ్వులు, కొలెస్ట్రాల్ వీటిలో ఉండవు.

☆ శరీరాన్ని రక్షించే 'యాంటి ఆక్సిడెంట్లు' సమృద్ధిగా ఉంటాయి.

☆ మొలకల్లో క్షారగుణం ఎక్కువ. ఇది శరీర కణాలను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయ పడుతుంది.

☆ వాటిల్లో పీచు పదార్థం, ఇనుము, నియాసిన్, కాల్షియం ఫాస్ఫరస్, విటమిన్లు, ఎంజైములు, ఖనిజ లవణాలు మెండుగా ఉంటాయి.

☆ గర్భిణీ స్త్రీలు మొలకలు తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు.

### మొలకలుగా ఉపయోగపడే గింజలు

తినగలిగే గింజలు ఏవైనా మొలకలు తీసుకోవడానికి పనికి వస్తాయి మొలకలు తీసుకోవడానికి తృణ ధాన్యాలైన సజ్జలు, మొక్కజొన్నలు, పప్పుదినుసులైన పెసలు, సెనగలు, అలసందలు, బఘానాలు, నూనెగింజలైన వేరుసెనగ, ప్రొద్దుతిరుగుడు నువ్వులను ఉపయోగించు కోవచ్చు. పై గింజలను ఒకటి కంటే ఎక్కువ రకాలను కలిపి మొలకలను తీసుకోవడం వలన రుచిగా, పోషకాయుక్తంగా ఉంటాయి.

### మొలకలను తయారు చేసే విధానం

అందుబాటులో ఉన్న విత్తనాలను బాగా కడిగి 4-12 గంలు నానబెట్టాలి. నానబెట్టిన విత్తనాన్ని చిన్నగుడ్డలో మూటకట్టి మొలక కట్టించవచ్చు. మొలక రావడానికి తడిగా ఉండాలి తప్ప విత్తనం నీళ్లలో ఉండరాదు. మొలకలు తయారు చేసుకోవడానికి ప్రత్యేక బాక్సులు కూడా మార్కెట్లో లభిస్తాయి.

మొలకలను తయారు చేసుకోవడానికి తాజా విత్తనాన్ని ఎంచుకోవడం మేలు. రసాయనాలతో కలిపి విత్తనాలుగా వాడటానికి భద్ర పరచిన విత్తనాలను వాడరాదు. పాడైపోయి, బూజు పట్టి, నల్లగా మారిన విత్తనాలను వాడరాదు. వాటిలో హానికార శిలీంధ్రాలు ఉండవచ్చు. రుచి కూడా చేదుగా మారవచ్చు.

సాధారణంగా పప్పుదినుసుల మొలకలు మరీ ఎక్కువగా తీసుకుంటే గ్యాస్ ఉత్పత్తయ్యి పొట్ట ఉబ్బరిస్తున్నట్లుగా ఉంటుంది. కాబట్టి మొలకలు తినే ముందు నోటితో కడిగితే పైన ఉండే చక్కెరలు తొలగిపోయి. పొట్ట ఉబ్బరాన్ని నివారించవచ్చు. పసుపు లేదా అల్లం ముక్కలను మొలకలతో తీసుకుంటే మాంసకృత్తులు సులభంగా జీర్ణమవుతాయి. జీలకర్ర మొలకలను కూడా మొలకల మిశ్రమానికి కలిపి తీసుకుంటే మొలకలు పూర్తిగా జీర్ణమవడానికి సహాయ పడతాయి.

పిల్లలకు కూడా మొలకలను సహజ సిద్ధమైన కల్తీలేని పౌష్టికాహారంగా అందించవచ్చు.

*- యస్. నాగలక్ష్మి*
*రాజేంద్రనగర్, హైదరాబాద్*



# ప్రగతి పథంలో పరవాడ మహిళ

**వీరంతా గతంలో కూలీనాలీ చేసుకొని బతికిన మహిళలు. తమ ప్రాంతంలో పరిశ్రమలు రావడంతో వీరంతా ఏకమై ఒక సంఘంగా ఏర్పడి తమ వారికి ఆ పరిశ్రమల్లో ఉపాధి కల్పించడంలో కీలకంగా మారడమే కాక, వారు ఆర్థికంగా నిలదొక్కుకొని పేద మహిళల జీవితాల ను మారుస్తున్నారు. వారు సాధించిన విజయాలు ఎందరికో స్ఫూర్తి దాయకం. నేడు వారు మహిళా బ్యాంకు ఏర్పాటులో ముందుకు దూసుకు పోతున్నారు.**

**విశాఖ జిల్లా, పరవాడ మండలంలో ....ఫార్మాసిటీ నిర్వాసిత గ్రామాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడానికి రామ్‌కీ ఫౌండేషన్ 2010 డిసెంబర్ 4న శ్రీఆదర్శ పరస్పర సహకార సంఘం (మ్యాక్స్) ఏర్పాటు చేసింది. నీటిశుద్ధి ప్లాంటు నిర్వహణ, రెడీమేడ్ దుస్తుల తయారీ మొబైల్ కిరాణాషాపు ద్వారా నిత్యావసర సరుకుల సరఫరా, రామ్‌కీ ఫార్మాసిటీలో గ్రీన్ బెల్టు పనులు చేపడుతూ ఉపాధి పొంది లాభాలు ఆర్జిస్తున్నారు. ఏటా రూ. 25 లక్షల టర్నోవర్‌తో అభివృద్ధి పథంవైపు దూసుకెళుతూ విశాఖజిల్లాకే ఆదర్శంగా నిలిచిన ఈ మహిళాశక్తి విజయగాథ ఇది...**

### పేదమహిళకు వెలుగుబాట!

"ఎవరో వస్తారని, మా బతుకులు మారుస్తారని అనుకుంటే మేమింకా పూరిళ్లలోనే, కూలీపనులు చేసుకుంటూ బతికేవాళ్లం. మా పిల్లలూ పనివాళ్లుగానే మిగిలిపోయే వారు. రామ్‌కీ ఫౌండేషన్ ఇచ్చిన సాయాన్ని, అండనీ ఆసరాగా చేసుకొని మా ప్రపంచాన్ని మేమే నిర్మించుకున్నాం, మా జీవితాలకు మేమే విధాతలం"... అని ధీమాగా అంటోంది రాజేశ్వరి.

"చిన్న సంస్థగా ఆరంభమైన మ్యాక్స్ నేడు రూ. 25 లక్షల టర్నోవర్‌కి ఎదగడం వెనుక రామ్‌కీ ఫౌండేషన్ కృషి వుంది. లేమర్తి, కొత్తపాలెం, ఈదురుపాక, చినతాడి, పెదతాడి, తానాం గ్రామాల నుండి 1,152 మంది మహిళలు ఒక్కొక్కరూ రూ. 125 చెల్లించి సభ్యులుగా చేరారు. దీనికి తోడు రామ్‌కీ ఫౌండేషన్ మూలధన నిధి కింద రూ. 2.85 లక్షలు ఇచ్చింది. ఈ మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేసి తద్వారా వచ్చే వడ్డీతో మ్యాక్స్ కార్యకలాపాలు చేపట్టాం.

300 మంది సభ్యులకు ఆధునిక జూకీ కుట్టుమిషన్లపై 45 రోజులు శిక్షణ నిచ్చాం. ఫార్మాసిటీలోనే రామ్‌కీ ఫౌండేషన్ మ్యాక్స్ కోసం భవనం ఇచ్చింది. అందులో దుస్తుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాం. గార్డెనింగ్, ఆర్వోప్లాంట్, మొబైల్ కిరాణా షాపుల కార్యక్రమాలు చేపట్టి ఏడాదికి రూ. 5 లక్షల లాభంతో ముందుకు సాగుతున్నాం. మ్యాక్స్ ఈ స్థాయికి ఎదగడం వెనుక రామ్‌కీ ఫౌండేషన్ చైర్మన్ దాక్షాయణి, ఫార్మాసిటీ సిఇఓ లాల్‌కృష్ణ, రామిరెడ్డి, వినయ్‌కుమార్‌ల ప్రోత్సాహం వుంది. త్వరలో మేం మహిళా బ్యాంక్ ఏర్పాటుచేసే దిశగా ప్రయత్నం చేస్తున్నాం."

- **రాజేశ్వరి**, అధ్యక్షురాలు, మ్యాక్స్

### మ్యాక్స్ అండతో...

నేను గతంలో దువ్వాడలోని ప్లైవుడ్ షీట్ కంపెనీలో పనిచేశాను. మా గ్రామ మహిళలంతా మ్యాక్స్‌లో చేరడంతో నేను సభ్యురాలిగా చేరి ఇక్కడ దుస్తులు తయారీకేంద్రంలో ఉపాధి పొందాను. మా ఇద్దరు పిల్లలను కాన్వెంట్‌లో చదివిస్తున్నాను. ఫార్మాసిటీ వల్ల మాలాంటి మహిళలకు ఉపాధి దొరికి ఆర్థికంగా కుటుంబానికి ఆర్థికంగా సాయంచేస్తుంది. మ్యాక్స్ మాకు అన్ని రకాలుగా అండగా

వుంటోంది. ఉపాధి కోసం దూర ప్రాంతాలకు పోయే శ్రమ తప్పింది.

**- కొలిమెళ్ల లక్ష్మి,** లేమర్తి

## ఉపాధి పెరిగింది

మా కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగుండక పోవడంతో ఏడో తరగతిలో చదువును ఆపేసి కుట్టుపని నేర్చుకున్నాను. నా తల్లిదండ్రులు వ్యవసాయపనులు చేస్తూ మమ్మల్ని పెంచారు. కుట్టుపని నేర్చుకున్నాక వడ్లపూడిలోని ఓ రెడీమేడ్స్‌లో పనిదొరికింది. కొంతకాలం తరువాత ఆ కంపెనీ మూతపడటంతో మా గ్రామానికి సమీపంలో ఫార్మాసిటీ ఏర్పాటవడంతో అక్కడే మా ప్రాంత మహిళలంతా మ్యాక్స్ ఏర్పాటు చేశారు. దుస్తుల తయారీ కేంద్రంలో నాకు ఉపాధి కల్గింది. నెలకు రూ. 3,000 జీతం. నా భర్త రామారావు ఫార్మాసిటీలో కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్నారు. ఇద్దరి ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోతుంది. మా పాపను కాన్వెంట్‌లో చదివిస్తున్నాం. జె.ఎన్.పి.సి రావడంతో నాతోపాటు చాలామందికి ఇక్కడ ఉపాధి కల్గింది.

**- మడక నాగమణి,** లేమర్తి

## మా గ్రామానికి మంచినీళ్లు

మా కుటుంబమంతా ఒకప్పుడు వ్యవసాయం మీదే బతికేవాళ్లం. నేను 9వ తరగతి చదివి, ఇంట్లోనే కుట్టుపని చేసేదానిని. 2011లో మ్యాక్స్‌లో చేరి, దుస్తుల తయారీ కేంద్రంలో పనిచేయసాగాను. నెల నెలా క్రమం తప్పకుండా ఆదాయం వస్తుంది. మా గ్రామం నుండి నాతోపాటు మరో ఇద్దరు ఇక్కడ పనిచేస్తున్నారు. ఇంటికి దగ్గరలో పని దొరకడంతో ఆడవాళ్లంతా సంతోషంగా ఉన్నారు. నాభర్త కారుడ్రైవరు. మాకు ఇద్దరు పిల్లలు వీరిని. శాంతి కాన్వెంట్‌లో చదివిస్తున్నాం.

రామ్‌కీ ఫౌండేషన్ మాగ్రామంలో ఆర్వోప్లాంట్ ఏర్పాటుచేసి మా దాహార్తి తీరుస్తున్నారు. మా పిల్లల పుస్తకాలకు సాయం చేస్తున్నారు. మా ప్రాంతంలో ఫార్మాసిటీ రావడంతో జీవితాలు బాగుపడ్డాయి. అందరికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు జరిగింది. మ్యాక్స్ వల్ల ఆడవారిలో ఐక్యత ఏర్పడింది".

**- జి. విజయలక్ష్మి,** తానాం

## స్థానికులకు ఉపాధి...

మా తాడి పంచాయితీలో 450 కుటుంబాలున్నాయి. ఫార్మాసిటీ రాకముందు ఇక్కడ కూరగాయలు పండించుకొని, కూలిపనులు చేసుకుని బతికేవారు. కొందరికి చదువు ఉన్నా ఉపాధిలేక వ్యవసాయ పనులు మీదే ఆధారపడేవారు. ఔషధ పరిశ్రమలు వచ్చాక ప్రత్యక్షంగా, పరోక్షంగా కొందరికి పనులు దొరికాయి.

ఇంజనీరింగ్ చదివిన మా అమ్మాయి ఉద్యోగం కోసం దూరప్రాంతాల్లో ప్రయత్నాలు చేయసాగింది. ఆడకూతురును అంత దూరం ఎలా పంపాలా అని మేం దిగులు పడుతున్న సమయంలో మా ఊరి పక్కనే ఉన్న రామ్‌కీఫార్మాసిటీలో ఉద్యోగం దొరికింది.

ఆడవారికోసం ఏర్పాటు చేసిన ఆదర్శ మహిళాసంఘానికి నేను కార్యదర్శిని. మా పంచాయితీ నుండి 400 మందిని సభ్యులుగా చేర్చాను.

మ్యాక్స్‌వల్ల మాలో ఐక్యత పెరిగింది. చాలామందికి ఉపాధి కలిగి ంది. మహిళలంతా ఆర్థికంగా ఎదగడానికి రామ్‌కీ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది! నెలకోసారి మహిళలంతా సమావేశమై భవిష్యత్ కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటాం. ఫార్మాసిటీ వల్ల చుట్టూ ఉన్న గ్రామాలు ఎంతో కొంత అభివృద్ధిచెందాయి. కంపెనీల ద్వారా వచ్చే వాయుకాలుష్యం నివారిస్తే, మా బతుకులకు ఢోకా ఉండదు".

**- బొడ్డపల్లి మంగరత్నం,** మాజీ సర్పంచ్, తాడ

## మహిళల్లో ఐక్యత

ఒకప్పుడు వ్యవసాయ పనులుంటే చేయడం లేకపోతే పస్తులుండటం.. ఇదీ మాజీవితం! పరవాడలో ఫార్మాసిటీ ఏర్పాటయ్యాక రామ్‌కీ ఫౌండేషన్ వారు మహిళలందరినీ ఏకం చేసి సంఘంగా ఏర్పాటు చేయడం వల్ల మాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఇక్కడ ప్రతీరోజూ పనిదొరుకుతోంది... ఫార్మాసిటీ అంతా పచ్చని గార్డెన్ పెంచుతున్నాం. నెలకు రూ. 3,600 జీతం! అది కూడా బ్యాంకుల ద్వారా ఇస్తున్నారు. గతంలో కూలీపనులకు పోయినా ఇంత ఆదాయం వచ్చేది కాదు. మ్యాక్స్



ద్వారా మొబైల్ కిరాణాషాపు నిర్వహిస్తూ గ్రామాల్లో నిత్యావసర సరుకులు అమ్ముతున్నాం! కష్టసుఖాలు చెప్పుకోవడానికి మాకంటూ ఒక సంస్థ(మ్యాక్స్)ఉండటం ఎంతో ఆనందంగా వుంది. మేమంతా కలిసి మహిళాబ్యాంక్ ఏర్పాటు చేసే పనిలో ఉన్నాం".

**- కండేపల్లి లక్ష్మి, కొత్తపాలెం**

## ఫార్మాసిటీ ఒక సామాజిక మార్పు

శ్రీ పరవాడలోని ఫార్మాసిటీ నిర్వాసిత గ్రామాల మహిళలకు నిరంతరం ఉపాధి కల్పించాలనే ఆశయంతో రామ్‌కీ ఫౌండేషన్ గ్రీన్‌బెల్ట్ పనులను మ్యాక్స్‌కి కాంట్రాక్టు ఇచ్చింది. 50 మంది మహిళలకు మొక్కల పెంపకం పనులు అప్పగించి ఒక్కొక్కరికి నెలకు రూ. 3,500 వేతనం ఇస్తున్నారు.

శ్రీ తానాం గ్రామంలో నీటిశుద్ధి ప్లాంట్‌ని నిర్వహిస్తూ గ్రామస్థులందరికీ మంచినీటిని అందిస్తున్నారు. అక్కడ ఇద్దరు యువకులకు ఉపాధి కల్పించారు.

శ్రీ నిర్వాసిత గ్రామాల ప్రజలకోసం మొబైల్ కిరాణాషాపు నిర్వహిస్తున్నారు. విశాఖ, అనకాపల్లిలో హోల్‌సేల్‌గా నిత్యావసర సరుకులు కొని ఆటోల ద్వారా గ్రామాల్లో అమ్మడంవల్ల లాభాలు పొందుతున్నారు.

ఫార్మాసిటీలోని సర్వీసెస్ సెంటర్‌లో దుస్తుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తూ వందకు పైగా మహిళలకు ఉపాధి కల్పించి ఒక్కొక్కరికి నెలకు రూ. 3 వేలు జీతం ఇస్తున్నారు.

## మహిళల్లో ఆర్థిక చైతన్యం!

సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా రామ్‌కీ ఫౌండేషన్ మ్యాక్స్ నిర్వహిస్తున్న దుస్తుల తయారీ యూనిట్‌కి భవనాన్ని, కుట్టుమిషన్లను సమకూర్చింది. ఫార్మాసిటీలోని ఔషధ తయారీ పరిశ్రమలు కూడా తొమ్మిది కుట్టుమిషన్లు ఉచితంగా ఇచ్చారు. మ్యాక్స్ తరపున 20 స్పెషలైజ్డ్ కుట్టమిషన్లు కొన్నారు. రెడీమేడ్ దుస్తుల తయారీలో ఈ కేంద్రం చురుగ్గా పనిచేస్తుంది. ఫార్మాసిటీ ఉద్యోగుల యూనీఫామ్స్ కుట్టే ఆర్డర్ వచ్చింది. సెజ్‌లోని ఔషధ కంపెనీలు కూడా తమకు అవసరమైన దుస్తుల తయారీ ఆర్డర్స్ ఇవ్వడానికి ఆసక్తి చూపుతున్నాయి.

గ్రీన్‌బెల్ట్ నిర్వహణ, దుస్తుల తయారీ, నీటిశుద్ధికేంద్రం ద్వారా ఉపాధి పొందుతున్న వారందరికీ వేతనాలు బ్యాంకుల ద్వారా ఇస్తున్నారు. దీనివల్ల కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత ఏర్పడిందని రామ్‌కీ ఫౌండేషన్ ఫార్మసిటీ ప్రతినిధి శ్రీకాంత్ అంటారు.

మ్యాక్స్‌ని మరింత అభివృద్ధి చేయడానికి మహిళాబ్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటు 50 ఎకరాల్లో అగ్రి బిజినెస్ ఫామ్ ఏర్పాటు చేసి పశుపోషణ ద్వారా పాలవ్యాపారం, సేంద్రియ ఎరువులతో కూరగాయలు పండించడం ద్వారా మరింత మంది మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగబోతుంది!

పారిశ్రామిక పార్కుల్లో మహిళల కోసం ఓ సహకార సంస్థను ఏర్పాటు చేయడం అరుదైన విషయం. దీనివల్ల మహిళలకు ఉపాధి కలగడమే కాక వారిలో ఆత్మవిశ్వాసం, ఆర్థికచైతన్యం కలిగి, పరిశ్రమల పట్ల స్థానికుల్లో విశ్వాసం పెరుగుతుంది.



## ఆర్థికంగా...

★ పరవాడ మండలం గ్రామాల్లో ప్రజలకు పని దొరకడం వల్ల వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ఏర్పడింది. దీని వల్ల జీవన శైలిలో మార్పులు చోటుచేసుకున్నాయి.

★ సక్రమంగా నెలనెలా ఆదాయాలు అందటంతో వీరు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా నిశ్చింతగా జీవిస్తున్నారు. బ్యాంకులు కూడా వీరికి లోన్లు ఇవ్వడానికి ఆసక్తి చూపుతున్నాయి.

★ ఉపాధి అవకాశాలు పెరగడంతో ప్రజల్లో పొదుపు చేసే శక్తి పెరిగింది. దీంతో ఫార్మాసిటీలో బ్యాంకు, పోస్టాఫీసు ఏర్పాటు చేశారు.

★ అసంఘటితరంగం నుండి సంఘటితరంగం వైపు రైతులు మళ్ళుతున్నారు.

★ పారిశ్రామిక పార్కుల్లో మహిళల కోసం ఓ సహకార సంస్థను ఏర్పాటు చేయడం అరుదైన విషయం. దీనివల్ల మహిళలకు ఉపాధి కలగడమే కాక వారిలో ఆత్మవిశ్వాసం, ఆర్థికచైతన్యం కలుగుతుంది. దీనివల్ల పరిశ్రమల పట్ల స్థానికుల్లో విశ్వాసం పెరుగుతుంది

## సామాజికంగా...

★ మ్యాక్స్‌లో సభ్యులుగా చేరడం వల్ల స్త్రీలలో ఐక్యతా భావన పెరిగింది. తమ సమస్యలను కలిసి చర్చించుకుంటున్నారు. సమస్యలను పంచుకోవడమే గాక పరిష్కార మార్గాలు వెతుకుతున్నారు. మ్యాక్స్ వల్ల పెరిగిన ఆత్మవిశ్వాసంతో పరవాడ గ్రామీణ మహిళలు మరిన్ని ఆర్థిక కార్యకలాపాలు చేపట్టడానికి సిద్ధపడుతున్నారు.

★ ఒకప్పుడు ఉపాధి అవకాశాలు లేక ఆర్థిక సమస్యలతో భార్యాభర్తల మధ్య సంబంధాలు దెబ్బతినేవి. ఫార్మాసిటీ ఏర్పాటయ్యాక పేద మహిళలకు ఉద్యోగాలు దొరకడంతో కుటుంబ సమస్యలు చాలా వరకు తగ్గాయి. పని సంస్కృతి పెరగడంతో బద్ధకం తగ్గింది.

★ ఒకప్పుడు పరవాడ యువతరం ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. రామ్‌కీ ఫార్మాసిటీ ఏర్పాటువల్ల వలసలు తగ్గాయి. అంతేకాక ఇతర ప్రాంతాల వారు ఉద్యోగాలు వెతుక్కుంటూ ఫార్మాసిటీకి రావడం విశేషం. దీనివల్ల రూరల్ ఎకానమీ పెరుగుతోంది.

★ ఆదాయాలు పెరగడంతో ప్రజలు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీలో కార్పొరేట్ స్కూల్ ఏర్పాటయింది. వాటిల్లో టీచర్లకు ఉపాధి దొరికింది. ఫార్మాసిటీ వల్ల విద్యాభివృద్ధి కలిగింది.

*- శ్యాంమోహన్, రూరల్ మీడియా(9440595858)*

**రావులపాలెం మండలంలోని రావులపాడు గ్రామంలో 18 మంది భారత నిర్మాణ వాలంటీర్లు, వారి గ్రామంలో ఉన్న వృద్ధులకు, మహిళలకు, మిక్కిలి పేద వారికి, బడుగు, బలహీన వర్గాల వారికి కంటి చూపు సమస్యలు నుండి దూరంగా ఉంచాలనే ఉద్ధేశ్యతో రావులపాలెం లోని 'పెలర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్' వారి సహకారంతో పరమహంస యోగానంద నేత్రాలయ సంస్థ డా॥ ఎల్.వి. ప్రసాద్, హైదరాబాద్ వారి నేత్ర చికిత్సాలయ అనుబంధ సంస్థ అయిన కంటి చూపు సంరక్షణ సంస్థ వేమగిరి వారితో మెగా నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆ శిబిరానికి గ్రామ పెద్దలు, గ్రామస్థులు హాజరయ్యారు.**

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈ మెగా క్యాంపును మండల ప్రత్యేక అధికారి శ్రీ నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు.

మొత్తం 152 మందికి కంటి పరీక్షలు డా॥ చంటి చేత చేయబడ్డాయి. వారిలో 38 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. 15 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించారు. ఆపరేషన్లు వేమగిరిలో వున్న పరమహంస యోగానంద నేత్రాలయంలో ఉచితంగా చేయటానికి, వారిని హాస్పటల్ సొంత వాహనంలో రావులపాడు నుండి తీసుకొని వెళ్ళటానికి ఏర్పాటు చేశారు.

38 మందికి కళ్ళజోళ్ళు- కళ్ళజోడు ఒకటి రూ.250 లు ఖరీదుకు గాను, 'పులర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్' వారు రూ.150లు, రూ.100 లు భారత నిర్మాణ వాలంటీర్లు షేర్ చేసుకొని సరఫరా చేశారు.

ఆ రోజు భారత నిర్మాణ వాలంటీర్లు వారు సొంతగా 150 మందికి భోజనాలు, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేశారు.

వారిని గ్రామంలో వారు మిక్కిలి ప్రశంసించారు. వారి ఆశయం- గ్రామంలో ఎవ్వరూ కంటి చూపుకు దూరము కాకుండా చూడాలని మహదాశయంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

ఇదే కాకుండా, గ్రామంలో మిక్కిలి పేద కుటుంబంలో మహిళలకు అంజని గ్యాస్ ఏజెన్సీ శ్రీ వర్మ ద్వారా గ్యాస్ కిట్టును సరఫరా చేశారు



(పొయ్యి, సిలిండరు) ఉచితంగా సరఫరా చేశారు.

లిటిల్ ఫ్లవర్ స్కూలు వారి ద్వారా ప్లాస్టిక్ నిషేధం క్రింద గ్రామంలో 1400 కుటుంబాలకు గుడ్డ చేతి సంచులను సరఫరా చేయించారు.

గ్రామంలో మిక్కిలి నిరుపేద, అనాధలైన అనేక మందికి నిత్యావసర వస్తువులు 'అమ్మ హస్తం' పథకం ద్వారా ఒక సంవత్సరం వరకు ఉచితంగా భారత నిర్మాణ వాలంటీర్లు అందచేయటానికి నిర్ణయించి మొదటి నెల సరఫరా చేశారు.





'గ్రీన్ రివల్యూషన్' పథకం క్రింద గ్రామం అంతా పచ్చదనంగా ఉండాలనే ఉద్దేశంతో ఇంటికి రెండు మొక్కలు చొప్పున పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎవరి మొక్కలు వారు బాధ్యతగా పెంచాలని గ్రామస్థులకు సూచించినారు.

అన్ని కార్యక్రమాలకు గ్రామ పెద్దలు మాజీ డి.సి.సి.బి. డైరెక్టరు ఆకుల రామకృష్ణ, నెక్కంటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు, పెద్దలు హాజరయ్యారు. పోలీసు మైత్రి సదస్సులో సబ్ ఇన్‌స్పెక్టరు కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ చంద్రశేఖర్, సామర్లకోట విస్తరణ శిక్షణాకేంద్రం జూనియర్ రిసోర్స్ పర్సన్ శ్రీ పి.వి.వి. సత్యనారాయణ మూర్తి, డి.టి.ఎమ్.లు శ్రీ ఎన్.వి.బి.ఎస్. శాస్త్రి, శ్రీ వెంకటేశ్వరరావుల పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి.

వారు గ్రామంలో అందరికి మంచి కంటి చూపు ఉండాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

*- **పి.వి.వి. సత్యనారాయణ,** జూనియర్ రిసోర్స్ పర్సన్, విస్తరణ శిక్షణాకేంద్రం, సామర్లకోట*

**ప్రపంచ ఆరోగ్య సంస్థ 2013 వ సంవత్సరాన్ని మరో మారు అంతర్జాతీయ జల సంవత్సరంగా ప్రకటించింది. ఈ విషయాన్ని ముమ్మరంగా ప్రచారం చేస్తూంది. నీటిని పొదుపు చేయటం మన చేతుల్లోనే వుంది. నీరే ప్రాణాధారమన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా జల సంరక్షణ గురించిన ప్రచారం వెబ్ సైట్ల ద్వారా చేస్తున్నదే.**

మాటల్లో కాక, చేతల ద్వారా ఈ కార్యాన్ని నిరూపించటానికి పూనుకున్న వ్యక్తి అబిద్ సూర్తి. అతడు ఒక శక్తిగా, ఒక వ్యవస్థగా ఈ పనికి పూనుకున్నాడు. అతనిపేరు అబిద్ సూర్తి. అతడు 1935లో గుజరాత్‌లోని వావెరాలో 1935 లో జన్మించాడు. అతడు అయిదేళ్ల బాలుడుగా వున్నపుడు తపతి నది వరదల కారణంగా వారున్న ప్రాంతం వదలి ముంబైలోని దోంగ్రి ప్రాంతానికి వెళ్లారు. అక్కడే ఆ కుటుంబం స్థిర పడింది. అబిద్ తండ్రి సూరత్‌కు చెందినవాడు.

# జల సంరక్షణ ఉదయ స్ఫూర్తి

తాను గుజరాత్ ముస్లిం. ఈ అనుబంధానికి సంకేతంగా అబిద్ తన పేరు చివర 'సూర్తి'గా మార్చుకున్నాడు. అదే అతని రెండో పేరుగా, కలం పేరుగా శాశ్వతమైంది.

సూర్తి గొప్ప రచయిత, చిత్రకారుడు, నాటక కర్త, వ్యంగ్య చిత్రకారుడుగా, పాత్రికేయుడుగా సినీరచయితగా, పర్యావరణ ప్రేమిగా, ఒక వ్యవస్థగా మారాడు.

సూర్తి రాసిన బాలల కథలు పలు భారతీయ భాషలలోకి అనువదింపబడ్డాయి. 1993 లో సూర్తి చిన్న కథల సంపుటి 'తీస్రీ ఆంఖే'కు జాతీయ బహుమతి లభించింది.

ముంబైలోని దోంగ్రి ప్రాంతంలో వున్నపుడు తన బాల్యానుభవాల ను 'ముసల్మాన్' అనే పుస్తకంగా రాశాడు. కొడుకు అల్తాఫ్, కూతురు చంద్రికావ్యాస్ రీమాతో కలసి రాసిన 'రనేమ్ ఆఫ్ రామా' అనే పుస్తకానికి ఉత్తరప్రదేశ్ హిందీ సాహిత్య సంస్థ బహుమతిని అందుకున్నది. కొన్నేళ్లు గుజరాతీ భాషలో 'దాయార్' పత్రిక సంపాదకుడిగా పని చేశాడు.

ముంబై నగరంలోని దోంగ్రి మురికి వాడలలో నివసిస్తున్నడు అక్కడి ప్రజలు తాగునీటి కోసం పోట్లాడుకోవటం గమనించాడు. చిన్న తగాదాలు తీవ్రమై కొట్లాటకు దారి తీసేవి. ఈ దుస్థితి సూర్తిలో సంచలనం కల్గించింది. ఒక్క నీటి బొట్టును కూడా వృధా కానివ్వరాదని నిశ్చయించుకున్నాడు.

ఒకమారు సూర్తి తన మిత్రుని ఇంట్లో ....నీరు తాగుతున్నపుడు ప్రక్కనున్న బాత్‌రూమ్‌లోని కొళాయి నుండి ఒక్కొక్క నీటి బొట్టు 'టప్! టప్'మని కారుతున్న నీటి శబ్దాన్ని విన్నాడు.

"ఇలా వృధా కాకుండా కుళాయిని రిపేర్ చేయించరాదా?" అన్నాడు.

"ఈ చిన్న పనికి ఎవరు వస్తారు" అని అతని మిత్రుడు ఉదాసీనంగా మాట్లాడాడు.

సూర్తి సహించలేకపోయాడు. ప్రతి నీటి బొట్టును వృధాగా పోనివ్వరాదని నిశ్చయించుకొన్నాడు. అదే అతని జీవిత లక్ష్యంగా మారింది. ఒక ఉద్యమ నేతగా ముందడుగు వేశాడు.

'నేనొక పత్రికా వ్యాసం చదివాను. ప్రతి ఒక సెకనుకు ఒక నీటి బొట్టు కారితే నెలలో 1000 లీటర్ల నీరు వృధాగా మురుగు కాల్వలోకి పోతాయి. ఎంత వృధా ?!' అని తనలో తాను వాపోయాడు.



**అబిద్ సూర్తి**

సూర్తి ఒక ప్లంబర్, తేజర్ అనే ఒక మహిళా వాలీంటీర్‌ను వెంటపెట్టుకొని ఆదివారం ఉదయం 10 గంటలకు ఒక ఇంటిముందు కూర్చొని కాలింగ్ బెల్ నొక్కుతాడు. ఆ ఇంట్లోని వారు సూర్తితో మాట్లాడుతారు.

"మీ ఇంట్లోని కొళాయి నుండి నీళ్లు కారుతుంటే చెప్పండి. నేను రిపేర్ చేస్తాను. మీరు నాకేమి ఇవ్వాల్సిన పనిలేదు" అంటాడు.

ఆ ఇంటివారు సంతోషంగా అతనిని తీసుకెళ్ల కొళాయి చూపించారు. బొట్టు బొట్టును వృధా కాకుండా చేద్దాం అంటాడు. అలా అపార్ట్‌మెంట్లలోని ఇళ్లల వారి కోరిక పై కారుతున్న నీటి కొళాయిలను మరమ్మతు చేస్తాడు. తన వద్ద వుంచుకొన్న పావలా, వాషర్ కొలాయిలో బిగించి, ఒక చుక్క కూడా వృధా కాకుండా చేస్తాడు.

అపార్ట్‌మెంట్ల వారు సూర్తికి సహాయంగా కరపత్రాలు ముద్రించి ప్రతి ఇంటికి పంచిపెట్టారు. కొళాయి మూత చెడివుంటే, బిగించేందుకు 'స్పిండిల్' తెప్పించమంటాడు. గంటైనా కూర్చుండి, వారి కొని తెచ్చిన,

స్పండిల్  బిగించి సంతోషంగా మరో ఇంటికి పోతాడు. మధ్య తరగతి వారు కొళాయిలను జాగ్రత్తగా వుంచుకొంటారు. డబ్బులున్న వాళ్ళు అంతగా పటించుకోరు. సూర్తి వారిళ్లకి వెళ్లడు.

దాదాపు కొన్ని లక్షల లీటర్ల నీటిని వృధాపోనివ్వనందుకు సంతోషించాడు. పదేళ్ల అనుభవం సూర్తి జీవితానికి ఎంతో తృప్తినిచ్చింది. కొందరు సూర్తిని తమ ఇంటికి ఆహ్వానించి సంతోషంగా అతనితో పాటు అల్పాహారం తీసుకొని తృప్తి చెందుతారు. కొందరు పెద్దలు సూర్తితో ఫొటో తీయించుకుంటారు.

ఒక గాయని సూర్తిని ఆహ్వానించి, తన పాటలతో మురిపిస్తుంది. ఒక ప్రముఖ సినీతార విందుకు ఆహ్వానిస్తుంది.

ఇందంతా ఎందుకంటారా? ఆయన చేస్తున్న నిస్వార్ధ సేవలకు స్పందనగా మాత్రమే. అబిద్ సూర్తి వారం, వారం చేస్తున్న ఉచిత సేవలను అభినందించుటం కోసమే.

సూర్తి ఇదంతా ఎందుకు చేస్తున్నారు ? సేవా భావంతోనే చేస్తున్నారంటే జనులు సాధారణంగా నమ్మరు. పలు విధాలుగా ఆలోచిస్తారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలనుకొన్నాడేమో అని భావిస్తారు.

ఒక మారు ఒక ముస్లిం పెద్దాయన సూర్తిని కలుసుకొన్నాడు.

సూర్తి తన ఇంటి అరుగుపై కూర్చున్నాడు పెద్దాయన వెళ్లి "భాయ్‌సాబ్ నిజం చెప్పండి మీరీతిగా ఉచిత సేవలందించటంలో మీ ఆంతర్య మేమో చెప్పగలరా ?" అన్నాడు.

"ఏమీ లేదు. ఈ పని చేయాలనిపించింది. చేస్తున్నాను అంతే. ఈ పని నాకెంతో తృప్తినిస్తుంది. మరేంలేదు" అంటాడు. సూర్తి సమాధానాలతో అతడు తృప్తి చెందలేదు.

సూర్తి అతనితో మాట్లాడుతూ, "మియా మీరు నమాజ్ చేస్తుంటారా?" అని అడిగాడు.

మియా సగర్వంగా "రోజుకు అయిదు మార్లు నమాజ్ చేస్తాను" అన్నాడు.

"దానివల్ల మీకేం లభిస్తుంది?" అని అడిగాడు.

"అల్లా సంతోషిస్తాడు అంతే" అన్నాడా పెద్దాయన.

సూర్తి "అయితే నేను చేస్తున్న పని నా కెంతో తృప్తినిస్తుంది" అన్నాడు.

పెద్దాయన బదులు చెప్పలేకపోయాడు.

గుజరాత్ బిద్ గొప్ప పేరు గడించాడు. రచయితగా, వ్యంగ్య చిత్రకారుడుగా, నాటక కర్తగా అతని పేరు, గుజరాత్, హిందీ భాషీయులను ఎంతగానే ఆకర్షించాయి.

అతని రచనలకు గుజరాత్ సమ్మాన్ గౌరవ ప్రశస్తి అందుకొన్నారు. 2012 లో ఒక ఉన్నత ప్రభుత్వోద్యోగి సూర్తికి ఫోన్ చేసి, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం నుండి మీ సంస్థకు 15 లక్షల రూపాయల గ్రాంట్ మంజూరు చేయిస్తానన్నాడు. సూర్తికి ఆశ్చర్యం కలుగలేదు.

గ్రాంటు మంజూరుకు సంబంధించి అప్లికేషన్ భర్తీ చేయించే యత్నం చేస్తూ పరిచిత వ్యక్తి ఒక షరతు చెప్పాడు. "ఏమీలేదు. మీకు లభించే మొత్తం నుండి ఒక లక్ష రూపాయలు నాకు ఇవ్వాలి" అన్నాడు.

"లంచం ఇచ్చి గ్రాంట్ అందుకొనే చెడ్డ పేరు నాకొద్దు. ఆ గ్రాంట్ నాకు వద్దు" అని తిరస్కరించాడు.

సూర్తితో సంస్థ లోగోను తయారు 'టీ షర్ట్'లపై ముద్రింప చేశాడు. పెద్ద బట్టల దుకాణాల్లో ఎగ్జిబిషన్‌లలో వుంచి అమ్మే ఏర్పాటు చేశాడు. ఒక టీ షర్ట్ వెల వంద రూపాయలే ! ఇంకా ఎక్కువ ఇవ్వదలిస్తే మీ ఇష్టం అనేవాడు. కొందరు 2 వందలకు మరి కొందరు వేయి రూపాయలకు కొనేవారు అని తన అనుభవాలను చెబుతుంటాడు.

మానవుల కష్టాలను తొలగించమని వేడుకొనటానికి ఒక భక్తుడు దేవుని వద్దకు వెళ్లి ప్రార్థించాడు-

"నీవు సృష్టంచిన ప్రజల కష్టాలను తొలగించమంటాడు' అందుకే నేను నిన్ను పంపాను అన్నాడా భగవంతుడు చల్లగా" అ విషయం సూర్తి తరచూ చెబుతాడు.

'మీరున్న చోట గంగ, యమునలుండవు. కాని మీరున్న చోటే ఒక్కొక్క నీటి బొట్టును భద్ర పరచుకోవచ్చు. ఒక్కొక్క బిందువు కలిస్తే సింధువు అవుతుంది' అంటాడు అబిద్.

ఎన్ని వేల మైళ్లు వెళ్లాలన్నా ఒక్క అడుగుతోనే ప్రారంభమౌతుంది. నీటి పొదుపును అందరూ పాటించవచ్చు. ఆ శక్తి మనలోనే వుంది. మీరు పూనుకోండి. మీ ఇరుగు పొరుగు వారికి కూడా నీటి పొదుపును తెల్పండి. కొళాయిలోని నీరు వృధా కాకుండా యత్నించండి.

సూర్తి ఇతర ప్రాంతాలకు వెళ్లి తన ఉద్యమ విశేషాలను వివరిస్తారు. సూర్తి చేపట్టిన ఉద్యమాన్ని జర్మనీలోని ఒక చిత్ర నిర్మాత విన్నాడు. సూర్తిని కలుసుకొని అతని సేవల గురించి డాక్యుమెంటరీ తయారు చేశాడు.

ఏర్సస్ హోటళ్ల యజమాని సూర్తి సేవలను ప్రశంసిస్తూ, "నా వల్ల మీకేం సహాయం కావాలో చెప్పండి" అన్నాడు. కాని సూర్తి యాచనవద్దు అనుకొన్నాడు. కాని హోటళ్ల యజమాని విజ్ఞప్తి గమనించి ఇలా రాసి పంపాడు.

మీరు క్రింది సహాయమందిస్తే చాలు "మాకో చిన్న ఆఫీసు కావాలి. పనులు చేసేందుకు సిబ్బంది కావాలి. దేశ విదేశాల్లో ఉద్యమాల స్థాపనా వశ్యకతను వివరించేందుకు ఒక వెబ్‌సైట్ ఏర్పాటు చేయించండి. అర్జెంట్ పిలుపుకు స్పందించేందుకు వెళ్లే ప్లంబర్‌కు ఒక్క టూవీలర్ ఇప్పించండి ఇంతమాత్రం చాలు" అంటాడు సూర్తి.

'మహిళా వాలంటీర్ లేబర్‌కు రూ. 600 నెల వేతనం ఇప్పిస్తే మంచిది ఇంతకు మించి మీరేమి చేయనక్కరలేదు' అని రాశాడు.

పై కోర్కెలు అతని కోసం కాక, తాను చేస్తున్న సేవల విస్తృతి కోసమే అని మనం గుర్తించాలి. మన దేశంలో మరెందరో అబిద్ సూర్తిలు జన్మించాలని ఆశిద్దాం.

*- జానమద్ది హనుమచ్ఛాస్త్రి,*
*విశ్రాంత అధికారి*

# వివిధ పంటలలో సూక్ష్మపోషకాల ప్రాముఖ్యత వాటి లోపాల గుర్తింపు, సవరణ మరియు నివారణ

**మనిషి ఆరోగ్యవంతంగా ఉండటానికి సమతుల్య ఆహారం ఎలా అవసరమో అలాగే మొక్కలు కూడా ఆరోగ్యంగా పెరిగి అధిక మరియు నాణ్యమైన ఉత్పత్తులను అందించుటకు వాటికి సమతుల పోషకాల ఆవశ్యకత వుంది. పంట సాగుబడికి నీరు, ఆక్సిజన్, కార్బనమేకాకుండ స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్‌లు మరియు ఉపపోషకాలైనటువంటి సల్ఫర్, మెగ్నీషియం, కాల్షియంతో పాటు సూక్ష్మపోషక పదార్థాలైనటువంటి జింకు, ఇనుము, మాంగనీస్, రాగి, బోరాన్, క్లోరిన్ మరియు మాలిబ్డినం కూడా అత్యవసరం. ఈ సూక్ష్మ పోషక పదార్థాలను మొక్కలు చాలా తక్కువ మోతాదులో ఉపయోగించుకున్నప్పటికి వీటి కొరత ఏర్పడినపుడు మొక్క ఎదుగుదల, దిగుబడి గణనీయంగా తగ్గడమే కాకుండ ఉత్పత్తుల నాణ్యత కూడ దెబ్బతింటుంది.**

అధికోత్పత్తినిచ్చే హైబ్రిడ్ వంగడాలను పండించడం, సేంద్రియ ఎరువుల వాడకం తగ్గిపోవడం, అధికంగా కాంప్లెక్స్ ఎరువుల వాడకం వలన నేలలో పాల మరియు నల్ల చౌడు అధికంకావడము మొదలగు కారణాల వలన నేలలో సూక్ష్మ పోషకాల మోతాదు మరియు వాటి లభ్యత గూడ తక్కువ అవుతున్నది. దీని వలన వివిధ పంటలలో దిగుబడి సుమారుగా 10 నుంచి 40 శాతం వరకు తగ్గడమే కాకుండ నాణ్యత కూడా గణనీయంగా తగ్గుతుంది.

సూక్ష్మధాతు లోపాలను రాకుండ నివారించడము, లోపించిన ధాతువును ఖచ్చితంగా గుర్తించి సరైన పద్ధతిలో సరైన సమయంలో సవరించడం ద్వారా నాణ్యమైన అధిక ఉత్పత్తులను పొందవచ్చును.

### జింకు

మన రాష్ట్రంలోని సుమారు 40 శాతం నేలల్లో జింకు లోపం వున్నది. శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలో తప్ప మిగతా అన్ని జిల్లాల్లో ఈ లోపం గమనించడమైనది. జింకు ధాతువు పంట ఎదుగుదల మరియు దిగుబడిలో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ ధాతువు ఇనుము మరియు మాంగనీస్‌తో కూడి ఆకులలోని పత్రహరితం తయారీలో తోడ్పడుతుంది. జింకు ధాతువు లోపించినపుడు వివిధ పంటలలో తొలుత మొక్క క్రింది ఆకుల ఈనెల మధ్య పసుపు రంగుకు మారడం, ఆకులు పరిమాణంలో చిన్నవిగా మారడం, కణుపుల మధ్య దూరం తగ్గడం తద్వారా మొక్క ఎదుగుదల కృశించిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాక కొన్ని పంటలలో ఈ ధాతువు లోపంవల్ల పూత తగ్గడం, కాపు తగ్గిపోవడం పంట పక్వత ఆలస్యం కావడం, చిగురుటాకులు ఎండిపోవడం, లేత దశలోనే ఆకులు రాలిపోవడం వంటివి ప్రధాన లక్షణాలుగా గమనించవచ్చు.

వరిలో ఈ ధాతువు లోపించినప్పుడు ఆకులు పెలుసుగా మారి విరిచినప్పుడు 'టప్' అని శబ్దం చేస్తాయి. మొక్కజొన్న ఆకులలో తెల్లని చారలుగా ఏర్పడడం, ఆకులో తెల్లటి పొడ లాగ కన్పించడం జరుగుతుంది. వేరుశనగలో ఆకులు చిన్నవిగా మారి గుబురుగా కనిపిస్తాయి. చీని, నిమ్మ జాతి తోటలతో ఆకుల ఈ నెల మధ్య పసుపు రంగుకు మారి లేత ఆకుపచ్చగా కనిపిస్తాయి.

**జింకు లోప నివారణ, సవరణ :**

- జింకులోపము సర్వసాధారణమైన పరిస్థితులలో రైతాంగం క్రమం తప్పకుండా సూక్ష్మపోషక పదార్థమైన జింకు లభ్యస్థితిని మట్టి పరీక్ష ద్వారా కనీసం 3 పంటల కొకసారి తెలుసుకొని నివారణ, సవరణ చర్యలు తీసుకోవాలి. మట్టి పరీక్షలలో జింకు మోతాదు ఎర్రనేలల్లో కేజీకి 0.6 మి.గ్రా., నల్లనేలల్లో 0.7 మి.గ్రా. కన్నా తక్కువ వున్నట్లైతే వార్షిక పంటలకు ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేట్‌ను ఆఖరి దుక్కిలో వేసి పంటను జింకు లోపం నుంచి సంరక్షించి పంటోత్పత్తిని పంచుకొనవచ్చును.
- క్రమం తప్పకుండా, పొలంలో తగిన మోతాదులో బాగా చివికిన పశువుల ఎరువు లేక వర్మీకంపోస్టు, పచ్చిరొట్ట, చెక్కపిండి లాంటి సేంద్రీయ ఎరువులను వాడాలి. ఇందువలన భూమిలో ఉన్న ముడి జింకు మొక్కలకు లభ్య రూపంలో అందడమే కాకుండా, మనం వాడిన జింకు సల్ఫేట్ కూడ పంటకు బాగా అందేటట్లు దోహదపడుతుంది.

- పంట ఎదుగుదల స్థితిలో జింకులోప నిర్ధారణ ఆకు పరీక్ష ద్వారా లేదా లోప లక్షణాల ద్వారా చేసుకున్నప్పుడు 2 గ్రా. జింకు సల్ఫేటు లీటరు నీటికి కలిపి, వారం వ్యవధిలో పంటకాల పరిమితి, పంట ధశ, లోప తీవ్రతను బట్టి 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలి. తదుపరి సీజనులో మట్టి నమమూనా పరీక్షను తప్పక చేయించి, అవసరాన్ని బట్టి జింకు సల్ఫేట్‌ను ఆఖరి దుక్కిలో వేయాలి.
- పండ్ల తోటల విషయంలో, భూసార పరీక్షతో పాటు చెట్ల ఆకుల విశ్లేషణ ఎంతైనా అవసరం. ఎందుకంటే వయసు మీరిన కొలది, చెట్టు వేర్లు భూమి లోపలి పొరలలోకి వెళ్తాయి కాబట్టి అక్కడి పోషక పదార్థముల లభ్యతపై మట్టి పరీక్షలో ఒక్కొక్కసారి పూర్తిస్థాయి సమాచారం ఇవ్వజాలదు.
- కారు చౌడు నేలలను బాగుచేయడానికి జిప్సం వాడుతున్నప్పుడు మొదటిసారి ఎకరాకు 20-30 కిలోల జింకు సల్ఫేట్ వేయడమే కాకుండ, మొదటి 4-5 పంటలకు మొత్తం చౌడు విచ్చుకునే వరకు క్రమంగా, ప్రతి సీజనులో జింకు సల్ఫేట్‌ను వేస్తూ అవసరాన్ని బట్టి పిచికారి కూడా చేయాలి.

### ఇనుము

మన రాష్ట్రం నేలల్లో జింకు తరువాత ఎక్కువ శాతం అనగా 3-4 శాతం మట్టి నమూనాలలో ఇనుప ధాతులోపం ఉన్నట్లు గమనించబడింది. మొక్కల ఎదుగుదలకు అత్యంత ఆవశ్యకమైన పత్రహరితం అభివృద్ధికి ఇనుము అవసరం చాలా కీలకమైనది. అందువలన సాధారణంగా పంటలలో ఇనుము లోపించినపుడు, ఆకులు పత్రహరిత రహితమై పాలిపోయిన లేత పసుపు రంగు నుంచి తెల్లగా కనబడతాయి. సాధారణంగ వర్షాధారిత ప్రాంతాల నల్లరేగడి భూముల్లోను, తక్కువ ఉష్ణోగ్రత కాలంలోను ఇనుప ధాతు లోపం తాత్కాలికంగా కనిపిస్తుంది.

వరి నారుమళ్ళలో ఆకులు పాలిపోయి దీని లోపం ఎక్కువగా కనిపిస్తుంది. మొక్కజొన్నలో లేత ఆకులు పాలిపోయి ఆకు చివరి అంచుల నుండి క్రమంగా ఎండిపోతుంటుంది. వేరుశనగ పంటలో లోప తీవ్రత ఎక్కువున్నపుడు ఆకులు పలుచబడి తెల్లగా మారి పొలంలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా కినిపిస్తాయి. చెరుకు కార్శీ తోటలలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది.

అన్ని పండ్ల తోటల్లోను కొత్త చిగుళ్ళలో ఇనుము లోపం కనిపిస్తుంటుంది. చీనీ నిమ్మతోటలో ఈ లోపం కనిపించినపుడు ఆకులు పాలిపోయి చిగుళ్ళు ఎండిపోవడం సర్వసాధారణంగా గమనించవచ్చు.

**ఇనుము లోప నివారణ సవరణ :**

- పంటకు సిఫారసు చేసిన మోతాదులో సేంద్రీయ ఎరువులను వాడాలి.
- నీటి ముంపుకు గురైనప్పుడు, సుదీర్ఘమైన బెట్ట తరువాత నీరు పెట్టినపుడు ఇనుపధాతు లోపం తాత్కాలికంగా కనిపిస్తుంటుంది. కాబట్టి నిర్ధేశించిన మోతాదులో క్రమబద్ధమైన వ్యవధిలో నీటి తడులిచ్చుకోవాలి.
- మట్టి పరీక్షల్లో లభ్య ఇనుము కేజీ మట్టి నమూనాలో 4-5 గ్రాముల కన్నా తక్కువున్నపుడు నివారణ చర్యలు చేపట్టాలి.
- ఇనుపధాతు లోప నివారణకు అన్నభేదిని ఎకరాకు 10-15 కిలోల మోతాదులో వేసుకోవచ్చును. క్రమం తప్పకుండా సేంద్రీయ ఎరువులు వాడడం మట్టి, పంట మొక్కల భాగాల పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు సూక్ష్మధాతులోపాలను గమనించి సవరించడం ద్వారా నాణ్యమైన అధిక పంట ఉత్పత్తులను పొందవచ్చును. కాని భూమిలో వేయడం కన్నా పంటను బట్టి, దాని దశను బట్టి 2-5 గ్రా. అన్నభేదిని, 1-2 గ్రా. నిమ్మ ఉప్పును లీటరు నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేసుకొని లోపాన్ని సవరించాలి.

### బోరాన్

మన రాష్ట్రంలో సున్నం అధికంగా వున్న నేలల్లో బోరాను లోపం వున్నట్లు గమనించడమైనది. బోరాను లోపం సాధారణంగా తేలిక నేలల్లో, ఎక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత వున్న ప్రాంతాల్లో కనిపిస్తుంది. పంట మొక్కల ఎదుగుదలలోను, శాఖీయ పూత దశలను నిర్ధేశించడంలోను బోరాను ధాతువు ప్రముఖ పాత్ర పోషిస్తుంది. పండ్ల తోటలలో ఈ ధాతు ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉండి, లోపించినపుడు కాయలపైన పగుళ్ళు ఏర్పడి నష్టం జరుగుతుంది. కణ విభజనకు అత్యవసరమైన ఈ ధాతువు లోపించినపుడు పెరుగుతున్న చిగుళ్ళు దెబ్బతిని బహుశాఖల ఉత్పత్తి జరగడము, పూత కుదించుకుపోవడం, ఏర్పడిన చిన్న పిందెలు రాలడం, తాలు గింజలు ఏర్పడడం మొదలగు లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. క్రమేణా దీని వలన పంట ఉత్పత్తుల, నాణ్యత లోపించడం జరుగుతుంది.

బోరాను ధాతు లోపం ఎక్కువగా వేరుశనగ, ప్రత్తి, ప్రొద్దుతిరుగుడు, మామిడి, చీని నిమ్మ, కొబ్బరి తోటల్లో కనిపిస్తుంటుంది.

**బోరాను లోప నివారణ, సవరణ :**

- భూసార పరీక్షలలో కేజీ మట్టి నమూనాకు 0.5 మి.గ్రా. లభ్య

బోరాన్ వున్నప్పుడు సవరణ చర్యలు చేపట్టాలి.

- సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ ఎరువులు వాడాలి.
- పండ్ల తోటలలో అంతర పంటలుగా పచ్చిరొట్ట ఎరువులను పెంచి చెట్ల పాదులలో తొక్కించాలి.
- తీగజాతి కూరగాయలలో ఆడపూలను పెంచడానికి మొక్క రెండు నుంచి నాలుగాకుల దశలో లీటరు నీటికి 3-4 బోరాక్స్ కలిపి పిచికారి చేయాలి.
- బోరాను ధాతువును భూమిలో ఎరువుగాను, పిచికారి రూపంలోను మొక్కలకు అందించవచ్చును. భూమిలో వేయునపుడు వివిధ పంటలలో ఎకరాకు 4-6 కి, బోరాక్స్ రూపంలో అందించాలి.
- కొబ్బరి, మామిడి వంటి పండ్ల తోటలలో పిందె రాలుడు, కాయపగుళ్ళని, ఆకులు వక్రీకరణను నివారించుటకు బోరిక్ యాసిడ్‌ను 1-2 గ్రా. లీటరు నీటిలో కలిపి రెండు మూడుసార్లు 7-10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పూత, పిందె రాలడం, కాయల పగుళ్ళ నివారణకు, వేరుశనగలో కాయ నాణ్యత పెంచుటకు లీటరు నీటికి 1 గ్రా. బోరాక్స్ కలిపి పిచికారి చేయాలి.
- ప్రొద్ధుతిరుగుడు పంటలో గింజలు బాగా తయారై, పువ్వు నిండుకోవడానికి లీటరు నీటిలో 2 గ్రాముల బోరాక్స్ ను కలిపి ఎకరాకు 200 లీటర్లు చొప్పున పూత దశలో ఆకర్షక పత్రాలు తెరుచుకున్నపుడు పిచికారి చేయాలి లేదా ముందుగానే చివరి దుక్కిలో ఎకరాకు 8 కిలోల బోరాక్స్ వేసి కలియదున్నాలి.

## మాలిబ్డినం

మన రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలలో ఎత్తైన ఏజన్సీ ప్రాంతాల్లో ఆమ్ల నేలలలో ఈ లోపం ఉన్నట్లు గుర్తించడమైనది. పంటకు కావలసిన అన్ని పోషక పదార్థాలలో (అతి తక్కువ) మోతాదులో అత్యంత గ్రహింపబడేది మాలిబ్డినం. ఈ పోషక పదార్థాం అన్ని పంటల పత్ర హరితంలో భాగంగా ఉండి అపరాల జాతి పంటల నత్రజని స్థిరీకరణ ప్రక్రియలో చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మాలిబ్డినం ఇనుము ధాతువుని వివిధ భాగాలకు చేరవేసే ప్రక్రియలో కూడా సహాయ పడుతుంది. ఈ ధాతువు లోపించినపుడు, అపరాల పంటల్లో నత్రజని గ్రహించడం తగ్గి, తద్వారా ఎదుగుదల తగ్గి దిగుబడిపై ప్రభావము చూపిస్తుంది.

పప్పుజాతి పంటలలో మాలిబ్డినం లోపం వలన మొక్కలో క్రింది, మధ్య ఆకులలో ఈనెల మధ్య పత్రహరితం పోయి ఆకు అంచుల నుండి మధ్య వరకు పసుపు పచ్చగా మారిపోతుంది. మాలిబ్డినం లోప గుణాలు చాలా వరకు నత్రజని లోప గుణాలను పోలి ఉంటాయి. ధాన్య గింజ పంటలలో మాలిబ్డినం లోపం అరుదుగా కనిపిస్తుంది. ఈ పంటలలో కూడా ఈనెల మధ్య పసుపు పచ్చగా మారి లేత ఆకులు స్ప్రింగ్ వలె ముడుచుకుంటుంది.

**మాలిబ్డినం లోప నివారణ, సవరణ :**


- ఆమ్ల నేలలో ఈ ఉపపోషక లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి, ఇటువంటి నేలలను సరిదిద్దడానికి సున్నము వాడినట్లైతే, ఉదజని సూచిక పెరిగి ఉన్న మాలిబ్డినం లభ్యతను పెంచి తద్వారా లోప నివారణ జరుగుతుంది.
- క్రమం తప్పకుండా సేంద్రీయ ఎరువులను వాడాలి.
- లోపగుణాలు మొక్కల పై కనిపించినపుడు 1 గ్రా. సోడియం మాలిబ్డేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మట్టి నమూనా పరీక్షలో మాలిబ్డినం లోపం ఉన్నట్లైతే లభ్య మాలిబ్డినం కేజీకి 0.05 మి.గ్రా. కన్నా తక్కువ ఉంటుంది. అటువంటి నేలలో 100 నుండి 200 గ్రాముల సోడియం మాలిబ్డేట్‌ను వేయాలి. ఈ మోతాదు పరిమాణంలో చాలా తక్కువ కాబట్టి, పిచికారి పద్ధతిలో మాలిబ్డినం సవరణ జరిపినట్లయితే ఎక్కువ లబ్ధి పొందవచ్చు. లీటరు నీటికి 0.5 నుండి 1 గ్రా. సోడియం మాలిబ్డినం పిచికారి చేయడం ద్వారా లోవ నవరణ సమర్థవంతంగా చేసుకొనవచ్చును.

జింకు, ఇనుము, మాలిబ్డినం ధాతువులే కాకుండా ఇతర సూక్ష్మధాతువులైనటువంటి రాగి, మాంగనీసు, క్లోరీన్ వంటివి కూడా మొక్క ఎదుగుదల మరియు దిగుబడిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. మన రాష్ట్రంలోని ఒక శాతం కన్నా తక్కువ మట్టి నమూనాలలో రాగి, మంగనీసు ధాతువులు లోపించినట్లు గమనించడమైనది. మొక్కలలో కూడా ఈ ధాతులోపం చాలా తక్కువగా కనబడుతూ వుంటుంది. కాని, కొన్ని సమయాల్లో ఇతర సూక్ష్మధాతు లోపాలతో కలసి ఈ లోపలక్షణాలు బహిర్గతమౌతుంటాయి. ముఖ్యంగా సున్నం శాతం అధికంగా ఉన్న నేలల్లో బహు సూక్ష్మ పోషకాల లోపాన్ని సాధారణంగా గమినించవచ్చును. ఇటువంటి సమయాల్లో అన్ని సూక్ష్మ ధాతులోపాల మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేసి సూక్ష్మ ధాతులోపాలను సమర్థవంతంగా సవరించవచ్చును.

క్రమం తప్పకుండా సేంద్రియ ఎరువులు వాడడం మట్టి, పంట మొక్కల భాగాల పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు సూక్ష్మధాతు లోపాలను గుర్తించి సవరించడం ద్వారా నాణ్యమైన అధిక పంట ఉత్పత్తులను పొందవచ్చును.

**- ఆర్. బాలాజీ నాయక్.**

# పీసా చట్టం ననుసరించి నిర్వహించు గ్రామసభ



**షెడ్యూలు ప్రాంతాల భౌగోళిక నేపథ్యాన్ని, గిరిజనుల ప్రత్యేక జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకొని పీసా చట్టం 1996లో అమలులోకి వచ్చింది. ఈ చట్టం ననుసరించి గిరిజన ప్రాంతాల గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించవలసి ఉంటుంది.**

### గ్రామసభ నిర్వహణ-తీసుకోవలసిన జాగ్రత్తలు

- గ్రామంలోని ప్రజల ఆచార, సాంప్రదాయాలను, వారి సాంస్కృతిక విలక్షణతను, సామాజిక వనరులను కాపాడటానికి, సంరక్షించటానికి వారి ఆచారాలను అనుసరించి వివాదాలను పరిష్కరించటానికి గ్రామసభలను ఏర్పాటు చేయాలి.
- ఈ గ్రామాలు సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులు అమలు చేయడానికి ముందస్తుగా గ్రామసభ అనుమతి పొందాల్సి ఉంటుంది.
- పేదరిక నిర్మూలన, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో లబ్ధిదారులను గుర్తించి, ఎంపిక చేయడానికి గ్రామసభ నిర్వహించాలి.
- పీసా చట్టం క్రింద అమలవుతున్న ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులకు గ్రామస్థాయిలో ఖర్చు చేసిన నిధులకు వినియోగ ధృవీకరణ పత్రాలను గ్రామసభ ఆమోదించాలి.

### పీసా ప్రాంతాలలో ఈ క్రింది అంశాల విషయంగా గ్రామసభకు అధికారాలు కల్పించారు.

- మత్తు పదార్థాల వినియోగంపై నిషేధం లేదా మత్తుపదార్థాల అమ్మకం, వినియోగంపై నియంత్రణ లేదా క్రమబద్ధీకరణ చేయటానికి అధికారం.
- చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు.
- షెడ్యూల్డు ప్రాంతాల్లో భూమి అన్యాక్రాంతం కాకుండా చూపే అధికారం, చట్ట విరుద్ధంగా అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి స్వాధీన పర్చడానికి అధికారం.
- గ్రామీణ మార్కెట్టు (సంత)ల నిర్వహణకు అధికారం.
- గిరిజన ప్రజలకు రుణం ఇస్తున్న సంస్థలు, వ్యక్తులపై నియంత్రణ అధికారం.
- స్థానిక ప్రణాళికలు, వాటికి కావాల్సిన వనరులపై నియంత్రణ అధికారం.

### గ్రామపంచాయతీ సమావేశాలు

ప్రజల సమస్యలు, అవసరాలు, గ్రామాభివృద్ధి గురించి గ్రామపంచాయతీ, కార్యాచరణ కమిటీల సమావేశాలలో ప్రజా ప్రతినిధులు చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. కనీసం నెలకొకసారైనా సభ్యులను సమావేశపరచి ఎజెండా అంశాలను చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. మెజారిటీ సభ్యుల నిర్ణయాలను అమలు చేయాలి. జి.ఓ.యం.ఎస్. నెం. 227-పంచాయతీలు - 2 తేదీ: 13.04.1995 ద్వారా గ్రామ పంచాయతీ మరియు వాటి కమిటీల ప్రొసీడింగులకు సంబంధించిన నియమావళిని ప్రభుత్వం జారీ చేసింది.

### గ్రామపంచాయతీ సమావేశాలు 4 రకాలు

1. సాధారణ సమావేశం
2. అభ్యర్థన సమావేశం
3. అత్యవసర సమావేశం
4. ప్రత్యేక సమావేశం

**1. సాధారణ సమావేశం :**

సర్పంచ్ ప్రతినెల తప్పనిసరిగా ఒక సాధారణ సమావేశం నిర్వహించాలి. సమావేశపు తేదీకి స్పష్టంగా మూడు పూర్తి రోజులు

ముందుగా (నోటీసు అందినరోజు, సమావేశం రోజు మినహా) ఎజెండాతో కూడిన నోటీసును సభ్యులకు అందజేసిన తరువాత మాత్రమే సాధారణ సమావేశం నిర్వహించాలి. గ్రామపంచాయతీలో గల సభ్యులతో 1/3వ వంతు సభ్యులు హాజరైతే కానీ ఈ సమావేశం నిర్వహించరాదు.

సమావేశం నిర్వహించుటకు తేదిని/అజెండా/సమయం/ నిర్ణయంచుటకు కార్యదర్శి, సర్పంచుగారికి లిఖితపూర్వక నోటు సమర్పించవలెను. సర్పంచుగారు సమావేశము తేదీని నిర్ణయించిన, నిర్ణయించకపోయినా సమావేశం 90 రోజులలోపు నిర్వహించనట్లయితే పంచాయతీ కార్యదర్శి సెక్షన్ (31) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం - 1994 ప్రకారం క్రమశిక్షణ చర్యకు గురిఅగును.

చర్చనీయాంశాలు ఎక్కువగా ఉన్నప్పుడు సమయం చాలనప్పుడు సమావేశంలను వాయిదా వేయవచ్చు. అట్లు వాయిదాపడిన సమావేశంలకు తిరిగి నోటీసు పంపనవసరం లేదు. కానీ కొత్త అంశములు చర్చించరాదు. అయితే హాజరుకాని సభ్యులకు మాత్రం అట్టి సమావేశం ఏ తేదీకి వాయిదా నోటీసు ద్వారా తెలియజేయాలి.

**2. అభ్యర్థన సమావేశం :**

గ్రామ పంచాయతీ సమావేశాన్ని గ్రామపంచాయతీ మొత్తం సభ్యులలో కనీసం మూడవ వంతు మంది సభ్యులు వ్రాత పూర్వకంగా సమావేశం నిర్వహించమని కోరినచో సర్పంచ్ గ్రామ పంచాయితీ సమావేశం ఏర్పాటు చేయవలెను. అయితే ఆ సమావేశాన్ని ఎప్పటిలోగా ఎందునిమిత్తం ఏర్పాటు చేయవలెనని కోరుతున్నారో స్పష్టంగా తెలియజేస్తూ సమావేశానికి 10 రోజుల ముందు సర్పంచ్‌కు గానీ పంచాయతీ కార్యదర్శికి గానీ అప్పటికి కార్యలయం నడిపించుచున్న మరొక వ్యక్తికి గానీ నోటీసు అందజేయాలి. నోటీసు అందిన 5 రోజులలోగా సర్పంచ్ నోటీసులో తెలపబడిన అంశాలను చర్చించు నిమిత్తం సమావేశం ఏర్పాటుచేయాలి.

ఇట్టి సమావేశం ఏర్పాటు చేయడంలో సర్పంచ్ విఫలమైతే నోటీసులో సంతకం చేసిన సభ్యులే కనీసం 3 రోజుల వ్యవధిలో సభ్యులకు నోటీసు ఇచ్చి గడువు లోపల వారే సమావేశం నిర్వహించవచ్చు.

**3. అత్యవసర సమావేశం :**

ఏదైనా ఒక అంశంపై అత్యవసరంగా నిర్ణయం తీసుకోవలసి వచ్చినప్పుడు సభ్యులకు ఒక్కరోజు వ్యవధిలో అజెండాతో కూడిన నోటీసు అందజేసి సమావేశం నిర్వహించవచ్చు. ఆ సమావేశంలో అత్యవసరమైన విషయాలను మాత్రమే చర్చకు తీసుకొని రావాలి. సాధారణ విషయాలు చర్చించరాదు. గ్రామ పంచాయతీలో గల సభ్యులలో 1/3వ వంతు సభ్యులు హాజరైతే కానీ ఈ సమావేశం నిర్వహించరాదు.

**ఉదా :-** 1. మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య సంబంధిత అంశాలు

2. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన తక్షణ చర్యలు

3. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అత్యవసరంగా పంపవలసిన తీర్మానాలు మొదలగునవి.

**4. ప్రత్యేక సమావేశం :**

ఏదైనా ఒక ప్రత్యేక విషయంపై నిర్ణయం తీసుకొనుటకు మూడు స్పష్టమైన రోజుల వ్యవధితోనూ లేదా అంతకంటే తక్కువ వ్యవధితోనూ ఎజెండాతో కూడిన నోటీసును సభ్యులకు పంపి సమావేశం నిర్వహించాలి. ఈ సమావేశంలో చేయబడిన తీర్మానాలను మొత్తం సభ్యులలో కనీసం సగం మంది ఆమోదించాలి.

ఉదా.: - మూడు మాసాలలోపు ఏదైనా తీర్మానం రద్దుచేయడం లేదా మార్పు చేయడం.

- ఉప సర్పంచ్ ఎన్నిక
- ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం
- ఇంటి పన్నులపై ప్రత్యేక పన్ను
- ప్రత్యేక ప్రయోజనం కొరకు వ్యవసాయ భూములపై పన్ను
- ఖాళీ స్థలాలపై పన్ను

**నిర్వహించవలసిన రిజిష్టర్లు :**

1. ఎజెండా రిజిష్టర్, 2) సభ్యుల హాజరు రిజిష్టరు, 3) మినిట్స్ పుస్తకం.

**సభాధ్యక్షత :**

- సర్పంచ్ సభకు అధ్యక్షత వహించాలి.
- సర్పంచ్ హాజరుకానిచో ఉప సర్పంచ్ అధ్యక్షత వహించాలి.
- ఉప సర్పంచ్ కూడా హాజరుకానిచో సభ్యులలో ఒకరిని ఎన్నుకొని సభకు తాత్కాలిక అధ్యక్షుడుగా నియమించవచ్చు.

**సమావేశాలలో పాల్గొనే సభ్యులు :**

- గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు - వీరికి సమావేశపు తీర్మాణములపై, ఉపసర్పంచ్ ఎన్నిక, అవిశ్వాస తీర్మానములపై ఓటు వేసే అధికారం కలిగి ఉందురు.
- ఎమ్.పి.టి.సి. సభ్యులు (శాశ్వత ఆహ్వానితులు) - సమావేశపు చర్చలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వవచ్చు. కానీ తీర్మాణం పై ఓటు వేసే అధికారం లేదు.
- గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు

- ప్రజల (అధ్యక్షుని అనుమతితో)

**సమావేశం అజెండా :**

సమావేశంలో చర్చించే అంశాలను అజెండా అంటారు. అజెండాలో అంశాలను ఈ క్రింది క్రమంలో చేర్చాలి.

- గత సమావేశపు తీర్మానాలను చదివి వినిపించుట, ధృవీకరించుట.
- గత సమావేశం నుండి ఇప్పటి వరకు గల జమా ఖర్చులు, జనన మరణాల నమోదు, డిమాండు కలెక్షన్ బ్యాలెన్సు మొ॥లగు వివరాలు.
- గత సమావేశం నుండి ఇప్పటి వరకు వివిధ రకాల మంజూరీ కొరకు స్వీకరించబడిన దరఖాస్తులు
- గత సమావేశం నుండి ఇప్పటి వరకు నిర్వహించబడిన పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, మంచి నీటి సరఫరా అంశాలపై సమీక్ష.
- అభివృద్ధి పనులు
- ఇతర ముఖ్య అంశాలు ఏమైనా ఉన్న యెడల సర్పంచ్‌తో చర్చించి పంచాయతీ కార్యదర్శి వాటిని కూడా అజెండాలో చేర్చాలి.
- ''ఇతర విషయాలు అధ్యక్షుని అనుమతితో'' అని అజెండా అంశాలలో చేర్చరాదు.

**సమావేశం నోటీసు జారీచేయు విధానం :**

- ఎజెండాతో కూడిన నోటీసుపై పంచాయతీ కార్యదర్శి సంతకం చేసి సభ్యులకు పంపించాలి.
- నోటీసు జారీచేయు కాలమందు సభ్యుడు ఇంటియందు కానీ, గ్రామంలోకానీ లేనట్లైనా అట్టి నోటీసును వారి కుటుంబంలో పెద్దలకు ఎవరికైనా అందచేసి ఆ వ్యక్తి యొక్క సంతకం పొందవలెను. కుటుంబ సభ్యులు ఎవరూ లేనియెడల నౌకరు ఉన్నచో ఇచ్చి వారినుండి రశీదు పొందవలెను.
- సభ్యుడు తాత్కాలికంగా గ్రామం విడిచి వెళ్ళిన యెడల వారి అడ్రస్సు తెలుసుకొని అట్టి అడ్రస్సుకు రిజిష్టరు పోస్టు ద్వారా సదరు నోటీసు పంపవలయును.
- సభ్యుని అడ్రస్సు తెలియకపోయినను లేక వారి ఇంటియందలి సభ్యులు నోటీసు తీసుకొనుటకు నిరాకరించినను నోటీసు ప్రతిని సభ్యుని ఇంటి తలుపుకు అంటించి ఇద్దరు పెద్దల సాక్షి సంతకమును ఆఫీసు ప్రతిపై పొందవలెను.




**హాజరు :**

హాజరు పట్టీలో సమావేశానికి హాజరైన సభ్యుల యొక్క సంతకం/వేలిముద్రలు సమావేశ ప్రారంభంలోనే తీసుకోవాలి. సమావేశం చివరిలో హాజరు రిజిష్టరులో తనతోపాటు హాజరైన సభ్యుల సమయము సంఖ్యను ధృవీకరిస్తూ సంతకం చేయాలి. మధ్యలో ఎవరైనా వెళ్ళిపోయినట్లయితే ఆ విషయాన్ని నమోదు చేయాలి.

**మినిట్సు :**

గ్రామ పంచాయతీ ప్రతి సమావేశం యొక్క చర్చలను మినిట్సు పుస్తకంలో వ్రాసి సమావేశం చివరిలో సభాధ్యక్షుడు సంతకం చేయాలి. తదుపరి సమావేశంలో మినిట్సు చదివి, చదివిన విషయాన్ని రికార్డు చేయాలి. అజెండా ప్రతిపాదించిన క్రమంలోనే సమావేశం ప్రొసిడింగ్స్‌ను ప్రారంభించాలి.

**మినిట్సు వ్రాసే పద్ధతి :**

- ఎజెండా అంశాలను చదివి సభ్యుల చర్చల తర్వాత మెజారిటీ నిర్ణయం ప్రకారం తీర్మానాలను అంశాలకు ఎదురుగా రికార్డు చేయాలి.
- ఏదైనా అంశం లేదా తీర్మానం ఓటింగ్ ద్వారా నిర్ణయించబడినపుడు ఎవరెవరు అనుకూలంగా, ఎవరెవరు ప్రతికూలంగా ఓటు చేసినది రికార్డు చేయాలి.
- ఓటింగ్‌లో ఇరుపక్షాలకు సరిసమానమైన ఓట్లు వస్తే సభాధ్యక్షునకు నిర్ణయాత్మక ఓటు (కాస్టింగ్ ఓటు) ఉన్నది. అధ్యక్షుడు తన నిర్ణాయక ఓటును వినయోగించుకోవచ్చు.
- ఆమోదించిన తీర్మానం 3 నెలలలోపు రద్దు చేయరాదు.

**సమావేశ పరంగా ఇతర విషయాలు :**

- అవసరమైన సందర్భాలలో ఎన్నిసార్లైనా సమావేశాలు

నిర్వహించుకోవచ్చును.

- సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి సమావేశం యొక్క తేదీ, సమయం, స్థలం నిర్ణయిస్తారు. సమావేశం ఎజెండా కార్యదర్శి సర్పంచ్‌తో చర్చించి తయారుచేయాలి.
- కార్యదర్శి సమావేశం ఎజెండాతో కూడిన నోటీసును సమావేశాలకు మూడు పూర్తి రోజులు ముందుగా సభ్యులకు అందజేయాలి.
- సెలవు రోజులలో సమావేశం నిర్వహించరాదు.
- సమావేశం పంచాయతీ కార్యాలయంలో, కార్యాలయ వేళల్లో నిర్వహించాలి.
- ఒక సమావేశం నిర్వహించిన తరువాత 90 రోజులలోగా తిరిగి సమావేశం నిర్వహించడానికి సర్పంచ్ అనుమతి ఇవ్వనప్పుడు కార్యదర్శి తానే సమావేశం ఏర్పాటు చేయవచ్చు.
- సమావేశపు తీర్మానాల వివరాలను గ్రామ ప్రధాన భాషలోనే నమోదు చేయాలి.
- సమావేశం నిర్ణీత సమయానికి కనీస సభ్యుల సంఖ్య (కోరం) ఉండాలి. కోరం సభ ప్రారంభం నుండి సభ పూర్తి అయ్యే వరకు ఉండాలి.
- నిర్ణీత సమయం తర్వాత అరగంటలోపల కోరం కాకపోతే హాజరైన సభ్యులందరూ మరికొంత సేపు నిరీక్షించుటకు అంగీకారం తెలియజేసినప్పుడు తప్ప సమావేశం వాయిదా వేయాలి.
- తీర్మానంలు తీర్మానంల రిజిష్టరులో అధ్యక్షులు మాత్రమే వ్రాయవలెను. లేకపోతే అధ్యక్షుని అనుమతి పొందిన వ్యక్తి కార్యదర్శి వ్రాయలి.
- గ్రామ పంచాయితీ పరిధిలోని వివిధ కమిటీల సమావేశాలకు కూడా పై తెలిపిన నియమాలను పాటించాలి.
- ప్రతి కమిటీ యొక్క సమావేశపు ప్రొసీడింగులు వ్రాత పూర్వకంగా నమోదు చేయబడి గ్రామ పంచాయతీకి సమర్పించాలి.

**7. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం**

గ్రామపంచాయతీ పరిపాలనా పరంగా తీసుకున్న నిర్ణయాల అమలులలో వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేయవలసి ఉంటుంది. గ్రామపంచాయతీ పరిధిలో తీసుకుంటే ప్రభుత్వ పథకాలను అమలు చేసే యంత్రాంగం విషయంగా సుమారు 21 మందిని మనం చూడవచ్చు. ఆపై మండల స్థాయిలో, డివిజనల్ స్థాయిలో ప్రభుత్వ శాఖల అధికారులు ఉంటారు.

వీరందరితో సత్సంబంధాలు నెలకొల్పుకున్నప్పుడు మాత్రమే మంచి ఫలితాలను సాధించగలం గ్రామ పంచాయతీ స్థాయిలో, మండల ప్రజాపరిషత్ స్థాయి, డివిజనల్ స్థాయిలలో ప్రభుత్వ ప్రతినిధులు (అధికారులు) ఎవరెవరు ఉన్నారో తెలుసుకుందాం.

**గ్రామపంచాయతీ స్థాయి అధికారులు**

| క్ర. సం. | అధికారి హోదా | గ్రామ పంచాయతీలో చేయు సేవలు- |
|---|---|---|
| 1. | పంచాయతీ కార్యదర్శి | పంచాయతీ పరిపాలన |
| 2. | గ్రామ రెవెన్యూ అధికారి | గ్రామ సంబంధ భూ రికార్డులు, శాంతి భద్రతలు |
| 3. | అంగన్‌వాడీ కార్యకర్త | మాతా శిశుపోషణ, పౌష్టికాహారం |
| 4. | ఉపాధ్యాయులు | విద్య |
| 5. | సామాజిక ఆరోగ్య కార్యకర్త | ఆరోగ్య విషయం |
| 6. | ఆశా కార్యకర్త | ఆరోగ్య విషయాల ప్రచారం |
| 7. | సాక్షర భారత్ కార్యకర్త | వయోజన లేదా అనియత విద్యా |
| 8. | విద్యా వాలంటీర్ | విద్యా బోధన |
| 9. | ఫీల్డ్ అసిస్టెంట్ | ఉపాధిహామీ కూలీలకు పని కల్పించుట |
| 10 | కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ | పొదుపును ప్రోత్సహించుట, మహిళా సాధికారత |
| 11. | గోపాల మిత్ర | పశుపోషణ, రక్షణ, పాడి ఉత్పత్తి |
| 12. | పారిశుద్ధ్య పనివారు | పారిశుద్ధ్యం |
| 13. | అంగన్‌వాడీ ఆయా | పిల్లల సంరక్షణ |
| 14. | గృహనిర్మాణ వర్క్ ఇన్‌స్పెక్టర్ | గృహనిర్మాణ పర్యవేక్షణ |
| 15. | గ్రామ సహాయకులు | రెవెన్యూ సంబంధ నిధులు, శాంతి భద్రతల నివేదిక |
| 16. | కమ్యూనిటీ సర్వీస్ ప్రొవైడర్ | సామాజిక పెన్షనులు, కూలీల వేతనాలు |
| 17. | చౌకడిపో డీలరు | నిత్యావసర సరుకుల పంపిణీ |
| 18. | ఆదర్శ రైతు | రైతులకు, వ్యవసాయ అధికారులకు మధ్య సమన్వయం |
| 19. | పంచాయతీ గుమస్తా | పన్నులు, ఫీజులు వసూలు, పాలనాపరమైన సహకారం |
| 20. | విద్యుత్ శాఖ హెల్పర్ | విద్యుత్ క్రమబద్ధీకరణ |
| 21. | గ్రామీణ డాక్ సేవక్ | ఉత్తరాల బట్వాడా |

## మండల ప్రజాపరిషత్ స్థాయి అధికారులు

| క్ర. సం | అధికారి హెూదా | మండలస్థాయిలో చేసే సేవలు |
|---|---|---|
| 1. | విస్తరణాధికారి(పంచాయతీ & గ్రామీణాభివృద్ధి) | పంచాయతీల పరిపాలనలో సలహాలు, సూచనలు |
| 2. | మండల వ్యవసాయ అధికారి | వ్యవసాయ పర్యవేక్షణ, మెలకువలు తెలుపుట |
| 3. | మండల పశు వైద్యాధికారి | పశుసంరక్షణ, పాడి అభివృద్ధి |
| 4. | మండల వైద్యాధికారి | ఆరోగ్య రక్షణ |
| 5. | ఎ.పి.యమ్ (ఐ.కె.పి) | పేదరిక నిర్మూలన, పొదుపు & మహిళా సాధికారత |
| 6. | ఎ.పి.ఓ., ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్ | కూలీలకు పనులు కల్పించుట |
| 7. | మండల విద్యాధికారి (యమ్.ఇ.ఓ) | మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలి, పాఠశాలలు తనిఖీ చేయాలి. |
| 8. | సహాయ ఇంజనీరు(పి.ఆర్) | అభివృద్ధి పనులకు అంచనాలు వేయుట, పనుల తనిఖీ, చెల్లింపు మొత్తం నిర్ణయించుట |
| 9. | సహాయక ఇంజనీరు (నీటిసరఫరా & పారిశుధ్యం) | రక్షిత నీటి సరఫరా, సంపూర్ణ పారిశుధ్యం |
| 10. | సహాయ ఇంజనీర్ (విద్యుత్) | మండలంలో విద్యుత్ సంబంధ సేవలు |
| 11. | తహసీల్దారు | భూమి రికార్డుల నిర్వహణ, ప్రజాపంపిణీ నిర్వహణ, శాంతి భద్రతల వ్యవహారాలు |
| 12. | మండల అభివృద్ధి అధికారి | సామాజికాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, సాంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ |
| 13. | మహిళా శిశుసంక్షేమాధికారి | మహిళా శిశు సంరక్షణ, పౌష్టికాహారం |
| 14. | హెల్త్ విజిటర్ | ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సలహాలు |
| 15. | పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ | శాంతి భద్రతల పరిరక్షణ |
| 16. | సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎక్సైజ్) | కల్తీసారా నిరోధం |
| 17. | బ్యాంక్ మేనేజర్ | ఆర్థిక లావాదేవీలు, రుణాలు |

## డివిజనల్ స్థాయి అధికారులు

| క్ర. సం. | అధికారి హెూదా | డివిజనల్ స్థాయిలో చేయు సేవలు |
|---|---|---|
| 1. | ఎ.పి.డి. (డి.డబ్ల్యు.యం.ఎ) | వాటర్‌షెడ్ కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం అమలు పర్యవేక్షణ |
| 2. | ఎ.పి.డి (ఐ.కె.పి) | పొదుపు, మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన |
| 3. | పారిశ్రామిక ప్రోత్సహక అధికారి (ఐ.పి.ఓ) (ఇన్‌డస్ట్రియల్) | పరిశ్రమల స్థాపన, అభివృద్ధికి సహాయ సహకారాలు చేయడం. |
| 4. | డివిజనల్ పంచాయతీ అధికారి | గ్రామ పంచాయతీ పాలనపై పర్యవేక్షణ సలహాలు అందజేయడం. పంచాయతీలకు ఉప ఎన్నికల అధికారిగా ఉంటారు. |
| 5. | రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ) | భూమి రికార్డులు, ప్రజా పంపిణీ వ్యవస్థ పర్యవేక్షణ, శాంతి భద్రతలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు, న్యాయాధికారాలు |
| 6. | ఉప కార్యనిర్వహక ఇంజనీరు (పి.ఆర్) | రూ॥ 2,00,000/- విలువ గల పనులకు సాంకేతిక మంజూరి ఇస్తారు. |
| 7. | ఉప కార్యనిర్వహక ఇంజనీరు (ఆర్‌డబ్ల్యు, ఎస్) | నీటి సరఫరా పనులను రూ॥. 2,00,000/- లక్షల వరకు సాంకేతిక మంజూరి ఇస్తారు. |
| 8. | కార్య నిర్వాహక ఇంజనీరు (పి.ఆర్) | 2 లక్షల నుండి 10 లక్షల వరకు గల చెక్కులకు సాంకేతిక మంజూరి ఇస్తాడు. |
| 9. | కార్య నిర్వాహక ఇంజనీరు (ఆర్‌డబ్ల్యు.యస్) | నీటి సరఫరా పనులకు, పారిశుధ్య పనులకు 2 నుండి 10 లక్షల వరకు సాంకేతిక మంజూరి ఇస్తారు. 2 లక్షలు పైబడిన పనులకు చెక్కు మంజూరు చేస్తారు. |

ఏ స్థాయిలో ఏ ఏ అధికారులు ఎంత మంది ఉన్నారు, ఎవరెవరు ఏమి చేస్తారు అనే విషయాలను చూశాం. వీరందరిని గ్రామపంచాయతీ అవసరాలను తీర్చేందుకు అవసరమైన విధంగా వినియోగించు కోగలగాలి. అందుకు సమన్వయం చాలా అవసరం. ■



# ఆదిలాబాద్ జిల్లా నందు విపత్తు నిర్వహణ చట్టం 2005 పై జిల్లా స్థాయి అధికారులకు నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమం

**ప్రకృతిలో సంభవించే విపత్తులను ముందస్తుగా గ్రహించి వాటి ప్రభావాన్ని కొంత మేరకు తగ్గించాటానికి భారత ప్రభుత్వంచే భారత రాజ్యాంగ ఉమ్మడి జాబిత క్రింద 11 అధ్యాయాలు 79, సెక్షనులతో ఏర్పాటు చేసిన చట్టమైన "విపత్తు నిర్వహణ చట్టం - 2005" పై అదిలాబాద్ జిల్లా నందు శ్రీ అహ్మద్ బాబు, జిల్లా పాలనాధికారి / జిల్లా విపత్తు యాజమాన్య అధారిటి చైర్‌పర్సన్ అధ్యక్షతన తేది: 18-01-2014 నాడు నిర్వహించబడి, జిల్లాలో ఉన్నా విపత్కర పరిస్థితులపై హాజరైన అధికారులతో చర్చించారు.**

ప్రథమంగా శ్రీ అహ్మద్ బాబు, జిల్లా పాలనాధికారి / జిల్లా విపత్తు యాజమాన్య అధారిటి చైర్‌పర్సన్ గారు మాట్లాడుతూ 13వ ఆర్థిక సంఘ ప్రణాళిక క్రింద విపత్కర పరిస్థితులను ఎదురుకొనుటకు (5) సంవత్సరాలకు 2010 నుండి 2015 లకు సంవత్సరం ఒక్కంటికి రూ.6.00 కోట్ల రూపాయల చొప్పున మొత్తం (5) సంవత్సరాలకు రూ.30 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు, వాటిలో ఆదిలాబాద్ జిల్లా రూ. 9.80 లక్షలు కేటాయించబడినవని తెలిపినారు. జిల్లా పరిస్థితుల దృష్ట్యా శాశ్వతంగా ఉండేలా ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంకల్పించినారు. త్వరలోనే అన్ని శాఖల ముఖ్య అధికారులు మొదలు కొని గ్రామస్థాయి అధికారులకు, గ్రామ ప్రజా ప్రతినిధుల వరకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులకు తెలుపుతూ, విపత్తులు సంభవించే అవకాశం ఉందని హెచ్చరికలు వచ్చిన వెంటనే సంభంధిత శాఖ అధికారి వెంటనే స్వయంగా అప్రమత్తమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆదిలాబాద్ జిల్లాలో వాతావరణ పరంగా ఎండకాలంలో అధిక ఉష్ణోగ్రతలు, చలికాలం కనిష్ఠ ఉష్ణోగ్రతలు, వర్షాకాలంలో అధిక వర్షాలు నమోదు అవుతాయని తెలుపుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో ఏ ప్రాంతంలో లేని విధంగా అధిక వర్షాలతో జిల్లాలోని నదులు, వాగుల పొంగి అధిక ప్రాంతం ప్రతికూల పరిస్థితులను ఎదురుకొన్నదని,




జిల్లాలోని వివిధ ప్రవాహాల్లో పలువురు సైతం ప్రాణాలను కోల్పోవడం జరిగిందని గుర్తుచేస్తూ ఈ నష్టం చట్టాల పై అవగాహన లేమితోనే జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రకృతి వైపరీత్యాలకు అధికంగా ప్రభావితం అయ్యే గ్రామాలలో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు మొదలుకొని అందరిని భాగస్వాములను చేస్తూ అందరి సహకారంతో ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేస్తే కొంత వరకైనా నష్టాలను తగ్గించవచ్చు అని పేర్కొన్నారు. దీనిలో భాగంగా వివిధ శాఖలకు చెందిన ఐదుగురు సిబ్బంది అపార్డ్, హైదరాబాద్ నందు శిక్షణ పొంది వచ్చారని వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు విపత్తుల నిర్వహణ ప్రణాళికపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు హాజరైనారు.

**- కె. శారధ, డి.టి.యం.**



మల్లె పూల సాగు వలన రైతులకు మంచి లాభం రావటంతో వారి ఆర్థిక స్తోమత కూడా పెంపొందడం జరుగుతున్నది. పట్టణాలలో, పల్లెలలో కూడా ఈ పూలను ఎక్కువగా వాడుతున్నారు. మల్లె తోట ఒక సారి నాటితే 15 ఏళ్ళ దాకా పూల దిగుబడిని రైతులు పొందవచ్చును. ఈ పూలలో మూడు ముఖ్యమైన రకాలు సాగుచేయవచ్చును.

(1) జాస్మినం ఆరికులేటం (పారిమల్లె) : దీనిలో కో-1, కో-2 రకాలు ఉన్నాయి. పూలు తెలుపు రంగులో సుగంధ భరితంగా ఉంటాయి. అత్తర్ల తయారీలో వాడతారు. ఎకరానికి 8 టన్నులు మల్లె పూలు పొందవచ్చు.

# మల్లె, కనకాంబరం పూలతోటల సాగు రైతులకు లాభదాయకం

(2) జాస్మినం సాంబక్ (రామనాథపురం గుండు మల్లె), బోయా రకాలు

ఈ పూల మొక్కలు గుబురుగా, పొట్టిగా పెరుగుతాయి. అరేబియన్ జాస్మిన్ ఎప్పటికప్పుడు పచ్చగా ఉండి, నెమ్మదిగా పెరుగుతుంది. మంచి సువాసనతో 3-12 గుత్తులలో ఒక వరుస రేకులతో గాని, ఎక్కువ రేకులలో గాని పూస్తుంది. ఈ రకాన్ని ఉత్తరాదిన మోతియా లేక మోగ్రా అంటారు. దక్షణాదిన రెండు వరుసలదాన్ని దొంతర మల్లె అని పెద్ద పరిమాణంలో ఉండే రెండు రేకుల వరుసల దాన్ని బొడ్డుమల్లె అని అంటారు.

(3) జాస్మిన్ గ్రాండి ఫ్లోరం

జాజి, ఛమేలి జాతి మల్లెలు సాగుచేస్తారు. దీనిలో కో-1, కో-2, అర్క సురభి రకాలు మేలైనవి. మల్లె, జాజి మల్లెలను ఉష్ణ, సమశీతల ప్రాంతాలలో సాగు చేయవచ్చును.

## నేలలు, వాతావరణం

మల్లె మంచి సారవంతమైన భూమిలో పెరుగుతుంది. కాని ఒండ్రు నేలలోను, ఇసుక నేలలోను, నీటి సదుపాయం ఉన్నప్పుడు మంచి ఫలితాలను ఇస్తుంది. నీరు నిలువ ఉంటే ఈ మొక్కలు చనిపోతాయి. వేసవిలో ఎక్కువగాను, శీతాకాలంలో తక్కువగాను పూస్తుంది.



## నేల తయారీ, నాటటం

నేలలను బాగా దుక్కి చేయాలి. 60 x 60 x 60 సెం.మీ. గుంతలు తీసి ఆ గుంతలలో తీసిన పై మట్టికి పశువుల ఎరువును చేర్చి కలిపి నింపాలి. వర్షాకాలం ప్రారంభమైన వెంటనే మొక్కలు నాటుకోవాలి. 2 x 1.5 మీ. దూరంలో నాటినట్లయితే హెక్టారుకు 3,333 నాటు మొక్కలు సరిపోతాయి.

## ఎరువులు

ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో భూమిని లోతుగా బాగా దున్ని ఒక్కో కుదురుకు 120 గ్రాముల భాస్వరం 240 గ్రా. పొటాష్ ఇచ్చే ఎరువులను వేయాలి. సాంబక్ రకాలు వేసవిలో విరివిగా పూస్తాయి. జనవరిలో తీగలను సగానికి కత్తిరించి వేళ్ళను కొద్ది రోజులు బహిర్గతం చేయాలి. ఆ తర్వాత పశువుల ఎరువును 65 కిలోల చొప్పున వేయాలి. అప్పుడు నీటిని నిదానంగా ఇస్తూ, మొగ్గలు ప్రారంభం అయిన తర్వాత నీటి పరిమాణం పెంచాలి. సాంబక్ హెక్టారుకు 2500 - 3000 కిలోల పువ్వులను పూస్తే, తీగ రకాలు 500 నుండి 600 కిలోల వరకు పూస్తాయి.

## నీటి యాజమాన్యం

కొమ్మ కత్తిరింపుల తర్వాత నీరు కట్టటం వలన మొక్కలు కొత్తగా చిగురిస్తాయి. నేల స్వభావాన్ని బట్టి 8-10 రోజులకు ఒకసారి తడి ఇవ్వాలి. డ్రిప్ ద్వారా కూడా నీటి సదుపాయం కల్పించవచ్చును.

## దిగుబడి

పూల దిగుబడి పెంచడానికి లీటరు నీటికి 2.5 గ్రాముల జింక్ సల్ఫేట్, 5 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ సూక్ష్మ ధాతువులను కలిపి రెండు, మూడు దఫాలుగా పిచికారి చేయాలి. మొక్కలు నాటిన 6 నెలల

తర్వాత పూత ప్రారంభమై మొక్క పెరిగే కొద్దీ దిగుబడి అధికమవుతుంది. ఎకరానికి సుమారు 3-4 టన్నుల దిగుబడి పొందవచ్చును.

## సస్య రక్షణ చర్యలు

*మొగ్గ తొలిచే పురుగు :* పురుగు లార్వా, పువ్వు మొగ్గలోనికి చొచ్చుకొని పోయి పూల భాగాలను తినేస్తూ తీవ్ర దశలో మొగ్గలన్నింటినీ ఒక దగ్గరికి చేర్చి ముడుచుకుపోయేటట్లు చేస్తుంది. నివారణకి గాను మలాథియాన్, లేక క్వినాల్‌పాస్ లీటరు నీటికి 2 మి.లీ. మందును కలిపి పిచికారి చేయాలి.

*నల్లి:* ఈ పురుగు ఉధృతి పొడి వాతావరణంలో ఎక్కువగా ఉంటుంది. పురుగులు ఆకు అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వలన ఆకులు పసుపు రంగుకు మారి రాలిపోతాయి. నివారణకు గాను గంధకపు పొడిని ఎకరాకు 8-10 కిలోల చొప్పున చల్లు కోవాలి.

## తెగుళ్ళు

*ఆకు ఎండు:* తెగులు ఆశించిన ఆకులు దళసరిగా మారుతాయి. ఆకు పైభాగంలో ఎరుపురంగు మచ్చలు ఏర్పడతాయి. తీవ్ర దశలో 50 శాతం వరకు దిగుబడి తగ్గుతుంది. నివారణకు మాంకోజెబ్ 3 గ్రా. లేక కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## సాగు

విత్తనాలను కాప్టాన్ / బావిస్టిన్ 2 గ్రా. కిలో విత్తనానికి శుద్ధి చేసి ఎత్తయి నారు మళ్ళలో జూన్ - జులై మాసాలలో విత్తుకోవాలి. 4-5 జతల ఆకులు తొడిగిన 50-60 రోజుల వయసు మొక్కల్ని 60 సెం. మీ. ఎడంగా చేసిన బోదెల అంచుల్లో 30 సె. మీ. ఎడంగా నాటాలి. ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువులో పాటు, 14 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్ ఎరువులను దుక్కిలో వేసి దున్నాలి.

అటు పిమ్మట 15-20 కిలోల నత్రజని ఎరువును 2 దఫాలుగా నాటిన 3 నెలలకు మరియు 8-9 నెలలకు పై పాటుగా వేసుకోవాలి. నెలకోసారి 2 శాతం యూరియా పిచికారి చేయాలి. సూక్ష్మధాతుల లోప నివారణకు నెలకోసారి ఒక శాతం ఫెర్రస్ సల్ఫేట్, రెండు నెలల కొకసారి 0.5 శాతం జింక్- సల్ఫేట్ పిచికారి చేయాలి. 4-5 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

## పూల కోత - దిగుబడి

నాటిన 2-3 నెలల తర్వాత పూత ప్రారంభమై సంవత్సరం పొడవునా పుష్పిస్తాయి.



*ఎండు తెగులు:* తెగులు తొలి దశలో మొక్క క్రింది భాగం ఆకులు ఎండిపోతాయి. అటు పిమ్మట పై భాగాన ఉన్న ఆకులు కూడా ఎండి రాలిపోతాయి. తీవ్ర దశలో మొక్కంతా ఎండి చనిపోతుంది. నివారణకు మొక్కల చుట్టూ కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటిలో కలిపి భూమిని తడపాలి.

# కనకాంబరం

సాంప్రదాయకంగా సాగు చేస్తున్న పూలలో కనకాంబరం ముఖ్యమైనది. దక్షిణ భారతదేశంలో కనకాంబరాన్ని వాణిజ్య పరంగా సాగు చేస్తున్నారు. ఇది బహు వార్షిక పూలతోట. వాతావరణంలో హెచ్చుతగ్గులను బాగా తట్టుకొంటుంది. అతిశీతలం, మంచును తట్టు కోలేదు. అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చును. సారవంతమైన ఒండ్రు నేలలు అనుకూలం.

## రకాలు

ప్రాంతీయంగా వివిధ రంగుల్లో పుష్పించే రకాలు (అరంజి, ఎరుపు, గులాబి, పసుపు) ఉన్నాయి. ఐఐహెచ్ఆర్, బెంగుళూర్ వారు రూపొందించిన అర్క కనక, అర్క అంబర్, ఆరెంజ్, ఢిల్లీ (నారింజ రంగుపూలు) అనువైనవి.

## సస్య రక్షణ - పురుగులు

*నులి పురుగులు - నివారణ :* నారుమడిలో చదరపు మీటరుకి 25 గ్రా. ఫొరెట్ 10 జి గుళికలు వేయాలి.

*తెల్లదోమ - నివారణ :* మోటాసిడ్ లేదా ఫాసలోన్ 2 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

*పెంకు పురుగులు - నివారణ :* మోటాసిడ్ లేదా ఫాసలోన్ 2 మీ.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ఎండు తెగుళ్ళు - నివారణ

పరిశుద్ధమైన పద్ధతులు పాటించాలి. మురుగు నీరు తీసివేయాలి. నులి పురుగుల నివారణకు పోలరైజేషన్ చేయాలి. భూమిలో వేపచెక్క పూరడాన్ గుళికలను చదరపు మీటరుకు 25 గ్రా. వేయాలి. భూమిలో లీటరు నీటికి 2 గ్రా. బినోమిల్ లేదా 3 గ్రా. మాంకోజెబ్ కలిపిన ద్రావణంతో తడపాలి. నారు మొక్కలను బినోమిల్ (2 గ్రా.) లీటరు నీటికి కార్బండజిమ్ (1 గ్రా / లీ) ద్రావణంలో ముంచి నాటాలి.

*- యం. మొగులయ్య, ఎం.ఎస్.సి. (ఎజి)*
*ఫ్యాకల్టీ (సి.యన్.ఆర్.యమ్.)*





# మధుమేహాన్ని నియంత్రించే పొడపత్రి

**ఆంధ్రప్రదేశ్‌లో ఏటా మధుమేహం (డయాబెటిస్)తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ జనాభాలో 40 శాతానికి చేరుకుందని వైద్య సాంకేతిక నిపుణుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.**

ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, జీవనశైలి, మానసిక వత్తిళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ అలవాట్ల కారణంగా మధుమేహం బారిన పడే వారి సంఖ్య నానాటికీ ఎక్కువవుతోంది.

వ్యాధి నివారణకు ఎన్నో అల్లోపతిక్ మందులు ఉపయోగిస్తున్నా, వాటివల్ల రోగులకు వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని వైద్య శాస్త్రవేత్తలు అంటున్నారు.

ఆయుర్వేద వైద్య విధానంలో మన గ్రామీణ అటవీ ప్రాంతంలో ముళ్ల పొదలపై పెరిగే పొడపత్రి, గూడ్‌మార్, మధునాశిని అనే పేర్లతో ప్రచారంలో ఉంది. ఆయుర్వేద వైద్యులకు గతంలో పొడపత్రి గురించి తెలిసిందే! ప్రస్తుతం జపాన్ దేశంలో టోక్యో నగరంలోని థాయ్‌నిప్పాన్ అనే కంపెనీకి పొడపత్రని డయాబెటిస్ నియంత్రించే మొక్కగా ఉపయోగించాలని పేటెంట్ హక్కును యురోపియన్ పేటెంట్ సంస్థ ఇచ్చింది. వాస్తవంగా ఇది జపాన్ దేశంలో దొరకే మొక్క కాకపోవడంతో పొడపత్రిని ఆంధ్రప్రదేశ్ నుండి జపాన్‌తో పాటు మరో మూడు దేశాలు విరివిగా దిగుమతి చేసుకుంటున్నాయి.

మధుమేహ వ్యాధికి మాత్రల రూపంలో వాడే మందులలో కేవలం 54 శాతం మాత్రమే రక్తంలో చక్కెరను నియంత్రించే శక్తి ఉంది. అందుకే కొంత మంది రోగులకు ఇన్సులిన్ ఇంజక్షన్ ద్వారా నియంత్రణ కొనసాగిస్తున్న విషయం మనకు తెలిసిందే. అతిమూత్రాన్ని కంటి జబ్బులను సమర్ధవంతంగా నయంచేస్తుందని గిరిజనులు, గొర్ల కాపరులతో పాటు అయుర్వేధ వైద్యులు కూడా పొడపత్రి మందు మొక్క సుగుణాలు వివరించారు.

### డయాబెటిస్ టీ

పొడపత్రి ఆకులను నీడలో ఎండించి పొడిచేసి టీ పొడితో సమపాళ్ళలో టీ చేసుకొని తాగితే మధుమేహం అదుపులో ఉంటుందని పలువురు మధుమేహగ్రస్తుల నుండి సేకరించిన అనుభవాలు చెప్తున్నాయి.

పొడపత్రి చూర్ణం శరీరంలోని ప్యాంక్రియాసిస్ అనే అవయవాన్ని చైతన్యపరిచి ఇన్సులిన్‌ను నేరుగా రక్తంలో ఉత్పత్తి చేసి చక్కెర శాతాన్ని సమర్ధవంతంగా తగ్గిస్తుంది. వ్యాధి తీవ్రతను బట్టి మూడు గ్రాముల నుండి అయిదు గ్రాముల పొడపత్రి చూర్ణం తీసుకుంటే చక్కెర వ్యాధి నియంత్రణలో ఉంటుందని పలువురి అనుభవాల ద్వారా తెలుస్తోంది.

పొడపత్రి చూర్ణంతో పాటు అల్లనేరేడు గింజల చూర్ణం, ఉసిరి, తులసి, ఆకుల చూర్ణం మంచినీటితో సేవిస్తే మధుమేహం అదుపులో ఉంటుందనడంలో సందేహం లేదు. పొడపత్రి మొక్క తీగ ఆకారంలో ఉండి ముళ్ల చెట్ల పైన మాత్రమే పెరిగే మొక్క, ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో పసుపు రంగు పుష్పాలు గుత్తులు గుత్తులుగా వికసిస్తాయి. ముఖ్య విషయం ఏమిటంటే జంతువులపై జరిపిన ప్రయోగశాలలో రసాయన ఔషధాల కన్నా మూలికలు, సురక్షితమైనవిగా ఆయుర్వేద వైద్య విధానాలు సూచిస్తున్నాయి. అందుకోసం పొడపత్రిని మధుమేహం రోగులు వాడి తోటి రోగులకు సూచనలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### మధుసంజీవని మాత్రల రూపంలో

భోజనం తర్వాత ఈ ప్యాకెట్‌లోని మాత్ర ఉదయం ఒక మాత్ర, సాయంత్రం మంచినీటితో సేవించాలి. పత్యం ఉదయం పరి అన్నం, సాయంత్రం జొన్నరొట్టె తీసుకోవాలి. ఉదయం ఇడ్లీ లేక ఒట్స్ అవసరం మేరక టిఫిన్‌గా తినాలి. టీ, కాఫీ, స్వీట్లు, వంకాయ, అలుగడ్డ, పొగ, మధ్యపానం నిషేధం. ఉదయంపూట వేగంగా కిలోమీటర్ నడక తప్పనిసరిగా పాటించాలి. గ్రామాల్లో ప్రకృతిసిద్ధంగా లభించే అకు కూరలు తీగబచ్చలి, పొన్నగంటి, నీరుగొరిమిడి, తోటకూర, మునగాకు కూర, మెంతి, కరివేపాకు కూరతో పాటు నేలమొలక, కాకర, బోడకాకర మొ॥ కూరగాయలను వీలైనంత వరకు తీసుకునే ఆహారంలో చేర్చాలి.

### పండ్లు

మధుమేహగ్రస్తులు ఆకుకూరలతోపాటు బొప్పాయి, దానిమ్మ, జామ, అల్లనేరేడు, ఆపిల్, బత్తాయి, పండ్లు విధిగా తినవచ్చు. ■



# పల్లెల్లో పుట్టి, పెరిగిన ప్రతిభావంతుడు పింగళి లక్ష్మీకాంతం

పల్లెటూళ్ళు పాడి-పంటలకు మాత్రమే నిలయాలు కాదు. నయనానంద కరమైన సుందర దృశ్యాలకు మాత్రమే పరిమితం కాదు. కళా, సాహిత్య సుమ సౌరభాలు అందించటంలో కూడా ముందుంటాయని కొన్ని గ్రామాలు రుజువు చేశాయి. జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ 'నందమూరు' అనే కుగ్రామంలో జన్మించారు. జాతీయ పతాకానికి రూపకల్పన చేసి, భారత జాతిచే "జేజే"లు అందుకొంటున్న పింగళి వెంకయ్య 'భట్ల పెనుమర్రు' అనే గ్రామంలో జన్మించారు. రాజకీయాలను కొత్త మలుపులు తిప్పి, పద్మశ్రీ అవార్డును సైతం అందుకొన్న నటరత్న నందమూరి తారక రామారావు 'నిమ్మకూరు' గ్రామంలో జన్మించారు. తెలుగు సినీ లోకంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహించి; 'పద్మశ్రీ' అవార్డు అందుకొన్న నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు 'వెంకట రామాపురం' అనే గ్రామంలో జన్మించారు. ఇలా చెప్పకుంటూ పోతే పల్లెల్లో జన్మించి, దేశం ఎల్లలు దాటిన కీర్తి, ప్రతిష్టలను స్వంతం చేసుకొన్న చాలా మంది చరిత్ర పుటల్లో మనకు కనిపిస్తారు. మన మిపుడు చెప్పకోబోయే, జంటకవులలో ఒక రైన పింగళి లక్ష్మీకాంతం కూడా 'అర్నమూరు' అనే గ్రామంలో జన్మించి, 'చిట్టూర్పు' అనే చిన్న గ్రామంలో పెరిగి, విద్యా భ్యాసం చేశారు. మహానటునిగా, శతావధానిగా, పరిశోధక పండితునిగా, ఆకాశ వాణి ప్రయోక్తగా, బహు గ్రంథ కర్తగా చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోవటంతో పాటు; ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు అధ్యక్షులుగా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసరుగా, డీన్ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజస్‌గా, మహా సారస్వత జ్యోతిగా విద్యార్థులను తీర్చిదిద్దారు.

పింగళి లక్ష్మీ కాంతం 1894 జనవరి 10న (ఒకప్పటి బందరు తాలూకా, ప్రస్తుత పెడన మండలం) అర్నమూరు అనే గ్రామంలో జన్మించారు. తల్లి కుటుంబమ్మ, తండ్రి వెంకటరత్నం. వీరిది దివి సీమలోని చల్లపల్లి దగ్గరలో వున్న చిట్టూర్పు అనే చిరుగ్రామం. లక్ష్మీ కాంతం అమ్మమ్మగారిల్లయిన అర్మమూరు లో జన్మించినా పెరిగింది, విద్యా బుద్ధులు నేర్చుకొన్నది చిట్టూర్పులోనే. హైస్కులులో చదివే

రోజుల్లో కాక తాళీయంగా నటించాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. తండ్రి మరణానంతరం ఆనాటకాలే జీవనభృతికి నటుడుగా మార్గాలయ్యాయి.

ప్రారంభించి చిన్న చిన్న ప్రాత్రలకు పరిమితమైన లక్ష్మీ కాంతం, అటు తర్వాత పౌరాణిక, చారిత్రకాల్లో ప్రధాన భూమికలు పోషించి, ప్రేక్షకులను మెప్పించేవారు. ఒక వైపు చదువు సాగిస్తూ, మరో వైపు జీవన సమరం సాగించటం కోసం నాటకాల్లో నటిస్తూ స్కూలు ఫైనల్ పరీక్షల్లి ఉత్తీర్ణులైనారు. అటు తర్వాత బందరు రాయల్ థియేటర్‌లో చేరి రాణించారు. 'పాండవోద్యోగ విజయం' నాటకంలో ధర్మరాజు; గయో పాఖ్యనం' గయుడు, అర్జనుడు, 'పాదుకా పట్టాభిషేకం'లో భరతుడు లాంటి పౌరాణిక పాత్రల్లో లీలవై, ప్రేక్షకులను రంజింపజేసేవారు. 'బొబ్బిలియుద్ధం' లో రంగారావు, బుస్సీ పాత్రలు, 'రసపుత్రవిజయం'లో రాజసింహుడు; ప్రతాప రుద్రీయం'లో విద్యానాధుడు లాంటి పాత్రలు ధరించేవారు. 'నరకాసుర వధ'లో మణిభద్రుడు, 'చిత్రనళయం'లో భాహుకుడు; 'సారంగధర'లో సారంగధరుడు, 'మృచ్ఛకటికం'లో చారుదత్తుడు లాంటి విభిన్న మనస్వత్వాలు గల పాత్రలను పోషించిన లక్ష్మి కాంతం, సాంఘిక నాటకాల్లో కూడా అదే బాణీలో నటించి 'సెహబాస్' అని పించుకొన్నారు. 'కన్యా శుల్కం' లో గిరీశం, 'కంఠాభరణం'లో కృష్ణా పాత్రలను ధరించి ప్రేక్షక హృదయాల్లో చెరగని ముద్రవేశారు.

కాలక్రమంలో ప్రముఖులతో పరిచయం ఏర్పడింది. పెద్ద బాలశిక్షతో ప్రారంభమైన విద్యాభ్యాసం మద్రాసు విశ్వవిద్యాలయం 'బంగారు పతకం' అందుకునే స్థాయికి పెంగళి లక్ష్మి కాంతంను పెచ్చింది. బందరులో చదువుకొనే రోజుల్లోనే చెళ్ళ పిళ్ళవారితో పరిచయమైంది. ఆ పరిచయం దినదినాభివృద్ధి చెంది, సాహితలోకపు విను వీధుల్లో విహరించటానికి కారణమైంది. అప్పటికే తిరుపతి వేంకట కవులు అవధానాలు నిర్వహించటంతో దిట్టలుగా తయారయ్యారు. వారు ఎక్కడ అవధానం నిర్వహించిన, అక్కడ పాండవోద్యోగ విజయం ప్రదర్శించటం, లక్ష్మీకాంతం ధర్మరాజు పాత్ర ధరించటం ఆనవాయితగా మారి పొయింది. నాటకాలను వృత్తిగా స్వీకరించినా, చదువును మాత్రం అశ్రద్ధ చేయలేదు. తెలుగును అభిమాన విషయంగా చేపట్టి యం.ఎ. ప్రథమ శ్రేణిలో ఉత్తర్ణులయ్యారు. పింగళికి కాటూరి తోడయ్యారు. ఇద్దరూ జంట కవులయ్యారు. బందరులో, బుట్టాయి పేటవున్న శ్రీ సీతారామ స్వామీ ఆలయంలో ఈ జంటకవులు 1917లో ఆంజనేయ స్వామిపై అశువుగా ఒక శతకం చెప్పారు. ఇదే ఆ జంట తొలిరచన. అప్పటికి లక్ష్మీకాంతం వయస్సు 23 ఏళ్ళు మాత్రమే. ఈ జంట కవులు అటు తర్వాత అష్టావధానాలు, శతవధానాలు పెక్కు నిర్వహించారు. వీరిబృహత్ కావ్యము 'సౌందరనందము', అశ్వఘోషుడు సంస్కృతంలో రచించినది దీనికి మాతృక అంటారు. తెలుగులో వెలువడిన ప్రసిద్ధ చారిత్రక పంచకావ్యాలలో ఇది మొదటిది గా చెప్పబడుతుంది.

1929 లో విక్టర్ హ్యూగో రచించిన 'బగ్జార్గర్' అనే నవలను లక్ష్మీ కాంతం తెలుగులో కి అనువాదించారు. బ్రిటిష్ చరిత్రను కూడా పింగళి ఆంధ్రం లోని అనువదించగ, ఇండియన్ పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించారు. నాటకాలకు, సాహిత్య కార్యక్రమాలకు పరిమితం కాకుండా 1931లో ఉద్యోగంలో ప్రవేశించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు లక్ష్మీకాంతం ను తెలుగు శాఖలో ఉపన్యావకులుగా నియమించారు. అనతి కాలంలో శాఖాధ్యక్షులు గా పదోన్నతి పొందారు. 1944 లో రీడరు గా నియమితులయ్యారు. 1949లో ఆంధ్ర విశ్వవిధ్యలయం తెలుగు శాఖాధ్యక్షులుగా పదవీ విరమణ చేశారు. అయిదేళ్ళ విరామం అనంతరం విజయవాడ - ఆకాశ వాణిలో ప్రవేశించి, సుమారు 8 ఏళ్ళు శ్రోతలను రంజింపజేశారు. 1954 లో ఆకాశ వాణిలో ప్రొడ్యుసర్ గా ప్రవేశించి, అటు తర్వాత ఆకాశ వాణి నిర్వాహకులకు సలహా దారుగా కొనసాగారు. పలు సంగీత, సాహిత్య కార్యక్రమాలకు శ్రోతలకు అందించారు. దాదాపు 30 సంస్కృత నాటకాలను భారతీయ భాషల్లో ప్రసారం చేశారు. ఆకాశ వాణిలో కొనసాగుతున్నపుడే తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆహ్వానం అందుకొన్నారు. 1961లో విశ్వ విద్యాలయంలో తెలుగు శాఖ ఆచార్య పదవిని చేపట్టారు. నాలుగేళ్ళు సమర్థవంతంగా ఆ పదవిలో కొనసాగారు. తెలుగు అకాడమీ విధ్యావిషయక స్థాయి సంఘాధ్యక్షులుగా కొనసాగారు.

1970 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో విశిష్ట సభ్యత్వం లభించింది. ఆ ఏడాదే శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. 1949-1954 మధ్య కాలంలో తంజా వురులోని సరస్వతీ మహల్ గ్రంథాలయంలోని పెక్కు అముద్రి తగ్రంథాలను తిరగ రాయించారు. ద్విపద ఆంధ్ర మరో భారతాన్ని ఆవిష్కరించి, ప్రచురించారు. యక్షగాన మూల ప్రచురణకు దోహద పడ్డారు. 1972 లో హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారు. వీరిజననానికి, మరణానికి కూడా అవినాభావం వుందనిపిస్తుంది. 1894 జనవరి 10న జన్మించిన లక్ష్మీ కాంతం 1972లో అదే జనవరి 10న మరణించటం యాధృచ్ఛికమైన, విశేషింప దగిన విషయం

**- దాసరి అళ్వరస్వామి,**
**ఫ్రీలాన్స్ రచయిత**

# అభివృద్ధి పథంలో సహభాగ శిక్షణ



**వయోజనులకు శిక్షణ ఇవ్వాలంటే శిక్షణలోని రకాలు, కొన్ని ప్రత్యేక మెళకువలు తెలిసివుండాలి. వయోజనులైన శిక్షితుల అభిప్రాయా లను గౌరవించి వారు నేర్చుకునే స్థాయికి అనుగుణంగా శిక్షణా ప్రణాళిక ఉన్నపుడే శిక్షణ ప్రభావం చక్కగా ఉంటుంది.**

**చక్కనైన శిక్షణకు కొన్ని సూచనలు :**

## శిక్షణ రకాలు

1. సాంప్రదాయ శిక్షణ 2. సహభాగ శిక్షణ

**సాంప్రదాయ శిక్షణ**


- ఈ విధానంలో ఏమి చెప్పాలో ఏ విధంగా నేర్పించాలో శిక్షకుడే నిర్ణయిస్తాడు.
- శిక్షకుడికి మాత్రమే అంతా తెలుసు, అభ్యాసకులకు ఏమీ తెలియదు అని నమ్మకం.
- అభ్యాసకులకు చెప్పింది వినడం, స్తబ్ధంగా నేర్చుకోవడం తప్ప వేరే పాత్రలేదు.
- ఈ విధానంలో శిక్షకులు మాత్రమే కేంద్ర బిందువుగా ఉంటారు.

**సాంప్రదాయ శిక్షణలో ఉన్న నిగూఢమైన నమ్మకాలు**

- అభ్యాసకుల విషయ జ్ఞానార్జన తదుపరి కార్యాచరణ రూపానికి దారి తీస్తుంది.
- తనకోసం నేర్చుకోవడం వల్ల వ్యక్తి తన పనిలో అభివృద్ధి సాధిస్తాడు.
- పాల్గొనే వ్యక్తులు శిక్షకుడు నేర్పించినది నేర్చుకుంటారు.
- నేర్చుకోవడం అనేది అభ్యాసకులు నేర్చుకునే సామర్థ్యం మీద, శిక్షకుడి నేర్పించే స్తోమత మీద ఆధారపడిన కార్యక్రమం.
- శిక్షణ నిర్వహణ శిక్షకుడు, శిక్షణా సంస్థల బాధ్యత.


**శిక్షణ అనగా :**

- ప్రణాళిక, పద్ధతి ప్రకారం చేసే విషయ సముపార్జన / మంచి దృక్పధాలకు దారితీసే కార్యక్రమం




- అనుభవ పూర్వకంగా నేర్చుకోవటం
- కార్యక్రమాలు 'సమర్థవంతంగా' పూర్తి చేసే విధానం తెలుసు కోవటం.

**లక్ష్యాలు**




## సమాజ మార్పు - శిక్షణ పాత్ర

**సమాజంలో వ్యక్తులు :**

| ధనికులు | పేదలు |
|---|---|
| • వనరులు ఉంటాయి. | • శ్రమశక్తి ఆధారం. |
| • అన్ని సమాచారాలు తెలుస్తాయి. | • ఎక్కువ సంఖ్యలో ఉంటారు. |
| • సంఘటితంగా ఉంటారు. | • బలహీనం. |
| • తక్కువ సంఖ్యలో ఉంటారు. | • అసంఘటితంగా ఉంటారు. |
| • క్రింద వ్యక్తులను అణగదొక్కడం. | |

**మార్పు రావాలంటే ?**

- చైతన్య వంతులు కావాలి. • బలవంతులు కావాలి.
- సంఘటితం కావాలి. • శిక్షితులవ్వాలి.

## వ్యక్తిగత మార్పు - శిక్షణ పాత్ర

- వ్యక్తిగత మార్పు
  - బలహీనతలు, శక్తులు తెలుసుకోవటం.
  - సమాజ మార్పులో తమ పాత్ర గుర్తించటం.
- జ్ఞానం, నైపుణ్యాలను పొందడం.
- సంఘాలలో, సమూహాలలో పనిచేసే విధానం.
- అనుభవ పూర్వకంగా నేర్చుకోవటం.
- ప్రత్యామ్నాయ సమాజ నిర్మాణానికి అవసరమైన విలువలు, వైఖరులు పొందడం.




## శిక్షకులకు శిక్షణ (TOT) ఎందుకు?

- ద్వితీయ శ్రేణి సిబ్బందిని శిక్షకులుగా తయారు చేయడానికి
- శిక్షకుల సంఖ్యను పెంచడానికి
- శిక్షణలో నైపుణ్యతలను పెంచడానికి, శిక్షణ సంఖ్యల పెంచడానికి
- ద్వితీయ శ్రేణి సిబ్బంది ద్వారా క్రింద స్థాయి అధ్యాపకులను కూడా శిక్షకులుగా తయారు చేయడానికి

## ఎవరు మంచి శిక్షకులు కాగలరు......

- ఎవరైతే తన విషయ పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, భావనలను పెంచుకోవడానికి నిత్యం తపిస్తుంటారో.....
- ఎవరైతే బరువు, బాధ్యతలను అంగీకరించి, స్వీకరిస్తారో.....
- ఎవరైతే తన సామర్థ్యాలను, బలహీనతలను అంగీకరిస్తారో....
- ఎవరైతే తన అనుభవాలను ఇతరులతో పంచుకోగలరో....
- ఎవరైతే తనను తాను గౌరవించుకోగలిగి, ఇతరులను గౌరవించి వారి భావనలకు, విలువలకు అభిప్రాయాలకు గౌరవం ఇవ్వగలరో....
- ఎవరైతే సద్విమర్శను సహృదయంతో స్వీకరించగలుగుతారో....
- ఎవరైతే సృజనాత్మకతను కలిగి ఉంటారో....

***వారు మంచి శిక్షకులుగా తయారు కాగలరు !***

**ఏ. సునీత, శిక్షణాధికారి, ఎస్.టి.ఆర్.సి**

# గులాబి సాగులో రైతులకు సూచనలు



**రైతులు పూలు సాగుచేయుట వలన వాణిజ్య పరంగా చాలా లాభము పొందవచ్చును. తక్కువ కాలములో, తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే పూల మొక్కలను పెంచవచ్చును.**

పూల మొక్కలలో ఎక్కువ ఆధాయాన్ని ఇచ్చే పంటలలో గులాబి, చామంతి, గ్లాడియోలస్, లిల్లీ, మల్లె, కనకాంబరం, బంతి, చైనా అస్టర్ మొదలగు నవి ఎక్కువ ఆదాయనిచ్చే పంటలు పండించవచ్చును.

**గులాబి :** అందమైన పుష్పాలలో గులాబి ఒకటి. అందుకే దీనిని పూరాణి అని పిలుస్తారు గులాబి పూల నుంచి సుగంధతైలం మరియు పువ్వు రెక్కలలో రోజ్ వాటర్, గులాఖండ్ అనే పదార్థం కూడా తయారు చేస్తారు.

గులాబిలో హైబ్రిడ్ టీన్, ఫ్లోరిబండాన్, మినీయేచర్, పాలియాంతాస్, తీగ గులాబీలు లాంటివి పెంచుతారు.

- ***హైబ్రిడ్ టీస్ :*** మొక్కలు పెద్ద గులాబీలను కొమ్మకు ఒక్కటిగా పూస్తాయి.

  ఉదా: గ్లాడియేటర్, అమెలి, రక్తిమ, గ్రాండ్‌గాల, బకల్‌హాము, పింక్ పాంథర్, ఆదిత్య, మదర్‌థెరిసా
- ***ఫ్లోరి బండాన్ :*** గులాబీలు మధ్యంతర సైజులో గుత్తులుగా పూసి ఎక్కువ రోజులుంటాయి.

  ఉదా: త్యాటస్, రెడ్‌డ్రెంప్, వైట్‌గోల్డ్, ఆకాష్ దీప్.
- ***మినియేచర్ :*** మొక్కలు చిన్నవిగా, చిన్న ఆకులు కలిగి అతి చిన్న పూలను పూస్తాయి.

  ఉదా: పింక్‌స్ప్రె, నర్తకి, ప్రీతి, బేబి చాక్లెట్
- ***పాలియాంతాస్ :*** చిన్న చిన్న పూలు వేసవిలో పూస్తాయి. మొక్కలు హెడ్డింగ్‌కు అనువైనవి.
- ***తీగ గులాబిలు :*** మొక్కలు తీగలుగా పెరిగి పూలు చిన్నవిగా, గుత్తులుగా పూస్తాయి.

**వాతవరణం :** సూర్యరశ్మి బాగా ఉన్న వాతావరణము అనుకూలం. ఉష్ణోగ్రత హెచ్చు తగ్గుల వలన పూల దిగుబడి మరియు నాణ్యతపై మిక్కిలి ప్రభావం చూపుతాయి. పగటి ఉష్ణోగ్రత 30 సెల్సియస్ మరియు రాత్రి 15 సెల్సియస్ అనుకూలం 18 సెల్సియస్ వద్ద గులాబీల రంగు అభివృద్ధి చాలా బాగుంటుంది. గులాబీలను నీడ పడకుండ ఉండే ప్రదేశాలలో పెంచాలి. నీడ ఎక్కువగా ఉన్నట్లయితే తెగుళ్ళ బెడద (బుడిద తెగులు) ఎక్కువగా ఉంటుంది.



**నేలలు :** తేలిక నేలలు అనువైనవి. నేల ఉదజని సూచిక 6.0 నుండి 6.5 ఉంటే మంచిది. బరువైన నీరు యింకని నల్ల నేలలు గులాబి సాగుకు అనుకూలం కావు.

**ప్రవర్తనము :** హైబ్రిడ్‌టెస్, ఫ్లోరిబండాస్ రకాలను బ్రీడింగ్ ద్వారా ప్రవర్తనము చేస్తారు సాధారణంగా బడ్డింగ్ పద్ధతిలో చేస్తారు. మినీయేచర్లు, తీగ రకాలను, రూట్ స్టాక్‌లను కొమ్మకత్తి రింపుల ద్వారా వ్యాప్తి చేస్తారు.

**నాటే దూరం :** నేల స్వభావాన్ని, రకాన్ని బట్టి 75-120 సెం.మీ ఎడంగా నాటాలి ఎకరాకు 6000-7000 మొక్కల అవసరము.

**నాటే సమయం :** గులాబీ మొక్కలను జూన్ నుంచి జనవరి వరకు నాటుకోవచ్చు. అయితే సెప్టెంబర్ అక్టోబర్ మాసాల్లో నాటడం మంచిది.

**నీటి యాజమాన్యం :** మొక్కలను నాటిన తర్వాత కొత్త చిగుళ్ళు వచ్చె వరకు తేలిక పాటి నీటి తడులను యిచ్చి. అటు పిమ్మట అవసరాన్ని బట్టి 8-10 రోజుల వ్యవధిలో నీటి తడులు ఇవ్వాలి. డ్రిప్ పద్ధతి ద్వారా కూడా నీటిని ఆదాచేయవచ్చును.

**కత్తిరింపులు :** గులాబీ పూలు కొత్త చిగుర్లపైన పూస్తాయి. కాబట్టి కొత్త కత్తిరింపులు తప్పని సరిగా చేయాలి. సంవత్సరానికి ఒక సారి అంటే మన రాష్ట్రంలో వర్షాకాలం అయిపోయిన తర్వాత ఆక్టోబర్ - నవంబర్ మాసాల్లో కొమ్మ కత్తిరింపులు చేయుటం అనుకూలం. కొమ్మలను కత్తిరించునపుడు చనిపోయిన, ఎండిపోయిన, తెగులు లేక పురుగు ఆశించిన కొమ్మలను, రూట్ స్టాక్ పైన వచ్చే కొమ్మలను వెంటనే కత్తిరించవలెను.

**ఎరువులు :** కొమ్మలను కత్తిరించిన తర్వాత ప్రతి మొక్కను 7-8 కిలో పశువుల ఎరువు, 3-5 కిలోల వేరుశనగ/వేప పిండి చెక్కను వేయాలి. తదుపరి 15 లేదా 20 రోజులకు యూరియా, భాస్వరం, పొటాష్ ఎరువులను 1:8:3 నిష్పత్తిలో ప్రతి మొక్కకు 100 గ్రా చొప్పున వేయాలి.

**పూల దిగుబడి :** వాణిజ్య పరంగా సాగు చేసిన గులాబీలో నాటిన సంవత్సారము తార్వత మొదలై 7.8 సంవత్సరాల వరకు పుస్తాయి. 3 సం॥ల మొక్క 300 గులాబీలు వరకు పూస్తుంది. మార్కెట్ కొరకు గులాబీలు మొగ్గగా ఉన్నప్పుడే కోయాలి.

## సస్యరక్షణ

**పురుగులు :**

- ***పెంకు పురుగులు :*** రాత్రీపూట ఆకులను తిని నష్ట పరుస్తాయి. కార్బరిల్ 3 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ***పేను :*** ఈ పురుగుల ఉధృతి ఉన్నచో ఆకుల కొనలో మరియు మొగ్గ నల్లపరుస్తాయి. నివారణకు మోనో క్రోటోపాస్ 1.6 మీ.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ***ఎర్ర నల్ల :*** వాతావరణం వేడిగా ఉన్న రోజుల్లో ఉదృతుంగ ఉంటుంది. నివారణకు 3 గ్రా నీటిలో కరుగు గంధకం లేదా డైకోపాల్ 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ***మొగ్గలోలుచు పురుగు :*** లార్వా పూ మొగ్గలను తొలుస్తాయి. పూమొగ్గలు విచ్చుకొవు. నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మీ.లీ లీటరు నీటికి లేదా డైమిడోయెట్ 2 మీ.లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తెగుళ్ళు :**

- ***బూడిద తెగులు :*** ఆకులపై బూడిద వంటి తెల్లటి పదార్థ మేర్పడి ఆకులు ముడుచుకొని పోతాయి. లేత కొమ్మల నిండా బూడిద సోకి ఎండిపోతాయి. పూలరేకులు రంగు మారి వదలి, ఎండిపోతాయి. నివారణకు డైనోకాప్ 1 మి.లీ లేదా కార్బెండిజమ్ 1.0 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ***నల్ల మచ్చలు :*** గుండ్రటి నల్లటి మచ్చలు ఆకులకు రెండు ప్రక్కలా వ్యాపించడం వల్ల ఆకులు రాలిపోతాయి. వర్షాకాలంలో ఈ తెగులు ఎక్కువగా ఆశిస్తుంది. నివారణకు బావిస్టిన్ 1 గ్రా, చెనోమిల్ 1 గ్రా లేదా క్లోరో వాలోనిల్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయవాలి.

Printed & Published by: G.D. Priyadarshini, Director, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : G.D. Priyadarshini**